


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే తెలుగుదేశంపార్టీ విధానం. కాంక్రీట్ శ్లాబ్లో దేశంలోనే మొట్టమొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టాం. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పేదలకు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి. పేదలకు సెంటు పట్టాల పేరుతో జగన్ ప్రభుత్వం మాయ చేస్తోంది. టీడీపీ హయాంలో నిర్మించిన టీడ్కో గృహాలను గాలికొదిలేసింది. అధికారంలోకి రాగానే హౌసింగ్ ఫర్ ఆల్ అనే విధానంతో పనిచేస్తాం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER




ప్రజల సొమ్ముతో జగన్ విలాసాలు: చినరాజప్ప 6

ఓటర్ల జాబితాలో అవకతవకలతో చెదపట్టిన చెక్కలా చంద్రగిరి: అశోక్‌బాబు 5

ఓటర్ల జాబితాలో అక్రమాలపై నేడు ఢిల్లీలో సీఈసీని కలవనున్న టీడీపీ 7


# స్కిల్ కేసులో చంద్రబాబుకు భారీ ఊరట!



## రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

- బెయిల్ ఇచ్చేందుకు 25 కారణాలు చూపిన న్యాయమూర్తి
- అకారణంగా వ్యక్తి స్వేచ్ఛను హరించటం శిక్షించటమే అవుతుందని వ్యాఖ్య
- సీఐడీ ఆరోపణలకు ఆధారాలు చూపలేకపోయిందన్న న్యాయస్థానం
- చంద్రబాబు ఇక రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదు

అమరావతి: స్కిల్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి భారీ ఊరట దక్కింది. హైకోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు తరపు లాయర్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. సోమవారం తీర్పు ఇచ్చింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ టి.మల్లికార్జున్ రావు తీర్పు వెల్లడించారు. ఇదే కేసులో చంద్రబాబు ఇటీవలే మధ్యంతర బెయిల్ పై బయటికి వచ్చారు. మధ్యంతర బెయిల్ నిబంధనల ప్రకారం చంద్రబాబు ఈ నెల 28న రాజమహేంద్రవరం జైలుకు వెళ్లి లొంగిపోవాల్సి ఉంది. అయితే చంద్రబాబు ఈ నెల 28న రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని న్యాయమూర్తి తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని.. 29వ తేదీ నుంచి రాజకీయ ర్యాలీలు, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని స్పష్టం చేశారు. 28 లోగా చికిత్సకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టులో అందించాలని ఆదేశాలు జారీ చేశారు. సాక్షులను ప్రభావితం చేస్తారన్న ప్రాసిక్యూషన్ వాదనకు ఎలాంటి ఆధారాల్లేవు.

- మిగతా 2లో..

## చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరం

### తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో నిలబడవు: అచ్చెన్నాయుడు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుకి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రెగ్యులర్ బెయిల్ రావడంపట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సంతోషం వ్యక్తంచేశారు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడామన్నారు. తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సీఐడీ మాను కోవాలి. జగన్ రెడ్డి కళ్లలో ఆనందం కోసం సీఐడీ ఇప్పటికీ బుకాయించడం సిగ్గుచేటు. అక్రమ కేసులు వాదించేందుకు న్యాయవాదులకు కోట్ల రూపాయిల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. జగన్‌రెడ్డి నియంత పాలనకు



చరమగీతం పాడేందుకు చంద్రబాబు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## సత్యం గెలిచింది..

# అసత్యంపై యుద్ధం ఆరంభం

### మన నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యమే: లోకేష్

అమరావతి: సత్యం గెలిచింది.. అసత్యంపై యుద్ధం మొదలవబోతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుకి స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలని పేర్కొంటూ లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. సత్యమేవ జయతే.. మరోసారి నిరూపితమైంది. ఆలస్యమైనా సత్యమే గెలిచింది. జగన్ కనుసన్నల్లో వ్యవస్థల మేనేజ్మెంటుపై సత్యం గెలిచింది. చంద్రబాబు నీతి, నిజాయితీ,వ్యక్తిత్వం మరోసారి సమున్నతంగా తల ఎత్తుకుని నిలబడింది. నేను తప్పు చేయను, తప్పు చేయనివ్వను.. అని చంద్రబాబు ఎప్పుడూ చెప్పేదే మరోసారి నిజమైంది.

చంద్రబాబుపై పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ కేసు, జగన్ కోసం.. జగన్ వ్యవస్థల ద్వారా బనాయించిందని బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా హైకోర్టు చేసిన వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది. అరెస్టు చేసి 50రోజులకి పైగా జైలులో పెట్టి కనీసం ఒక్క ఆధారమూ ఇప్పటికీ కోర్టు ముందు ఉంచలేకపోయిన తప్పుడు కుట్రలు న్యాయం ముందు బద్దలయ్యాయి. కేసులో ఆరోపించినట్టు షెల్ కంపెనీలు అనేవి లేవని తేలిపోయింది.



- మిగతా 3లో..


చౌకబారు ఆరోపణలు చేసేవారికి హైకోర్టు వ్యాఖ్యలు చెంపపెట్టు: కేశవ్



7

అబద్ధాన్ని పాతేసి ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది

చంద్రబాబుకు బెయిల్ మంజూరుతో రుజువైందన్న వర్ల



4

న్యాయస్థానాలపై నమ్మకంతోనే ఇన్నాళ్లు పోరాడాం: ఆనందబాబు



5

కోర్టు తీర్పులపై జగన్‌కు, సజ్జలకు గౌరవం లేదు: కనకమేడల



3

# స్కిల్ కేసులో చంద్రబాబుకు భారీ ఊరట!

(మొదటి పేజీ తరువాయి)

నిధులు విడుదల చేసినంత మాత్రాన నేరంలో పాత్ర ఉందని చెప్పలేం. చంద్రబాబు, తెదేపా ఖాతాకు నిధులు మళ్లింపుపై ఆధారాలు లేవు. తగిన ఆధారాలు లేకుండా ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు చేయరాదని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. చంద్రబాబు తరఫు న్యాయవాదుల వాదనలు అంగీకరిస్తున్నామని న్యాయమూర్తి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ లావాదేవీలు జరిగాయని చెప్పేందుకు ఆధారాలు లేవని హైకోర్టు వివరించింది.

**వాదనలు కొనసాగాయిలా..**

రాజకీయ పెద్దలు చెప్పినట్లు ఏపీ సీఐడీ నడుచుకుంటోందని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాదులు ఈ నెల 16న వాదనలు వినిపించారు. పోలీసులు చట్టానికి విధేయులై ఉండాలి తప్ప రాజకీయ నేతలకు కాదని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ దురుద్దేశపూర్వకంగా, రాజకీయ కక్షతో చంద్రబాబుపై తప్పుడు కేసులు నమోదు చేశాయని, స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరారు. వాస్తవాలను దాచిపెట్టి అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వృత్తి విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నందున బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయవచ్చు గానీ, తాము ఆ పని చేయట్లేదని తెలిపారు.


సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. లొంగిపోయేటప్పుడు రాజమహేంద్రవరం జైలు సూపరింటెండెంటుకు సీల్డ్ కవర్లో వైద్యనివేదికలు అందజేయాలని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పిటిషనర్ ఉల్లంఘించారు. ఆ నివేదికలు నమ్మశక్యంగా లేవు. బెయిల్ మంజూరుకు వాటిని పరిగణనలోకి తీసుకోనక్కర్లేదు. ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు చేయించాలి. మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబు.. హైదరాబాద్ వెళ్లి ర్యాలీ నిర్వహించి, కోర్టు షరతులను ఉల్లంఘించారు. బేగంపేట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇతర నిందితులకు బెయిల్ మంజూరయిందన్న కారణంతో పిటిషనరుకు బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరడం సరికాదు. అందువల్ల బెయిల్ పిటిషన్ ను కొట్టేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు.. తాజాగా బెయిల్ మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సెప్టెంబర్ 9వ తేదీన నంద్యాలలో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేసింది. జ్యుడీషియల్ రిమాండ్ మీద 52 రోజుల పాటు చంద్రబాబు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్నారు. అయితే ఆరోగ్య కారణాల కారణంగా ఏపీ హైకోర్టు చంద్రబాబుకి అక్టోబర్ 31వ తేదీన నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

ఇక, ఇప్పుడు సుప్రీం కోర్టులో వాదనలు పూర్తయిన క్వాష్ పిటీషన్ పైన తీర్పు వెల్లడి కావాల్సి ఉంది. అది కూడా ఈ వారంలోనే వచ్చే అవకాశం ఉంది. అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్ 17 ఏ ప్రకారం గవర్నర్ ముందస్తు అనుమతి లేకుండా తనను అరెస్టు చేయటం చట్టవిరుద్ధమని, అందువల్ల ఈ కేసు ను కొట్టేయాలంటూ చంద్రబాబు సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ దాఖలు చేశారు.

బెయిల్ మంజూరు విషయంలో న్యాయమూర్తికి పూర్తి విచక్షణాధికారమున్నా అట్టి అధికారాన్ని సద్వినియోగం చేసే దిశగా సరైన నిర్ణయం తీసుకోవడానికి కేసులోని ఇరుపక్షాల వాదనలను సమీక్షించి విచారణలో ఉన్న కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలను సమీక్షించడం ఉచితమని న్యాయమూర్తి తల్లా ప్రగడ మల్లిఖార్జునరావు వ్యాఖ్యానించారు. బెయిల్ మంజూరు దశలో కేసుకు సంబంధించిన వివిధ అంశాలను లోతుగా పరిశీలించాల్సిన అవసరం లేకున్నా వాటిని ప్రాథమికంగా పరిశీలించాల్సిన అవసరం ఉన్నదని చెబుతూ స్కిల్ కేసుకు సంబంధించిన వివిధ అంశాలను విశ్లేషించి చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడానికి 25 కారణాలను ఈ క్రింది వరుస క్రమంలో వివరించారు:

1. స్కిల్ కేసులో రూ.370 కోట్లను వివిధ షెల్(డొల్ల) కంపెనీలకు మరలించారని, వాటిని చంద్రబాబుతో సహా వివిధ నిందితులు డ్రా చేసుకున్నారన్న సీఐడీ ఈ ఆరోపణకు మద్దతుగా ఎటువంటి ఆధారాలు చూపలేదు.




2. పెద్దస్థాయిలో తెలుగుదేశం పార్టీ అకౌంట్‌లోకి నిధులు జమ అయ్యాయని, వాటి వివరాల కోసం అక్టోబర్, నవంబర్‌లలో తేదేపాకు నోటీసులు ఇచ్చామని ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్నారు. అయితే కేవలం ఈ ఆరోపణలతో స్కిల్ కేసులో దోచుకోబడ్డ డబ్బులు తేదేపా అకౌంట్లలోకి చేరాయని నిర్ద్వందంగా నిర్ణయించలేం.
3. తెదేపా అకౌంట్‌లోకి స్కిల్‌కేసులో దోచుకోబడ్డ నిధులు చేరాయని సీఐడీ ఆరోపించినా, అందుకు మద్దతుగా ఎటువంటి ఆధారాలను సమర్పించలేదు. అటువంటి తీవ్రమైన ఆరోపణలు చేస్తూ నిందితుడ్ని రిమాండ్ కోరేటప్పుడు ప్రాసిక్యూషన్ వారు బలమైన ఆధారాలు సమర్పించాలి. ఈ దశలో అటువంటి ఆధారాలు చూపలేకపోవడాన్ని ఇన్విస్టిగేషన్‌లోని లోపంగా పరిగణిస్తున్నాం.
4. స్కిల్ కేసులో ప్రథమ ముద్దాయి అయిన గంటా సుబ్బారావుకి మధ్యంతర బెయిల్‌ను నిర్ధారిస్తూ.. ఆయనకు వ్యతిరేకంగా ఎటువంటి ప్రాథమిక ఆరోపణలు లేవని హైకోర్ట్ వ్యాఖ్యానించింది. ఈ కేసులో రెండవ, మూడవ ముద్దాయిలకు ప్రీ అరెస్ట్ బెయిల్ మంజూరు చేస్తూ వారిపై చేయబడిన ఆరోపణలు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివిధ ఫైళ్లను తత్సంబంధిత ఉన్నత అధికారులకు సమర్పించకపోవడం మాత్రమేనని గతంలో హైకోర్ట్ వ్యాఖ్యానించింది.
5. స్కిల్ కేసులో 6వ ముద్దాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫండ్లను దారి మళ్లించినట్లు గాని, తన వ్యక్తిగత అకౌంట్లకు జమ చేసినట్లు గాని ఎటువంటి స్పష్టమైన ఆరోపణ చేయబడలేదు. 8వ ముద్దాయికి వ్యతిరేకంగా కూడా ఎఫ్ఐఆర్‌లో కానీ, రిమాండ్ రిపోర్ట్‌లోగాని, ఎటువంటి స్పష్టమైన ఆరోపణలు చేయబడలేదు. కనుకనే వారిద్దరికీ గతంలో బెయిల్ మంజూరు చేయడం జరిగింది.
6. ముకుల్ చంద్ర అగర్వాల్‌ను పదవ ముద్దాయిగా సీఐడీ చేర్చినా ఆయనకు వ్యతిరేకంగా సీఐడీ తెలిపిన కొంత సమాచారంతో గతంలో హైకోర్ట్ విభేదించి 17.1.2022న బెయిల్ మంజూరు చేసింది. ఆయన ఫండ్స్ దోచుకున్నట్లుగా జీఎస్‌టీ అధికారులు ఎటువంటి ఆరోపణలు చేయలేదు.
7. బోగస్ బిల్లులతో స్కిల్ డెవలప్‌మెంట్ నిధులను దారి మళ్లించాడని శిరీష్ చంద్రకాంత షాను సీఐడీ స్కిల్ కేసులో 13వ ముద్దాయిగా చేర్చింది. తగిన ఆధారాలు లేకపోవడంతో షాకు కూడా హైకోర్టు గతంలో బెయిల్ మంజూరు చేసింది.
8. స్కిల్ కేసులో నిధులదారి మళ్లింపులో ప్రధాన పాత్ర పోషించినందుకు 20, 21, 22 మరియు 36వ ముద్దాయిలుగా పేర్కొన్నవారికి కూడా గతంలో ముందస్తు బెయిల్ లభించింది. అదే ఆరోపణలకు గురైన 35వ ముద్దాయికి సుప్రీంకోర్ట్ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.
9. వివిధ రాష్ట్రాలతో ఒప్పందాలు కుదుర్చుకున్న సీమెన్స్ మరియు డిజైన్‌టెక్ కంపెనీలు ఆ మేరకు అందించవలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సరఫరా చేయలేదని ప్రాసిక్యూషన్ వారు ఎక్కడా స్పష్టం చేయలేదు. స్కిల్‌కేసులో నాల్గవ ముద్దాయి బెయిల్ పిటిషన్ సందర్భంగా గతంలో రాష్ట్ర హైకోర్ట్ చేసిన వ్యాఖ్యలను న్యాయమూర్తి మల్లిఖార్జునరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు: "రికార్డుల ప్రకారం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద 2,13,000 విద్యార్థులు శిక్షణ పొందినట్లు వారికి ఆ మేరకు సర్టిఫికెట్లు కూడా మంజూరైనట్లు వెల్లడైంది. ఇతర పలు కంపెనీలు ఇచ్చిన సర్టిఫికెట్ల ప్రకారం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ నిధులు శిక్షణ కోసం ఉపయోగించబడినట్లు స్పష్టమౌతోంది".
10. 2014-16 కాలంలో సీమెన్స్ ఇండియాకు చెందిన సుమన్‌బోసు మరియు డిజ్కెన్ టెక్‌కు చెందిన వికాస్ కాన్వేల్కర్‌ల మధ్య నిధుల మార్పిడికి సంబంధించి పలుసార్లు సోషల్ మీడియాలో సంభాషణలు జరిగినట్లు సీఐడీ ఆరోపించింది. అయితే ఆ సంభాషణలు ప్రస్తుతం స్కిల్ కేసులో జరిగినట్లుగా చెప్పబడుతున్న నిధుల దోపిడీకి సంబంధించిందని స్పష్టంగా వెల్లడికాలేదు. ఆ సంభాషణలతో చంద్రబాబుకున్న సంబంధంపై కూడా స్పష్టత లేదు. ప్రాసిక్యూషన్ వారు కూడా ఈ నిధుల యొక్క మూలాలు, వాటి మార్పిడి లక్ష్యాలను ఆ సందేశాల ద్వారా నిర్ధారించలేమని అంగీకరించారు.
11. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఒప్పందం చేసుకున్న స్థలం, తేదీలకు సంబంధించి సీమెన్స్ మరియు డిజ్కెన్ టెక్ వారు పరస్పర విరుద్ధమైన సమాచారం తెలిపినట్లు శరత్ అండ్ అసోసియేట్స్ వారు తమ ఫోరెన్సిక్ రిపోర్ట్‌లో వెల్లడించినట్లు సీఐడీ పేర్కొంది. అయితే ఆ విషయం తేల్చాల్సింది సీఐడీ మాత్రమే. స్కిల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి కుదుర్చుకున్న త్రైపాక్షిక ఒప్పందంపై చంద్రబాబు సంతకం చేయలేదు కనుక దానితో ఆయనకు ఎట్టి సంబంధం లేదు. స్కిల్ ఒప్పందంలో బ్యాంక్ గ్యారంటీ క్లాజ్‌ను చంద్రబాబు ఆదేశాలతో తొలగించారని పేర్కొన్న సీఐడీ...అలా అని ఏ సాక్షి చెప్పారో వెల్లడించలేదు.
12. స్కిల్ ఒప్పందం కుదుర్చుకున్న తేదీని ప్రస్తావించకపోవడానికి, సీమెన్స్ ప్రతినిధిగా సౌమ్యాద్రి శేఖర్ బోస్‌గా ఒక చోట, సుమన్ బోస్‌గా మరోక చోట పేర్కొనడానికి చంద్రబాబు బాధ్యులు కారు. అప్పటి ముఖ్యమంత్రిగా అటువంటి వాటిని గుర్తించవలసిన బాధ్యత ఆయనది కాదు.
13. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమలు విషయంలో ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ ఇచ్చిన శరత్ అండ్ అసోసియేట్స్ కంపెనీ.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఎటువంటి న్యాయపరమైన విషయాల్లో తాము సాక్షిగా ఉండబోమని, ఎవరి తరపునా ఎటువంటి అభిప్రాయాన్ని తెలియచేయబోమని స్పష్టం చేసింది. అలాగే ఈ రిపోర్ట్ తమ క్లయింట్ అయిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వినియోగం కొరకు మాత్రమే ఇచ్చామని, ఇతరులెవ్వరూ దానిని వాడుకోరాదని కూడా స్పష్టంచేసింది. ఇతరులు ఎవరైనా (సీఐడీ) ఈ రిపోర్ట్‌ను వాడుకోదలిస్తే దానికి తాము ఎట్టి బాధ్యత వహించమని తెలిపింది. అంతేకాకుండా ఈ నివేదిక సమగ్రతను, వాస్తవికతను నిర్ధారించడం తమ బాధ్యత కాదని కూడా వివరించింది. అట్టి నివేదికలో ఎత్తిచూపబడిన పరస్పర వైరుధ్యాలతో కూడిన విషయాలకు, చంద్రబాబుకు ఎట్టి సంబంధమూ లేదు.
14. గుజరాత్‌లో అమలౌతున్న స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన బృందంలో అప్పటి ఆర్థిక శాఖ కార్యదర్శి కె.సునీత కూడా ఉన్నారు. అక్కడ జరుగుతున్న ప్రాజెక్ట్ అమలుపై సానుకూల నివేదికను ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌లో కూడా దాని సత్వర అమలుకు నిధులు విడుదల చేయవలసిందిగా ఆ బృందం నివేదిక ఇచ్చింది. రాష్ట్రంలో స్కిల్ ప్రాజెక్ట్‌లో అవకతవకలు జరిగినట్లు పేర్కొన్న సీఐడీ సునీత తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని ఎక్కడా పేర్కొనలేదు.స్కిల్ ప్రాజెక్ట్ అమలులో ఏసెంటర్‌లో కూడా అవసరమైన మేరకు తగిన సాంకేతిక మౌలిక సదుపాయాలు లేవని సీఐడీ చెప్పలేదని చంద్రబాబు తరపున న్యాయవాదులు ఎత్తిచూపారు.
15. అప్పటి ఆర్థిక శాఖ కార్యదర్శి వారించినా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకే డిజైన్ టెక్‌కు నిధులు విడుదల జరిగిందని సీఐడీ పేర్కొంది. అట్టి నిధుల దారి మళ్లింపుకు సంబంధించి.. ప్రత్యేకంగా చంద్రబాబు వ్యక్తిగత లేదా ఆయన పార్టీ అకౌంట్లలోకి ఆ నిధుల మళ్లింపుకు సంబంధించి ఎటువంటి ఆధారం చూపకుండా కేవలం నిధుల విడుదలకు సంబంధించిన ఉద్దేశ్యం ఆధారంగా ఆ నిధుల మళ్లింపులో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు నిర్ధారణకు రాలేము.
16. స్కిల్ ప్రాజెక్ట్ అమలులో సబ్ కాంట్రాక్టర్ల పన్ను ఎగవేతకు చంద్రబాబును బాధ్యుడ్ని చేయడం సరికాదని ఆయన తరుపు న్యాయవాదులు చేసిన వాదనతో కోర్టు ఏకీభవిస్తోంది. స్కిల్ ఒప్పందం అమల్లో జరిగిన పొరపొచ్చాలను సంబంధిత అధికారులు చంద్రబాబు దృష్టికి తెచ్చినట్లు ఎట్టి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేవు.
17. ఇన్‌కంట్యాక్స్ అధికారులు స్వతంత్రంగా స్కిల్ ప్రాజెక్ట్ అమలులో చంద్రబాబు పాత్రను పరిశీలించి, పలు అక్రమ చెల్లింపులను గుర్తించారని సీఐడీ ఆరోపించినా, దానికి సంబంధించి ఎటువంటి సమాచారాన్ని కోర్టుకు అందించలేదు.
18. చంద్రబాబు పరోక్షంగా సాక్ష్యులను, సహ నిందితులను, తమ పార్టీ వారిని ప్రభావితం చేసినట్లు సీఐడీ పేర్కొన్నా అట్టి ఆరోపణలకు సంబంధించి కూడా ఆధారాలు అందించలేదు.
19. హైదరాబాద్‌లోనే బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో చంద్రబాబుపై నమోద్కెన ఎఫ్ఐఆర్‌లో ఆయన మధ్యంతర బెయిల్ షరతులను ఆయన ఉల్లంఘించినట్లు ఎక్కడా లేదు.
20. సుప్రీంకోర్ట్‌లో చంద్రబాబు దాఖలు చేసిన సెక్షన్ 17ఏ పిటీషన్ రాష్ట్ర హైకోర్ట్ ఆయనకు బెయిల్ మంజూరు చేసే అంశాన్ని పరిగణించడానికి ఎట్టి అడ్డంకి కాదు.
21. ప్రాసిక్యూషన్‌వారు హైకోర్టుకు సమర్పించిన సుజాయత్ ఖాన్ స్టేట్‌మెంట్(సీఐడీ వారికి ఇచ్చినది), సీమెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాథ్యూ థామస్ స్టేట్‌మెంట్(ఈడికి సమర్పించిన స్టేట్‌మెంట్లు)స్కిల్ కేసులో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు ఎటువంటి ప్రాథమిక ఆధారాలు లేవు.
22. చంద్రబాబు తాజాగా తన వైద్య పరీక్షల వివరాలను హైకోర్ట్‌కు సమర్పించడాన్ని ఆక్షేపిస్తూ అది బెయిల్ షరతులను ఉల్లంఘించినట్లు అవుతుందని సీఐడీ అభ్యంతరం తెలిపింది. దీంతో హైకోర్ట్ ఏకీభవించడం లేదు.
23. స్కిల్ కేసు నమోద్కెన సంవత్సరం పది నెలలు తర్వాత చంద్రబాబును సీఐడీ ముద్దాయిగా చేర్చింది. ఈ సుదీర్ఘ కాలంలో చంద్రబాబు విచారణలో ఎట్టి జోక్యం చేసుకోలేదు. ఆయన జోక్యం చేసుకున్నట్లు సీఐడీ కూడా తెలుపలేదు.
24. ఒక వ్యక్తి స్వేచ్ఛను హరించడం ఆ వ్యక్తిని శిక్షించినట్లుగా భావించాలి. స్కిల్ కేసులో చంద్రబాబును 37వ ముద్దాయిగా చేర్చారు. అది కూడా అరెస్ట్ చేయడానికి ముందు. తక్కిన 36 మంది రెగ్యులర్ లేదా ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. సీఐడీ వారు ఇప్పటిదాకా 140 సాక్ష్యులను విచారించి నాలుగు వేల పేజీల డాక్యుమెంట్లను రెడీ చేశారు. అవన్నీ వారి అధీనంలోనే ఉన్నాయి.
25. చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సిబ్బందితో కూడిన జెడ్‌ప్లస్ సెక్యూరిటీలో ఉన్నారు.కనుక ఆయనవిదేశాలకు పారిపోయే అవకాశం గానీ, సాక్ష్యులను, ఇతరులను భయపెట్టి విచారణను ప్రభావితం చేసే అవకాశంగానీ లేదు.
26. గత నెల చంద్రబాబుకు ఆరోగ్య కారణాల ఆధారంగా మధ్యంతర బెయిల్ మంజూరు చేసినప్పుడు విధించిన షరతులను ప్రస్తావిస్తూ.. ఈనెల 29 నుండి పూర్తిస్థాయిలో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది.

# రైతుల గోడు పట్టించుకోని సీఎం ఉండటం మన దౌర్భాగ్యం: సీపీఐ రామకృష్ణ



విజయవాడ: ఏపీ వ్యాప్తంగా కరవు పరిస్థితి అధికంగా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆందోళన వ్యక్తంచేశారు. కరవు, కృష్ణా జలాల పునః పంపిణీ విషయాల్లో రాష్ట్రప్రభుత్వం తీరుకు నిరసనగా విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో నేతలు సోమవారం నుంచి 30గంటల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కరవుపై సీఎం జగన్ అబద్ధాలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో కరవు మండలాలు 400 ఉంటే ఆ తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించి చెబుతోంది.అందుకే ఈనిరసన కార్యక్రమం చేపట్టాం. రాష్ట్రంలో చాలాఘోరమైన పరిస్థితులు ఉన్నాయి. రైతులు, కూలీలు, చేతివృత్తులవారు వలసలు పోతున్నారు. జీవనం దుర్భరంగా మారడంతో కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఉత్పన్నమవుతోంది. ఇంత జరుగుతున్నా సీఎం జగన్‌లో చలనం లేదు. రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టలేదు. కరవుపై సీఎం సహా మంత్రులు, ఎమ్మెల్యేలెవరూ మాట్లాడటం లేదు. కనీసం కేబినెట్‌లో అయినా దీనిపై చర్చించని దుర్మార్గ ప్రభుత్వం ఇది. కేవలం బటన్ నొక్కే ముఖ్యమంత్రిగా సీఎం మారారు. ఆనిధులు కూడా లబ్ధిదారుల ఖాతాల్లో పూర్తిస్థాయిలో పడటంలేదు. జగన్‌మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి. రైతుల గోడు పట్టించుకోని వ్యక్తి సీఎంగా ఉండటం మన దౌర్భాగ్యం. ఆయన సాయం చేయకపోగా కేంద్రానికి నివేదిక కూడా పంపడం లేదు. ఏపీ సీఎం అంటే కేంద్రానికి లేక్కే లేదు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

### కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి కళ్లు తెరవాలి: కంభంపాటి

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడికి రెగ్యులర్ బెయిల్‌మంజూరు జగన్‌రెడ్డికి చెంపపెట్టు అని మాజీ ఎంపీ, టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి రామ్మోహనరావు అన్నారు. ఈకేసులో చంద్రబాబు పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడా లేవని కోర్టు స్పష్టం చేసింది. కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి కళ్లు తెరవాలి. ప్రతిపక్షాలపై అక్రమకేసులు మాని ఉన్న 5 నెలలైనా ప్రజలకు ఏం చేయాలో ఆలోచిస్తే, వచ్చే ఎన్నికల్లో కనీసం ఓ 20సీట్లలో డిపాజిట్లు అయినా దక్కుతాయి, లేదంటే రాష్ట్రంలో వైసీపీ భూస్థాపితం కావటం ఖాయమని కంభంపాటి హెచ్చరించారు.

## పెత్తందారు ఎవరో ఇప్పుడు చెప్పండి

### జగన్‌కు నాదెండ్ల సవాల్

అమరావతి: ఒకపక్క రుషికొండలో రాజమహల్ నిర్మించుకుంటూ క్లాస్‌వార్ అంటారా అని సీఎం జగన్‌ను జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. పేదవాడికి సెంటు భూమే.. కానీ, ముఖ్యమంత్రి ఇంటికి 9 ఎకరాలు.. రూ.451 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. సీఎం నివాసంలో పచ్చదనానికి రూ.21 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. మరో పక్క పేదల జగనన్న కాలనీల్లో కనీస వసతులు లేవని దుయ్యబట్టారు. మంగళగిరిలోని జనసేనపార్టీ కార్యాలయంలో నాదెండ్ల మాట్లాడారు.ముఖ్యమంత్రిగారూ ఇప్పుడు చెప్పండి... ఎవరు పెత్తందారో? ప్రపంచంలో ఏ ప్రభుత్వ అధినేతా ఈ విధంగా వ్యవహరించలేదు? రుషికొండపై టూరిజం ప్రాజెక్టు అంటూ బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చారు. న్యాయస్థానాల అఫిడవిట్లలోనూ అదే చెప్పారు. అటు బ్యాంకులను మోసం చేస్తూ కోర్టులకు తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారు. దమ్ముంటే రుషికొండపై నిర్మించేది ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం అని చెప్పండి" అని నాదెండ్ల మనోహర్ సవాల్ విసిరారు.

# కోర్టు తీర్పులపై జగన్‌కు, సజ్జలకు గౌరవం లేదు: కనకమేడల

**స్కిల్ కేసులో చంద్రబాబుపై చేసిన ఆరోపణల్లో ప్రాథమిక ఆధారాలు లేవని హైకోర్టు స్పష్టంగా చెప్పిందని వ్యాఖ్య**



న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబుపై చేసిన ఆరోపణల్లో ప్రాథమిక ఆధారాలు లేవని హైకోర్టు స్పష్టంగా చెప్పిందని ఆ పార్టీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ తెలిపారు. షెల్ కంపెనీలకు డబ్బు తరలించారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అంటున్నారని... ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే కోర్టుల పట్ల గౌరవం లేదని తెలుస్తోందన్నారు. కోర్టు తీర్పుల పట్ల వైకాపా, సీఎం జగన్, సజ్జలకు ఏమాత్రం గౌరవం లేదన్నారు. కనకమేడల ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ అనేక కేసుల్లో ఈ ప్రభుత్వానికి కోర్టులు మొట్టికాయలు వేశాయి. ఇప్పుడు కూడా సజ్జల అబద్ధాలు మాట్లాడుతున్నారు. సీఎం జగన్‌పై ఇప్పటికే అనేక కేసులు ఉన్నాయి. విచారణ జరగకుండా న్యాయ ప్రక్రియను అడ్డుకుంటున్నారు. కేసు పెట్టినంత మాత్రాన ఎవరూ దోషి కాదని జగన్ తెలుసుకోవాలి. పార్టీకి సభ్యత్వాల రూపంలో వచ్చిన విరాళాలను ఈ కేసుతో ముడిపెట్టడం దారుణం. కేవలం కక్ష సాధింపుతోనే చంద్రబాబును జైలులో పెట్టారు. సీఎం పదవిని అడ్డుపెట్టుకొని కోర్టుకు హాజరుకాకుండా జగన్ తప్పించుకుంటున్నారు. అనేక మంది సీఎంలు గతంలో కోర్టు వాయిదాలకు హాజరయ్యారు. రూ.48 వేల కోట్ల అవినీతి ఆరోపణలున్న జగన్ ఎన్నాళ్లు జైల్లో ఉండాలి? కోర్టు తీర్పును కూడా సజ్జల పక్కదారి పట్టిస్తున్నారని కనకమేడల ఆరోపించారు.

# రాష్ట్రంలో అరాచక, విధ్వంసకర పాలన: పురందేశ్వరి



ఒంగోలు: ఏపీలో జగన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న విధ్వంసక పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ప్రశ్నించే వారిని కేసులతో వేధిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పురంధేశ్వరి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీకి స్పష్టత ఉందన్నారు. తొమ్మిదిన్నరేళ్ళలో అవినీతిరహిత పాలన మోదీ చేశారని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ సుపరిపాలన అందిస్తుంటే రాష్ట్రంలో అధికార పార్టీ స్వపరిపాలన చేస్తోందన్నారు. రాష్ట్రంలో అరాచక, విధ్వంసకర, వినాశకర పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేవుడి విగ్రహాల నుంచి, గర్భ గుడిలో ఉన్న విగ్రహాలను కూడా ధ్వంసం చేస్తున్నారన్నారు. మోదీ అన్నీ కులాలకు న్యాయం చేయాలని పాలన చేస్తుంటే సీఎం జగన్ సామాజిక, సాధికార యాత్రల పేరిట మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సామాజిక, సాధికార యాత్రలు చేసే నైతిక హక్కు వైసీపీకి ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విపక్షాలపై జరుగుతున్న దాడులు అందరికీ తెలుసన్నారు. ఎస్సీ, బీసీలకు న్యాయం చేసే పరిస్థితి లేదన్నారు. ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. నిధులు, విధులు లేని 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ వర్గాలనే మోసం చేస్తున్నారన్నారు. ఎస్సీలు, బీసీలపై దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. వాస్తవానికి ఆయా ఘటనల్లో నిందితులకే ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు.

### ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం

# బాధ కలిగించింది: లోకేష్

అమరావతి: విశాఖ ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 40 బోట్లు, కోట్లాది రూపాయల మత్స్యసంపద అగ్నికి ఆహుతికి కావడం బాధ కలిగించిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అత్యంత సున్నితమైన షిప్ యార్డు ప్రాంతంలో భద్రతాచర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేద మత్స్యకారులైనందున ప్రభుత్వం పెద్దమనసుతో స్పందించి వారికి కొత్తబోట్లు, మెరుగైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అగ్నిప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, మరోసారి ఇటువంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతాచర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వానికి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## భద్రతా ఏర్పాట్లు లేకనే ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాదం

### నిర్లక్ష్యంతో మత్స్యకారుల ప్రాణాలకు ముప్పుతేవద్దు: అచ్చెన్నాయుడు

అమరావతి: విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదానికి భద్రతా సరైన ఏర్పాట్లు లేకపోవడమే కారణమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వరుస ప్రమాదాలు జరుగున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని సోమవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికులు, మత్స్యకారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదముంది. విశాఖలోని పలు పరిశ్రమల్లో ఇది వరకే ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. వాటిని చూసైనా ప్రభుత్వం కళ్లు తెరవడంలేదు. సీఎం జగన్ రిషికొండ ప్యాలెస్ నిర్మాణంపైనున్న శ్రద్ధ ప్రజల భద్రతపై పెట్టాలి. అగ్ని ప్రమాదంలో 40కి పైగా బోట్లు దగ్ధమైనట్లు తెలుస్తోంది. బోట్లు కోల్పోయిన వారికి ప్రభుత్వమే కొత్త బోట్లు అందజేయాలి. మరోమారు అగ్నిప్రమాదాలకు తావులేకుండా ప్రభు త్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు సూచించారు.

### సత్యం గెలిచింది..

## అసత్యంపై యుద్ధం ఆరంభం

*(మొదటి పేజీ తరువాయి)*

తెలుగుదేశం పార్టీ ఖాతాలోకి డబ్బులు పడ్డాయనేది పచ్చి అబద్ధమని, వాట్సాప్ మెసేజ్ చాట్ అంతా బూటకమని స్పష్టమైంది. చంద్రబాబుకి రూపాయి కూడా రాని స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కోసం అధికారులపై ఒత్తిడి తెచ్చారనేది అవాస్తవమని న్యాయస్థానమే తేల్చేసింది. స్కిల్ డెవలప్మెంట్ స్కీంని స్కాంగా మార్చేసి చంద్రబాబు 45ఏళ్ల క్లీన్ పొలిటికల్ ఇమేజ్ డ్యామేజ్ చేయడానికి జగన్ అండ్ కో పన్నాగమని దేశమంతటికీ తెలిసింది. హైకోర్టు వ్యాఖ్యలతో కడిగిన ముత్యంలా చంద్రబాబు ఈ కుట్ర కేసులన్నింటినీ జయిస్తారు. సత్యం గెలిచింది. జగన్ అనే అసత్యంపై యుద్ధం ఆరంభం కానుందని లోకేష్ ఉద్ఘాటించారు.







చైతన్యరథం

# అబద్ధాన్ని పాతేసి ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది

## చంద్రబాబుకు బెయిల్ మంజూరుతో రుజువైందన్న వర్ల

**- హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు**

**- చంద్రబాబును జైల్లో ఉంచి ఎన్నికలకు వెళ్లాలనేది జగన్ పన్నాగం**



అమరావతి: ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది, అబద్ధం పాతివేయబడుతుందనేది చంద్రబాబు విషయంలో నిజమైందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాయలంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వటం హర్షదాయకమన్నారు. కోర్టు బెయిల్ ఇస్తూ చేసిన వ్యాఖ్యలు చూసి సీఐడీ ఛీఫ్ సంజయ్ సిగ్గుతో తలదించుకోవాలి. నిధులు విడుదల చేయమనటం నేరం చేసినట్లు కాదు అని కోర్టు చెప్పింది. ఎక్కడైనా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వొద్దని సీఎం చెబుతారా అని కోర్టే ప్రశ్నించింది. జగన్ మోహన్ రెడ్డి చెప్పమన్నారని సీఐడీ చీఫ్ చెబితే కోర్టు అంగీకరించదు. కోర్టు దర్యాప్తు అధికారిని ఆ చెంప, ఈ చెంప వాయించింది. పేరుకే దర్యాప్తు అధికారి ధనుంజయరెడ్డి.. కానీ అంతా చేసింది సీఐడీ చీఫ్ సంజయే. సీఐడీ చీఫ్ ఎందుకింతలా తప్పు చేయాల్సి వచ్చింది? ఎందుకు జగన్మోహన్ రెడ్డి ఏం చెబితే సీఐడీ చీఫ్ సంజయ్ అది చేస్తున్నాడు. సబ్ కాంట్రాక్టర్లు వేరేవారు చేసింది చంద్రబాబుకు ఆపాదించడానికి వీలులేదని హైకోర్టు తీర్పులో స్పష్టంగా చెప్పింది. వీటికి జగన్మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ నాయకులు ఏం సమాధానం చెబుతారు? సబ్ కాంట్రాక్టర్లు చేసిన తప్పిదాలతో చంద్రబాబుకు ఏం సంబంధం ఉంటుంది? అప్పటి అధికార యంత్రాంగం కూడా కొన్ని తప్పిదాలను చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చినట్లుగా సాక్షాలు లేవని తేల్చి చెప్పింది. వీటన్నింటిని బట్టి చూస్తుంటే దర్యాప్తు అధికారులు దిక్కుమాలిన దర్యాప్తు చేశారనిపిస్తోంది. కార్పొరేషన్ కు ఎలా నష్టం జరిగిందో సీఐడీ చూపించలేక పోయిందని కోర్టు అభిప్రాయపడింది. ఎందుకు చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టారో ఎవరికీ అర్థం కావడంలేదు. చంద్రబాబుకు బెయిల్ ఎందుకు ఇవ్వాలో కూడా స్పష్టంగా కోర్టు వివరించింది. వీటన్నింటికి జగన్మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని వర్ల ప్రశ్నించారు.

ఇది తప్పుడు కేసు అని స్పష్టంగా అర్థమౌతోంది. హైకోర్టు చేసిన వ్యాఖ్యలతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. వైసీపీ నాయకులు సిగ్గుతో తల దించుకుంటున్నారు. హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. చంద్రబాబు చేసిన తప్పేమీ లేదని, ప్రాథమిక ఆధారాలే లేవని హైకోర్టు తేల్చి చెప్పింది. రాజకీయ కక్ష, ఈర్ష్య, ద్వేషంతో 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును రిమాండ్ ఖైదీగా ఉంచి, జగన్ తన కక్ష తీర్చుకున్నాడు. జగన్ కు నైతిక విలువలు ఉంటే 53 రోజులు అనవసరంగా జైల్లో ఉంచి, ఆయన విలువైన కాలాన్ని వృథా చేసినందుకు క్షమాపణ చెప్పాలి. ఈ కేసులో వాదించిన సిద్ధార్థ లూథ్రా, దమ్మాలపాటి శ్రీనివాస్ బృందం అభినందనీయులు. యువనాయకుడు లోకేష్ 'పాదయాత్ర', భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమాలు మళ్లీ కొనసాగుతాయి. చంద్రబాబును జైల్లో ఉంచి ఎన్నికలకు వెళ్లాలనే అధికార పార్టీ దురుద్దేశం తప్ప ఇందులో మరొకటి లేదు. చంద్రబాబును అరెస్టు చేస్తే ఖండించి మద్దతిచ్చినవారందరికీ తెలుగుదేశం పార్టీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతోంది. చంద్రబాబు జాతీయ సంపద అని గతంలో మన్మోహన్ సింగే అన్నారు, అంతటి సంపదను జగన్ విచ్ఛిన్నం చేయాలని చూశారు. చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ 29వ తేదీ నుంచి పూర్తిగా ప్రజా సేవకు పునరంకితం కావాలని ప్రజల ఆకాంక్ష. రాబోయే రోజుల్లో ఈ రాక్షస పరిపాలన అంతం కావాలి, చంద్రబాబు పాలన రావాలి. ఎప్పుడెప్పుడు ఈ పాలన అంతరిస్తుందా అని ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. మళ్లీ రామరాజ్యం, ప్రజా రాజ్యం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. వైసీపీ పాలనలో దొంగ కేసులు, తప్పుడు కేసులు పెట్టడం ఆనవాయితీ అయింది. బెయిల్ రావడంలో ఆలస్యమైనా సత్యం, న్యాయం గెలిచాయి. మరలా మా నాయకుడు ప్రజా సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. ప్రజాస్వామ్యవాదులంతా చంద్రబాబుకు మద్దతు పలకాల్సిన అవసరం ఉందని వర్ల రామయ్య అన్నారు.

# అక్రమ కేసులు చంద్రబాబు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు

## కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి: టీడీపీ నేతలు

## రెగ్యులర్ బెయిల్ మంజూరు సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో, రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు



అమరావతి: అక్రమ కేసులతో తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడి ఆత్మస్థైర్యాన్ని జగన్‌రెడ్డి దెబ్బతీయ లేరని టీడీపీ నేతలు ఉద్ఘాటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడుకి హైకోర్టు రెగ్యులర్‌బెయిల్ మంజూరుచేయటంపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళగిరిలోని పార్టీజాతీయకార్యాలయంలో మిఠాయిలు పంచి, టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరమన్నారు. న్యాయస్థానాలపై పూర్తినమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడాం. తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి. జగన్‌రెడ్డి అక్రమ కేసులు చంద్రబాబునాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు. సంబంధం లేని ప్రతిదానికీ చంద్రబాబును బాధ్యుడిని చేయలేరు. ఈ కేసులో ఆయన పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడా లేవని కోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబు బాబుని అక్రమంగా అరెస్ట్ చేసి ఇన్ని రోజులు గడచినా ఒక్క ఆధారమూ చూపలేకపోయారు. కోర్టు తీర్పుతోనైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి. వైసీపీ అరాచక పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు టీడీపీ నేతలు కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల మ్యానీ, మేకా శివప్రసాద్, పాతర్ల రమేష్, అజీ హసన్ భాషా, దామచర్ల శ్రీనివాసరావు, నల్లూరి మురళీ కృష్ణ, ప్రేమ్ కుమార్, బండారు వంశీ, వీరారెడ్డి, వడ్డేశ్వరం ప్రసాద రావు, వడ్డేశ్వరం రాజారావు, దుర్గారావు, చప్పిడి రాజ శేఖర్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణా సంచా కాలుస్తు మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.



బుచ్చిరెడ్డిపాలెంలో



నరసరావుపేటలో



తిరుపతిలో



పార్వతీపురంలో



సూళ్లూరుపేటలో



రాజమహేంద్రవరంలో

# న్యాయస్థానాలపై నమ్మకంతోనే ఇన్నాళ్లు పోరాడాం: ఆనందబాబు



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుకి స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో నిలబడవన్నారు. చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ వచ్చిన సందర్భంగా మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో అనందబాబు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు 53 రోజులు జైలులో ఉండటం చాలా దురదృష్టకరమన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు, పక్క రాష్ట్రాలు, దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు వారందరూ కూడావారి సంఘీభావాన్ని తెలియజేశారు. నిరసనలు, ఆందోళనలు చేశారు. ఎప్పుడూ లేని విధంగా.. ఒక నాయకుడిని అరెస్ట్ చేస్తే ప్రజల్లో స్వచ్ఛందంగా దోళన, ఆగ్రహావేశాలు వ్యక్తం కావటం చూసాము. అన్యాయంగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నారు అనే బాధ, కసి మాలో ఉన్నాయి. ఈరోజు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని మేమేమి పొంగిపోవడం లేదు. మిగిలిన కేసుల్లో కూడా బెయిల్ తప్పకుండా వస్తుందని ఆనందబాబు ధీమావ్యక్తం చేశారు.న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడాం. తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సీఐడీ మానుకోవాలి. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి..తన బినామీల ద్వారా మద్యం వ్యాపారం చేయిస్తున్నాడు. ప్రతిరోజూ సాయంత్రానికి తాడేపల్లి ప్యాలెస్‌కి కోట్లు వెళుతున్నాయి.ఇసుక ద్వారా దాదాపు 40వేల కోట్ల అవినీతి జరిగిందని మేము ఆధారాలతో సహాచూపించాం. 16 నెలలు జైల్లో ఉండి 12ఛార్జ్ షీట్లు ఎదుర్కొంటున్న జగన్‌మోహన్ రెడ్డి, ఏ మరక లేకుండా ఉన్న చంద్రబాబునాయుడుకి కూడా ఏదో ఒక మరొక అంటించి పలచన చేయాలి అనే ఆలోచనతోనే తప్పుడు కేసులు పెడుతున్నారనే విషయం ప్రజలందరికీ అర్ధమయిందన్నారు. ఈ ముఖ్యమంత్రి జగన్ పెట్టిన కేసులన్నీ కూడా తప్పుడు కేసులు అని ప్రజలందరూ అర్థం చేసుకున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన ఆరు నెల ల్లో కేసులు పెట్టి ఉంటే ప్రజలు ఏమైనా ఆలోచించే వారు ఏమో కానీ, ఇంకో నాలుగు నెలల్లో ఎన్నికలు వస్తుంటే మమ్మల్ని ప్రజల మధ్యకు వెళ్ళనీయకుండా చేయాలనో,మా శ్రేణులను నిర్వీర్యం చేయాలనో, మా కార్యకర్తల మానసిక ధైర్యాన్ని దెబ్బతీయాలి అనితప్పుడు ఆలోచనలతో జగన్ తప్పుడు కేసుల పరంపరకు తెర లేపాడని ఆనందబాబు విమర్శించారు. ఈ అంశాలన్నీ కూడా ప్రజలు అర్థం చేసుకున్నారు. మధ్యంతర బెయిల్ కండిషన్లు ఈనెల 28 వరకు అప్లై అవుతాయి. ఆ తర్వాత రెగ్యులర్ బెయిలు. చంద్రబాబు నాయుడు తన పని చేసుకోవచ్చు రాజకీయ సమావేశాలు, ర్యాలీలు, సభల్లో మాట్లాడటం చేసుకోవచ్చు. ఈ కేసు గురించి మాట్లాడవద్దని మాత్రమే హైకోర్టు చెప్పింది. ఎఫ్ ఐ ఆర్ లో పేరు పెట్టినంత మాత్రాన అతను ముద్దాయి అయిపోడు. కానీ ఈ సీఐడి బాస్ సంజయ్, ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి దేశమంతా తిరిగి ప్రెస్ మీట్ లు పెట్టి మరీ చంద్రబాబు దోషి అని చెప్పారు. దానికి వాళ్ళ మీద ఎటువంటి చర్యలు తీసుకోవాలి? దాని మీద కూడా కోర్టు ఒకసారి ఆలోచించాలి.

జగన్‌రెడ్డి కళ్లలో ఆనందం కోసం ఇప్పటికీ సీఐడీ బుకాయించడం సిగ్గుచేటు.తాము తప్పకుండా ఈ అంశం మీద కోర్టుకు వెళతామని ఆనందబాబు చెప్పారు.

42 సంవత్సరాల తెలుగుదేశంపార్టీ, ప్రతి రెండు సంవత్సరాలకి సభ్యత్వం చేర్పిస్తాము. వంద రూపాయలు సభ్యత్వం అంటే కోట్ల రూపాయలు డబ్బులు వస్తూ ఉంటాయి, మాకు కార్యకర్తల సంక్షేమ నిధి ఉంది. కార్యకర్తలకు ఇన్సూరెన్స్ ఉంది. అసలు పార్టీ పరంగా ఎటువంటి మౌలిక నిర్మాణం లేనటువంటి వైసీపీ కే రూ. 150 కోట్ల విరాళాలు వస్తే, టీడీపీ దగ్గర రూ. 27 కోట్లు ఉండటం పెద్ద విషయం ఏమి కాదు. ఆ లెక్కలన్నీ కూడా మేము ఎలక్షన్ కమిషన్ కి చూపిస్తాం. వైసీపీ అకౌంట్ లో ఎన్ని కోట్ల సొమ్ము ఉందో బహిరంగంగా చెప్పాలి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముందు రూ. 470 కోట్లు అవినీతి అన్నారు. తర్వాత 370 కోట్లు అన్నారు. ఆ తర్వాత 250 కోట్లు అన్నారు చివరికి 27 కోట్లు పార్టీ అకౌంట్లోకి వచ్చాయి అని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. జగన్ రెడ్డి నియంతపాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆనందబాబు తెలిపారు.

# ఓటర్ల జాబితాలో అవకతవకలతో చెదపట్టిన చెక్కలా చంద్రగిరి: అశోక్‌బాబు

- **అక్కడ ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగాలంటే అధికారుల్ని మార్చాల్సిందే**
- **2019 ఎన్నికల వేళ చంద్రగిరి నియోజకవర్గంలో 2.90 లక్షల ఓట్లుంటే, 325 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి**
- **తాజాగా 3.09లక్షల ఓట్లు.. 395 పోలింగ్ బూత్‌లు ఉన్నట్టు చూపారు.**
- **పెంచిన, స్థానమార్పిడి చేసిన పోలింగ్ బూత్‌లు మొత్తం 129కి పైనే**
- **ఈ స్థాయిలో దేశంలో ఎక్కడా కొత్త బూత్‌లు ఏర్పాటు చేయలేదు.**
- **చెవిరెడ్డికి భయపడి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల్ని వదిలిపెట్టేదిలేదు**
- **కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి చెవిరెడ్డి అక్రమాలకు చెక్ పెడతాం**

అమరావతి: ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా(డ్రాఫ్ట్) ఓటర్ జాబితా వెరిఫికేషన్లో భాగంగా టీడీపీ జరిపిన ఇంటింటి సర్వేలో కొన్ని నియోజకవర్గాల్లో అత్యంత దారుణమైన పరిస్థితుల్ని గమనించామని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. ప్రధానంగా చంద్రగిరి నియోజకవర్గంలో నమోదైన దొంగ ఓట్లు చూస్తే ఎవరైనా కంగుతినాల్సిందేనన్నారు. చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి భయపడే అధికారులు ఓటర్ల జాబితాలో ఇష్టానుసారం అవకతవకలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులెవరైనా సరే వారిని వదిలిపెట్టమని, రిటైరైన వారికి కూడా న్యాయస్థానాల ద్వారా శిక్షి పడేలా చేస్తామని స్పష్టం చేశారు. చెదపట్టిన చెక్కముక్కలా మారిన చంద్రగిరి నియోజకవర్గం ఓట్ల జాబితాపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసి చెవిరెడ్డి అక్రమాలకు చెక్ పెడతామని అశోక్‌బాబు పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 నుంచి చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు మూడు ఎన్నికలు జరిగాయన్నారు. పార్లమెంట్.. స్థానిక సంస్థల ఎన్నికలు... గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ మూడు ఎన్నికల్లో, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో సాధారణ ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికి వందలాది దొంగ ఓటర్లను గుర్తించి, ఎన్నికల అధికారులకు అప్పగించామని అశోక్‌బాబు చెప్పారు.

**దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరిలో 129కి పైగా బూత్‌లు ఏర్పాటు చేశారు**

2019 ఎన్నికల జాబితా ప్రకారం చంద్రగిరి నియోజకవర్గంలో 2.90లక్షల ఓట్లు ఉంటే, 325 బూత్‌లు ఉన్నాయి. ఈ ఏడాది అక్టోబర్ 10వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రకారం ఆ నియోజకవర్గంలో ఉన్న ఓట్లు 3.09 లక్షల ఓట్లు. 3 లక్షల 9వేల ఓట్లకు అక్కడున్న పోలింగ్ బూత్ లు మాత్రం 395. గతంలో 325బూత్‌లు ఉంటే తాజాగా 70 బూత్‌లు పెంచి.. 395 బూత్‌లు ఉన్నట్టు చూపారు. 70 పోలింగ్ బూత్‌లు పెరగడమే కాకుండా, 59 పోలింగ్‌బూత్‌లను వేరేచోటకి మార్చారు.మొత్తంగా 129 పోలింగ్ బూత్‌లను చంద్రగిరి నియోజకవర్గంలో కదిలించారు. దేశంలో ఏ నియోజకవర్గంలో కూడా ఈ స్థాయిలో కొత్త బూత్‌ల ఏర్పాటు.. పాత బూత్‌ల స్థానమార్పిడి జరగలేదు. ఈ స్థాయిలో పోలింగ్ బూత్‌లు పెరిగాయంటే కనీసం ఆ నియోజకవర్గంలో దాదాపు 50వేలకు పైగా కొత్తఓట్లు నమోదవ్వాలి. కానీ అదేమీ జరగలేదు. 2019 ఎన్నికల జాబితా తో పోలిస్తే, చంద్రగిరి నియోజకవర్గంలో 19వేల ఓట్లు మాత్రమే పెరిగాయి. పెరిగిన ఓట్ల ప్రకారం చూస్తే 5, 6 కు మించి పోలింగ్ బూత్ లు పెరగడానికి వీల్లేదు. పోలింగ్ బూత్ ల మార్పిడి కూడా 4, 5 కు మించి జరగదు. కానీ 59 పోలింగ్ బూత్ లు మార్చారంటే ఆ నియోజకవర్గంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో జరుగుతోందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న వ్యవహారాలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు చేశాం. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని స్థానిక జిల్లా కలెక్టర్.. ఇతర అధికారుల్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశించినా, వారంతా స్థానిక వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారానికి భయపడి ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని అశోక్‌బాబు విమర్శించారు.

**వైసీపీ ఇచ్చిన వివరాల్ని మాత్రమే అధికారులు అప్ లోడ్ చేస్తున్నారు**

డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదలకు ముందు చంద్రగిరి నియోజకవర్గంలో 36వేల కొత్త ఓట్ల నమోదుకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ మొత్తంలో 10,557 ఓట్లను



పరిగణన లోకి తీసుకొని, 16,410 ఓట్లను పక్కనపెట్టారు. 16 వేల పై చిలుకు ఓట్లు నమోదు చేయకుండా ఎందుకు పక్కన పెట్టారా అని ఆరా తీస్తే ఆ ఓట్ల వివరాలు టీడీపీ బీ.ఎల్.ఏ లు ఇచ్చినవని తేలింది. వైసీపీ బీ.ఎల్.ఏలు ఇచ్చిన ఓట్లను మాత్రమే జాబితాలో చేర్చి.. టీడీపీ ఇచ్చినవాటిని పక్కనపెట్టారు. అలానే ఫామ్–7 దరఖాస్తుల్లో కూడా అలానే చేశారు. మొత్తం 13 వేలకు పైగా ఫామ్–7 దరఖాస్తులువస్తే, వాటిలో వైసీపీ ఇచ్చిన 5,990దరఖాస్తులు ఆమోదించి, టీడీపీ ఇచ్చిన 7వేలకు పైగా దరఖాస్తులు పక్కన పెట్టారు. ఇదంతా గమనిస్తే చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయా అనే అనుమానం ప్రతి ఒక్కరికీ కలుగుతోంది. నియోజకవర్గంలోని అధికారుల్ని మార్చకపోతే ఎవరూ వచ్చేఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి ఉండదు. స్థానిక జిల్లా కలెక్టర్ తన తీరు మార్చుకోకుంటే టీడీపీ అధికారంలోకి రాగానే కచ్చితంగా అతని సంగతి తేలుస్తుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో కూడా అధికారులు చాలా దారుణంగా వేలాది దొంగఓట్లు చేర్పించారు.చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దుశ్చర్యలు, దురాగతాలు అన్నీ ఇన్నీ కావు.అలాంటి వ్యక్తికి భయపడే అధికారులుఓటర్ లిస్ట్‌ను కూడా చెవిరెడ్డి చెప్పిన విధంగా ఎలా పడితే అలా మారుస్తున్నారని అశోక్‌బాబు దుయ్యబట్టారు.

**ఒకే వ్యక్తి ఫోటోతో వేర్వేరు ప్రాంతాల్లో ఓట్లు చంద్రగిరిలో సాధారణంగా మారింది**

ఒకే వ్యక్తి ఫోటోతో వేర్వేరు చోట్ల ఓట్లు ఉండటం అనేది చంద్రగిరి నియోజకవర్గంలో సర్వసాధారణమైన విషయం. తిరుపతి వెళ్లి తలనీలాలు ఇచ్చినప్పటి ఫోటోతో ఒక ఓటు.. తర్వాత జుట్టు వచ్చాక అదే వ్యక్తి ఫోటోతో మరో ఓటు నమోదుచేశారు. అలానే ఒకే డోర్ నెంబర్లో ఉండే ఓట్లే, మరో ప్రాంతంలో మరో డోర్ నెంబర్లో ఉన్నాయి. ఇవన్నీ గమనిస్తే చెదపట్టిన చెక్క మాదిరిగా చంద్రగిరి నియోజకవర్గ ఓటర్ల జాబితా ఉందని చెప్పక తప్పదు. మరోవైపు టీడీపీ బీ.ఎల్.ఏలపై స్థానిక పోలీసులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. వారు ఓటర్ల జాబితా పరిశీలన చేయకుండా అడ్డుకుంటున్నారని అశోక్‌బాబు ఆరోపించారు.

**తప్పు చేసిన అధికారులు రిటైరైనా సరే వారిని న్యాయస్థానాల్లో నిలబెట్టి శిక్ష పడేలాచేస్తాం**

గత నెలలో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌లో డిసెంబర్ 9వరకు మార్పు చేర్పులు చేసుకునే అవకాశముంది. దాని ప్రకారం చంద్రగిరి నియోజకవర్గంలో ఇష్టానుసారం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లు మార్చాలని.. అవసరం లేని వాటిని తొలగించాలని మేము ఫిర్యాదు చేస్తే స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎలాంటి సమస్యాత్మక ప్రాంతం కానప్పటికీ ఒక్కోచోట 4, 5 చిన్నచిన్న పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. పెరుమాళ్లపల్లి కాలనీ అనే ప్రాంతంలో 2019లో 4 పోలింగ్ బూత్ లలో 4152 ఓట్లు ఉంటే, ఇటీవల విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రకారం 4బూత్‌లను 7 బూత్‌లు చేసి, వాటిలో 4314 ఓటర్లు ఉన్నట్టు చూపారు. ఈ విధంగా ఎందుకు బూత్‌లు మారుస్తున్నారని అడిగినా అధికారుల నుంచి సమాధానం రావడంలేదు. ఒకే ప్రాంతంలో సమీప దూరంలోనే వరుసగా 7పోలింగ్ బూత్‌లు పెట్టారు. అలా పెట్టడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా, అధికారులు ఏవేవో సాకులుచెప్పి తప్పించుకుంటున్నారు. పోలింగ్ బూత్‌లపై అధికారపార్టీ ఎమ్మెల్యేకి.. అతని అనుచరులకు పట్టుకల్పించాలనే ఉద్దేశంతోనే అధికారులు ఇష్టమొచ్చినట్టు బూత్‌లు మార్చారని అర్థమవుతోంది. చంద్రగిరి నియోజకవర్గంలో జరిగే తప్పిదాలు.. దొంగ ఓట్ల నమోదుకు బాధ్యులైన ఏ అధికారిని వదిలి పెట్టం. వారు రిటైరైనా సరే.. ఎక్కడున్నా సరే న్యాయస్థానాల్లో నిలబెట్టి, కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తాం. ఎన్నికల విధుల్లో ఉన్న ఆర్డీవోలు, తహసీల్దార్లు, స్థానిక కలెక్టర్ తక్షణమే స్పందించి చంద్రగిరి నియోజకవర్గంలోని ఓటర్ల జాబితా సవరణ, బూత్‌ల మార్పుపై చట్టపరంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని హెచ్చరిస్తున్నాం. ప్రజలు తమ మనస్సాక్షి ప్రకారం ఓటేయాలని ఒకసారి నిర్ణయించుకుంటే,ఎవరు ఎన్నికుట్రలు పన్నినా వారి నిర్ణయాలపై ఎలాంటి ప్రభావం ఉండదని ఇప్పటికే తేలిపోయిందని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

# ప్రజల సొమ్ముతో జగన్ విలాసాలు: చినరాజప్ప

- రూ.433 కోట్ల ప్రజాధనంతో రుషికొండపై జగన్ కోసం విలాసవంతమైన భారీభవనం
- పేదల అవసరాలకు నిధులుండవు.. జగన్ ప్యాలెస్‌కు మాత్రం వందల కోట్ల ఖర్చు
- హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, పులివెందుల, ఇడుపులపాయ, తాడేపల్లిలోని రాజభవనాలు సరిపోలేదా జగన్‌రెడ్డి?

అమరావతి: రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడపాల్సిన ముఖ్యమంత్రే... ప్రజలసొమ్ముతో విలాస వంతమైన జీవితం గడపడం ఈ రాష్ట్రంలోనే చూస్తున్నామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నిమ్మ కాయల చినరాజప్ప విమర్శించారు. ప్రకృతి వనరుల దోపిడీపై జగన్‌రెడ్డికి ఉన్న మోజు ఇంకా తీరలేదని, తన దోపిడీని మరింత యథేచ్ఛగా కొనసాగించడానికే ఆయన విశాఖపట్నంలో మకాం పెట్టబోతున్నాడన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేసిన జగన్ రెడ్డి ... మూడు రాజధానుల నాటకమాడి చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని మండిపడ్డారు. మూడు రాజ దానుల ముసుగులో తన పార్టీ వారితో రాష్ట్ర వ్యాప్తంగా భూకబ్జాలు చేయించిన జగన్‌రెడ్డి, తన దోపిడీని ఇకపై విశాఖ కేంద్రంగా కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చాడు. ఆ క్రమంలో విశాఖపట్నంలోని రుషికొండపై రూ.433 కోట్లతో విలాసవంతమైన భారీ భవనాన్ని నిర్మింపచేస్తున్నాడు.

కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వక పోవడంతో రాష్ట్రంలో ఎవరూ రోడ్లు వేయడా నికి, కనీసం మరమ్మతులు చేయడానికి కూడా ముం దుకు రావడంలేదు.మరోపక్క ఆరోగ్యశ్రీ బిల్లుల తాలూ కా బకాయిలు ఆసుపత్రులకు దాదాపు రూ.1000కోట్ల వరకు బకాయి పెట్టడంతో పేదలకు వైద్యసేవలు నిలిచి పోయే పరిస్థితి. ఇలా రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చే అనేకరకాల చెల్లింపులు పక్కన పెట్టిన ముఖ్య మంత్రి తన విలాసాల కోసం ఏకంగా రూ.450కోట్ల వరకు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడానికి సిద్ధ మవ్వడం నిజంగా బాధాకరమని చినరాజప్ప అన్నారు.




పర్యాటక ప్రదేశమైన రుషికొండను తన నివాసానికి అనుకూలంగా జగన్‌రెడ్డి మార్చుకోవడం ముమ్మాటికీ చట్టవిరుద్ధమే. అలానే రుషికొండపై తన విలాస జీవ నం కోసం ముఖ్యమంత్రి నిర్మించుకుంటున్న రాజభవ నం నిర్మాణానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజల ముందు పెట్టకుండా దాచిపెడుతున్నాడు.నిర్మాణ ఖర్చు ల తాలూకా బిల్లులను ఆన్‌లైన్‌లో ఉంచకపోవడంపై న్యాయస్థానం ప్రభుత్వానికి అక్షింతలు వేసింది. దాంతో పనుల్ని చిన్నవిగా విడగొట్టి.. చిన్న మొత్తాల బిల్లుల వివరాలు అంటే రూ.100కోట్లు.. ఆ లోపు పనులకే టెండర్లు పిలిచి ప్రభుత్వం రుషికొండపై జగన్‌రెడ్డి రాజ భవనాన్ని నిర్మిస్తోంది. పర్యావరణ నిబంధనలకు విరు ద్ధంగా రుషికొండపై ముఖ్యమంత్రి నివాసం కోసం భవ ననిర్మాణం సాగుతోందని చినరాజప్ప విమర్శించారు.

**జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధిచెప్పాలి**

జగన్‌రెడ్డికి ఇప్పటికే హైదరాబాద్‌లో లోటస్ పాండ్ (రూ.200కోట్ల విలువైన రాజభవనం),బెంగళూరులోని ఎలహంకలో మరో భారీ ప్యాలెస్ (రూ.350 కోట్ల విలువ) ఉన్నాయి. వాటితో పాటు చెన్నై, ఇడుపుల పాయ, తాడేపల్లిలో కూడా భారీ భవనాలు నిర్మించుకున్నాడు. అవి చాలవన్నట్టు ఇప్పుడు మరలా రుషికొండపై పర్యాటక భవనాల్ని నేలమట్టం చేసి మరీ తన రాజభవనాన్ని నిర్మించుకుంటున్నాడు. తన సుఖసౌఖ్యాలు... రాజభోగాల కోసం జగన్ రెడ్డి ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేస్తున్నాడు. ముఖ్యమంత్రి తీరుని.. నియంత్రత్వ పోకడల్ని ప్రజలు, ప్రతిపక్షాలు గమనించి, వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధిచెప్పాలని చినరాజప్ప పిలుపు ఇచ్చారు.

# విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం

**40 బోట్లు దగ్ధం**
**రూ. 30 కోట్ల వరకు ఆస్తి నష్టం**



విశాఖపట్నం: విశాఖ ఫిషింగ్ హార్బర్ చరిత్రలో ఎన్నడూ జరగని భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో దాదాపు 40 బోట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఒక బోటులో భారీగా మంటలు ఎగసిపడడంతో వరుసగా ఒకదాని తర్వాత మరో బోటుకు మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది దాదాపు 5 గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. హార్బర్ లోని ఒకటో నెంబర్ జెట్టి దగ్గర ఆదివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో దాదాపు 30 కోట్లు వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదు. కళ్ళెదుటే తమ జీవనాధారం బూడిదవు తుంటే మత్స్యకార కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. బోట్లో నిల్వ ఉంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్లు పేలి మంటలు మరింత తీవ్రంగా మారాయి. ఆదివారం రాత్రి 11.30 గంటలు దాటిన తరువాత జీరో నంబరు జట్టీలో మంటలు రేగాయి. క్షణాల్లోనే ఇతర బోట్లకు మంటలు వ్యాపించాయి. సాధారణంగా మత్స్యకారులు తమ బోట్లన్నింటినీ హార్బర్‌లోనే లంగరు వేసి ఉంచుతారు. మూడు రోజుల కిందట సముద్రంపైకి వేటకు వెళ్లిన బోట్లు కూడా ఆదివారం సాయంత్రానికి తీరానికిచేరాయి. వాటిలో రూ.లక్షల విలువ చేసే మత్స్య సంపద బోట్లలోనే ఉంది. ఉదయం వాటిని వేలం వేసి విక్రయించాల్సి ఉంది. ఒక్కో బోటులో సుమారు రూ.5 నుంచి రూ.6 లక్షల విలువైన చేపలున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు.

**సీఎం వచ్చి పరిశీలించాలి..**

నగరంలోని ఫిషింగ్ హార్బర్‌లో చెలరేగిన మంటలకు 40కి పైగా బోట్లు దగ్ధమైన విషయం తెలిసిందే. బాధితులకు న్యాయం చేయాలంటూ మత్స్యకార నాయకులు నిరసన చేపట్టారు. ఫిషింగ్ హార్బర్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని... వెంటనే నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ సాయంత్రంలోపు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి తమకు న్యాయం చేయాలన్నారు. బోటుకు రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని తేల్చిచెప్పారు.









**ప్రభుత్వం ఆదుకోవాలి**

అమరావతి: విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో బోట్లు కోల్పోయిన మత్స్యకారులను రాష్ట్రప్రభు త్వం ఆదుకోవాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. బోట్లు దగ్ధం కావటంతో జీవనోపాధి కోల్పో యిన మత్స్యకారులకు జీవనభృతి చెల్లిం చాల్సిన అవసరంఉందన్నారు. ఈప్రమా ద ఘటనపై విచారణజరిపించి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. ఇలాం టి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**ప్రమాదానికి కారణాలేంటో తేల్చిన పోలీసులు**

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ప్రమాద ఘటన కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక బోటుపై, పార్టీ చేసుకుంటూ మద్యం సేవిస్తూ, వారికి కావాల్సిన వంటకాలుచేస్తుండగా ప్రమా దవశాత్తు.. అగ్ని ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. పార్టీ చేసుకున్న వారు ఎవరు..అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.పార్టీలో ఒకయూట్యూ బర్ కూడా పాల్గొన్నట్లు సమాచారం.

**జరిగిన నష్టం మొత్తాన్ని పరిహారంగా చెల్లించాలి: కొల్లు**

విశాఖపట్నం: అగ్ని ప్రమాదంలో బోట్లు కోల్పోయిన మత్యకారులకు 100 శాతం నష్టపరిహారం చెల్లించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. మత్స్యకారులకు ఇంత నష్టం జరిగినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవటం బాధాకరమన్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైన బోట్లను సోమవారం పార్టీ నాయకులతో కలిసి కొల్లు సందర్శించారు. ఈ సందర్భంగా కొల్లు మాట్లాడుతూ ఇంత పెద్ద ప్రమాదం జరిగితే తక్షణ సాయం ప్రకటించక పోవడం ఎక్కడా చూడలేదన్నారు. 39 బోట్లు దగ్ధం కావడం ఫిషింగ్ హార్బర్ చరిత్రలో ఎప్పుడూ లేదన్నారు. కొత్త ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తామని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నారు... అదే సమయంలో రాష్ట్రంలోని పాత హార్బర్లకు రక్షణ కరవైందని విమర్శించారు. బాధితులకు రావాల్సిన నష్టపరిహారంపై అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు.



## చౌకబారు ఆరోపణలు చేసేవారికి

# హైకోర్టు వ్యాఖ్యలు చెంపపెట్టు: కేశవ్

- చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ తీర్పులోనే తుది తీర్పులో చూపినన్ని తప్పులు ఎత్తిచూపిన హైకోర్టు
- స్కిల్ కేసులో ఒక్క ఆధారం కూడా కోర్టుకు చూపించలేక సీఐడీ అభాసుపాలు
- న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలపై ఏమాత్రం సిగ్గున్నా సీఐడీ, రాష్ట్ర ప్రభుత్వం అవమానంతో తలదించుకోవాలి
- ముందు అరెస్ట్ చేసి, తరువాత ఆధారాలు తెస్తామనే కొత్త ఒరవడి తెచ్చిన సీఐడీ
- స్కిల్ కేసులో తప్పు జరిగిందని జగన్ ప్రభుత్వం, సీఐడీ చెబుతున్న అన్ని అంశాలను ఆధారాలు లేనివిగా కొట్టిపారేసిన న్యాయస్థానం
- ఇంతమంది సాక్షుల్ని విచారించినా, ఇన్నివేల డాక్యుమెంట్లు సేకరించినా, ప్రాథమికంగా రూపాయి నష్టం జరిగిందని నిర్ధారించలేకపోయారన్న న్యాయస్థానం



అమరావతి: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ హైకోర్టు చంద్రబాబునాయుడికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ అనేక వ్యాఖ్యలు చేసిందని, వైసీపీ ప్రభుత్వం, సీఐడీ విభాగాలు పూర్తిగా దురుద్దేశంతో, రాజకీయ కక్షసాధింపులతోనే టీడీపీ అధినేతపై తప్పుడు కేసు పెట్టాయనే వాదనకు న్యాయస్థానం వ్యాఖ్యలు మరింత బలం చేకూర్చాయని టీడీపీ సీనియర్ నేత, పీఏసీ (శాసనసభ ప్రజాపద్దుల కమిటీ) ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. జూమ్ ద్వారా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ ఆడిట్ ఎవరో ఒక వ్యక్తికి ఇచ్చాము... దానిలో ఏవో తప్పులు కనిపించాయని జగన్‌రెడ్డిసర్కార్, సీఐడీ ఇన్నాళ్లూ వాదిస్తూ వచ్చాయన్నారు. అటువంటి ఫోరెన్సిక్ ఆడిట్ అనేది అంగీకరించలేని, పూర్తిగా విశ్వసించలేని (Is Not Agreed Upon.. Cannot be Relied Upon) అనే భావం వచ్చేలా న్యాయస్థానం స్పష్టంగా అభిప్రాయపడింది. అలానే ఈ కేసులో ఎక్కడా డబ్బుఇచ్చినట్టు..మనీ ట్రయల్ జరిగినట్టు కూడా ఆధారాలు లేవని చెప్పింది. ఈ ప్రభుత్వం తప్పునిచెప్పిన 'ఇన్ కైండ్ గ్రాంట్' ప్రస్తావనకూడా ఎక్కడా న్యాయస్థానం చేయలేదు. ఒక విధానాన్ని ఏ రకంగా తప్పుగా చూపి..అనేక తప్పులుచేసే ప్రయత్నం చేశారో, అవి ఏవీ కూడా న్యాయస్థానాన్ని నమ్మించలేకపోయాయి. మేం తొలినుంచీ ఏదైతే చెప్పామో..ఎక్కడా ఎలాంటి తప్పు జరగలేదు..రూపాయి పక్కకు పోలేదు.. ఎలాంటి ఆధారాల్లేవు..అక్రమంగా తప్పుడు కేసు పెట్టారు అని చెప్పామో, అవే వాదనల్ని కోర్టుతీర్పు దాదాపుగా అంగీకరించింది. ఇప్పుడు కేవలం బెయిల్ పిటిషన్‌పై మాత్రమే హైకోర్టు తీర్పుఇచ్చింది..ఫైనల్ జడ్జిమెంట్ కాదు. కానీ ఇప్పటికే న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు చూస్తే.. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టంగా తేల్చిందని కేశవ్ చెప్పారు.

ఎక్కడో ఎవరో ట్యాక్స్ చెల్లింపులు చేయకపోతే.. దానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధమని కోర్టు ప్రశ్నించింది కదా!

తొలుత ఈ కేసులో రూ.3వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. తరువాత రూ.300కోట్లు అన్నారు. అనంతరం రూ.27 కోట్లన్నారు. చివరకు రూ.14,15 కోట్లు ఎక్కడో పక్కకు పోయాయన్నారు. ప్రభుత్వాన్ని దాటి.. కార్పొరేషన్‌ను దాటి.. టెక్నలాజికల్ పార్టనర్ని దాటి.. వెండర్ని దాటి.. ఎక్కడో ఎవరో ఒకరు ట్యాక్స్ చెల్లింపులు చేయలేదు. దాన్ని ఎవరూ కాదనలేదుగా! ఆనాడే టీడీపీ ప్రభుత్వం దానిపై విచారించి, ఎక్కడో ట్యాక్స్ చెల్లింపులు జరక్కపోతే.. దానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పింది కదా! కనీసం ఈ విషయాన్ని ఏ అధికారి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేదు. కానీ కేసు మొదటినుంచీ చివరివరకు ముఖ్యమంత్రి కార్యాలయమే నడిపినట్టుమాట్లాడారని కేశవ్ అన్నారు.

### న్యాయస్థానాల ముందు ఆధారాలు ఉంచాలి కదా!

ఇన్ కంటాక్స్ డిపార్ట్‌మెంట్ నిర్ధారించింది.. పూణేలో ఆడిట్ చేసిన వారు నిర్ధారించారు. తప్పు జరిగిపోయిందని ఈడీ చెప్పింది అన్నారు. కేవలం ప్రెస్ మీట్లు పెట్టి పదేపదే ఒక అసత్యాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం సీఐడీ చీఫ్ సంజయ్.. ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చేశారు. అసలు ఈ కేసులో ఇన్‌కం టాక్స్ నోటీసులే ఇవ్వలేదని మేం మొదట్నుంచీ చెబుతున్నాం. ఇప్పుడు న్యాయస్థానం ఏం చెప్పింది. మీరు ఏవైతే మాటలు చెప్పారో.. వాటికి సంబంధించిన ఆధారాలను న్యాయస్థానానికి చూపలేకపోయారు.. అని సీఐడీ అధికారుల్ని, ప్రభుత్వ పెద్దల్ని, ఏఏజీ సుధాకర్ రెడ్డిని చెంపదెబ్బ కొట్టినట్టు తీర్పు చెప్పలేదా? విజయవాడలో ఒక ప్రెస్ మీట్.. హైదరాబాద్‌లో ఒక ప్రెస్ మీట్.. ఢిల్లీలో ఒక ప్రెస్ మీట్ ఎన్నిచోట్ల ఎన్నిపెట్టి బురదజల్లినా..న్యాయస్థానాల ముందు ఆధారాలు ఉంచాలి కదా! అసలు ఆధారాలు ఉంటే కదా చూపడానికి అని కేశవ్ ప్రశ్నించారు.

### టీడీపీ అకౌంట్స్‌లోకి డబ్బులు వచ్చాయనడంపై..

రూ.3వేల కోట్లు.. రూ.300 కోట్లు అని చివరకు తెలుగుదేశం కార్యకర్తలు ఆ పార్టీకి ఇచ్చిన విరాళాల సొమ్ము.. సభ్యత్వాలు పొందడానికి చెల్లించిన రుసుముని అవినీతి సొమ్ముగా చూపే ప్రయత్నంచేసి భంగపడ్డారు. దానిపై కోర్టు ఈరోజు ఏమన్నది.. తెలుగుదేశం పార్టీ అకౌంట్‌లోకి ఈ డబ్బులు వచ్చాయి అని సూత్రప్రాయంగా.. ప్రాథమికంగా కూడా ప్రైమ్ ఆఫ్ ఎవిడెన్స్ చూపలేకపోయారు అంది. అంతటితో ఆగకుండా ఇంత తీవ్రమైన ఆరోపణలు చేసినప్పుడు, సబ్ స్టాన్షియల్ ఎవిడెన్స్ కలెక్ట్ చేసి, తరువాత మాత్రమే రిమాండ్‌కు పంపాలి అన్నది. అంటే చంద్రబాబుని రిమాండ్‌కు పంపడం కూడా తప్పే అనే భావన నేడు న్యాయస్థానమిచ్చిన జడ్జిమెంట్లో వ్యక్తమవుతోంది. కేసు విచారణలో కూడా గ్యాప్ ఉందని న్యాయస్థానం వ్యాఖ్యల్లో స్పష్టమైందని కేశవ్ వివరించారు.

క్యాష్ విత్ డ్రా చేశారు... చంద్రబాబుకి ముట్టింది అని పదేపదే చెప్పారు. దానికి సంబంధించిన ఒక్క ఆధారాన్ని కూడా సీఐడీ న్యాయస్థానం ముందు ఉంచలేదు. అసలు క్యాష్ విత్ డ్రా చేశారనే దానికి సంబంధించిన ప్రాథమిక ఆధారాన్ని కోర్టు ముందు ఉంచలేదని న్యాయస్థానం అభిప్రాయపడింది. పిటిషన్ వేసినప్పటి నుంచీ చంద్రబాబుని జైల్లో ఉంచే వరకు ఆయనకు ఈ విధంగా లబ్ధి కలిగిందని నిరూపించే సరైన సాక్ష్యాలు..ఆధారాలు చూపలేకపోయారని కూడా న్యాయస్థానం చెప్పింది. ఈ కేసుకు సంబంధించి ఇంతకు ముందే ఇతర నిందితులు బెయిల్‌కు దరఖాస్తు చేసినప్పుడు.. వారికి బెయిల్ మంజూరైనప్పుడు, ఏ రకంగా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నష్టం జరిగిందనే దానికి సంబంధించిన ఆధారాలు చూపలేకపోయారని కూడా న్యాయస్థానం అభిప్రాయపడిందని కేశవ్ అన్నారు.

### ఐఏఎస్ అధికారి సునీత నోట్ ఫైల్లో రాసిన రాతలపై..

ఐఏఎస్ అధికారి సునీత కామెంట్స్‌పై.. ఇంతకు ముందే వాస్తవంలో ఏం జరిగిందో చెప్పాం. అసలు ఆమె ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫైల్ చదవకుండానే కామెంట్స్ రాసిందని చెప్పాం. తరువాత ఆమె కింది స్థాయి అధికారి ఎవరో వాస్తవాలు చెబితే.. అప్పుడు 'సీన్ ఇన్ ది ఓల్డ్ రికార్డ్స్' అని రాసింది. తరువాత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలకు అందిస్తున్న సాఫ్ట్‌వేర్, ఇతర మెటీరియల్ కొత్తదో పాతదో సరిచూసుకోండని ఫైల్‌లో తన అభిప్రాయంగా రాసింది. ఎప్పుడైతే గుజరాత్ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమలు కోసం తమ రాష్ట్రంలో ఏక మొత్తంగా ఒకేసారి డబ్బులు విడుదల చేసిందని చెప్పారో, అప్పుడే ఆనాడున్న ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ..ఆమెను, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సెక్రటరీని, టెక్నాలజీ పార్టనర్లను కలిపి ఒక మీటింగ్ పెట్టి, ఒకటిన్నర పేజీ నోట్ రాశాడు. అది చూశాక ఐఏఎస్ అధికారి సునీత ఒప్పుకున్నారు. అదే విషయం నేడు కోర్టు కూడా చెప్పింది. గుజరాత్ వెళ్లివచ్చాక ఆమె ఎక్కడా ఏమీ రాసినట్టు లేదే అని కోర్టు వ్యాఖ్యానించిందని కేశవ్ చెప్పారు.

గతంలో నేను మీడియాతో ఇదే అంశాలపై మాట్లాడితే... ఆనాడు సీఐడీ చీఫ్ సంజయ్.. సజ్జల రామకృష్ణారెడ్డి.. నా వ్యాఖ్యల్ని తప్పుపట్టి. మీడియాలో నా పేరుతో వచ్చిన వార్తల్ని పొందుపరుస్తూ, పయ్యావుల కేశవ్ ఈరకమైన సమాచారమిస్తూ అధికారుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. మరి ఈనాడు నేను చెప్పినదానితో కోర్టు ఏకీభవించింది. మరిప్పుడు సీఐడీ చీఫ్... ప్రభుత్వ సలహాదారు ఇంకా తమ చర్యల్ని సమర్థించుకుంటారా? ఎక్కడో ఎవరో కొద్దిపాటి జీఎస్టీ చెల్లింపులు చేయలేదని దాన్ని పట్టుకొని ఇంత దూరం లాక్కొచ్చారు. జీఎస్టీ చెల్లింపుల్లో తప్పు జరిగిందని నేటికీ నిర్ధారింపపడలేదు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు రొటీన్‌గా పెట్టే సంతకాలపై ఎంతరాద్ధాంతం చేశారు? చివరకు చంద్రబాబు సాక్షుల్ని ప్రభావితం చేస్తారనే ప్రభుత్వ న్యాయవాది వాదనను కూడా కోర్టు కొట్టిపారేసింది. రిమాండ్‌కు అడిగే ముందే సరైన ఆధారాలు సేకరించాల్సిందన్న న్యాయస్థానం వ్యాఖ్యలపై బుద్ధిఉన్నవారుఎవరైనా తప్పు చేశామని ఒప్పుకుంటారు. కేవలం బెయిల్ ఆర్డర్‌లోనే హైకోర్టు ఇన్ని తప్పులు ఎత్తిచూపిందంటే, ముందు అధికారుల్ని శిక్షించండి అనే స్థాయిలో ఫైనల్ జడ్జిమెంట్ ఉంటుందనే నమ్మకం మాకుంది. ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పద్ధతి మార్చుకుంటే మంచిదని కేశవ్ హితవు పలికారు.

### అరెస్ట్‌ల్లో కొత్త ఒరవడి

తుది తీర్పు వచ్చినంత స్పష్టంగా నేడు న్యాయస్థానం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. 30రోజులు జైల్లో పెట్టాకకూడా మీరు ఆధారాలు చూపలేక పోయారు అన్నది. ఇన్ కంటాక్స్ నోటీసులు అన్నారు. దానికి ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారు.క్యాష్ విత్ డ్రా చేశారు.. చంద్రబాబుకు డబ్బుముట్టిందనే దానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారని చెప్పింది. ఇంత స్పష్టంగా కోర్టు చెప్పాక మరలా ఇంకెప్పుడు ఆధారాలు చూపిస్తారు? మేం ముందు అరెస్ట్ చేస్తాం.. తరువాత ఆధారాలు సేకరిస్తామనే కొత్త ఒరవడి ప్రారంభించారు. ఇదే పద్ధతి కొనసాగితే భవిష్యత్‌లో ఏ రాజకీయ నాయకుడినైనా.. ఏ వ్యక్తిని అయినా ఎలాగైనా అరెస్ట్ చేయవచ్చు. ఈ ప్రభుత్వం ఈ కేసులో అవలంబించిన విధానంచూశాక.. న్యాయస్థానం తీర్పు చూశాక సిగ్గున్నవారు అయితే కచ్చితంగా తలదించుకోవాలి. సిగ్గులేనివారే మీడియా ముందుకొచ్చి మాట్లాడతారని కేశవ్ దుయ్యబట్టారు.

### చేసిన తప్పుని కప్పిపుచ్చుకోవడానికే సజ్జల నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు

సజ్జల చెప్పినట్టు మేం దీపావళి సంబరాలు చేసుకోవడం లేదు. నరకాసుర వధ ప్రారంభం కాబోతుందని సంబరాలు చేసుకోబోతున్నాం.ఆధారాలు మా వద్ద ఉన్నాయి. అవి కోర్టు ముందు పెట్టడం మరిచి పోయామని సజ్జల చెబుతాడా?ఐఏఎస్ అధికారి సునీత రాసిన నోట్...దానికి సంబంధించిన ఫైల్ దొరకలేదని సజ్జల చెప్పడం పచ్చి అబద్ధం. ఫైల్ ప్రభుత్వం వద్దే ఉంది.. కేవలం చేసిన తప్పుని కప్పిపుచ్చుకోవడానికే ఇప్పటికీ ఇలానోటికొచ్చినట్టు మాట్లాడుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతమంది సాక్షుల్ని విచారించినా.. ఇన్నివేల డాక్యుమెంట్స్ మీరుసేకరించినా..ప్రాథమికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారు... నిర్ధారించలేకపోయారు అని కోర్టు చాలా స్పష్టంగా తీర్పులో అభిప్రాయపడిందని పయ్యావుల పేర్కొన్నారు

---

## ఓటర్ల జాబితాలో అక్రమాలపై

# నేడు ఢిల్లీలో సీఈసీని కలవనున్న టీడీపీ

అమరావతి: ఏపీ ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న లోపాలపై సీఈసీ (కేంద్ర ఎన్నికల సంఘం) కి టీడీపీ ఫిర్యాదు చేయనుంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను టీడీపీ బృందం మంగళవారం సాయంత్రం కలవనుంది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ఢిల్లీ వెళుతున్న ఈ బృందంలో పార్టీ సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బొండా ఉమామహేశ్వరరావు, తదితరులు ఉన్నారు. ఏపీ ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలు, ఇప్పటికీ ఫామ్-7లు దాఖలు చేయడం, టీడీపీ ఓట్లు తొలగించడం వంటి అంశాలను సాక్ష్యాలతో సహా ఎన్నికల సంఘానికి వివరించాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టీడీపీ బృందానికి కేంద్ర ఎన్నికల సంఘంఅపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. అధికార పార్టీ ఒత్తిడితో ఏపీ ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న లోపాలపై గత కొంత కాలంగా తెలుగు దేశం పార్టీ పోరాడుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసి ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేసినా సరైన స్పందన రావడం లేదని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

# వచ్చే ఎన్నికల్లో అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించండి

## మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు - పార్వతీపురంలో ద్వారపురెడ్డి జగదీష్ అధ్యక్షతన బీసీ సదస్సు





పార్వతీపురం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో అవినీతి వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని మాజీ ఆర్థిక శాఖ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు ప్రజలను కోరారు. సోమవారం జిల్లా కేంద్రం పార్వతీపురంలో మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ అధ్యక్షతన బీసీ సదస్సు తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ... బీసీలకు జగన్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల కోసం ఖర్చు చేయవలసిన 75 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఎక్కడికి మళ్ళించిందని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంలో బీసీ కులాలతో పాటు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలతో పాటు ప్రతి సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అవినీతి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని ఓటు హక్కు ద్వారా వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని కోరారు. సహజ వనరులను వైసిపి నాయకులు దోచుకుంటున్నారని ఖజానాకు రావలసిన సొమ్ము వైసిపి ప్రభుత్వం అవినీతి వలన ఖజానాకు రావడంలేదని ఆరోపించారు. దీనివలన అప్పులు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ని అప్పులు ప్రదేశంగా వైసిపి ప్రభుత్వం మార్చేసిందని ఆరోపించారు. దేశంలోనే పేదరికంలో రాష్ట్రం 21వ స్థానంలో ఉందని సర్వేలు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. ఓటర్ల జాబితా పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు తోపాటు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ కాలంలో బీసీలకు అన్నింట న్యాయం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా అన్నింట బీసీలను అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

### అన్ని సామాజిక వర్గాలన్ని మోసం చేసిన వ్యక్తి జగన్ : కిమిడి కళా వెంకట్రావు

బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని సామాజిక వర్గాలని మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి ఐదుగురు రెడ్లకు పాలను అప్పగించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని చెప్పారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వంలో బీసీలకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు.

### టీడీపీతోనే బీసీలు : ఎమ్మెల్సీ రామారావు

తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు బీసీ సామాజిక వర్గాలతోనే ఉంటుందని, బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముకని అన్నారు. బీసీలను జగన్ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు గానే చూసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా కలిసి వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలి: టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ వచ్చే ఎన్నికల్లో బీసీలు సత్తా చూపిస్తూ తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీకి పట్టం కట్టి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చూడడమే తమ లక్ష్యమని అన్నారు. బీసీలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు.

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ విజయచంద్ర మాట్లాడుతూ... బీసీలతో పాటు అన్ని సామాజిక వర్గాలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. బీసీలు అప్రమత్తంగా ఉండి వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి బీసీలు ఐక్యమత్యంతో పని చేయాలని కోరారు. పార్వతిపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఏ మోహన్ రావు మాట్లాడుతూ... అన్ని సామాజిక వర్గాలను మోసం చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా దేశంలో ఉన్నారంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ప్రభుత్వ ఏర్పడడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ పి బెంజ్ దేవ్, పాలకొండ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నిమ్మక జయకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గోవిందరాజులు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుంది

**- టీడీపీ జనసేన పొత్తుతో వైసీపీలో వణుకు**



మండపేట చైతన్యరథం: రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతుందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. మండపేట పట్టణంలో 7,8,10 వార్డులలో "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో సోమవారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ మరియు జనసేన, టిడిపి శ్రేణులతో కలసి క్లస్టర్ 4లో యూనిట్ 15లో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కక్షసాధింపులతో అరాచక పాలన సాగించే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తెలుగుదేశం, జనసేన లాంటి రెండు బలమైన పార్టీలు మధ్య పొత్తు కుదిరితే జగన్మోహన్ రెడ్డికి నిద్ర పట్టడం లేదన్నారు. టీడీపీ జనసేన పొత్తుతో వైసీపీలో వణుకు పుడుతుందన్నారు. చంద్రబాబు హయాంలో పేదలకు రూ. 50 వేలు పెళ్ళికానుక అందిస్తే నేడు దానికి సున్నా చుట్టారన్నారు. ఎన్నికల ముందు ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా అమ్మఒడి అందిస్తామన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారన్నారు. అవినీతి అక్రమాలు ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నా రన్నారు. నేడు వసతి దీవెన, విద్యాదీవెన పథకానికి జాయింట్ అకౌంట్ల మెలికపెట్టి కోతలు విధించేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకు రౌడీలకు కోటంరెడ్డి వార్నింగ్

**- 24, 37వ డివిజన్ నుండి టీడీపీలోకి భారీ చేరికలు**



నెల్లూరు చైతన్యరథం: టీడీపీలో చేరుతున్న యువకుల్ని, విద్యార్థుల్ని బెదిరించే ఆకు రౌడీల్లారా ఒళ్ళు దగ్గర పెట్టుకోండి అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 37వ డివిజన్‌కు చెందిన తరుణ్ తేజ్ రెడ్డి, 24వ డివిజన్‌కు చెందిన ప్రశాంత్ వారి మిత్రబృందం నేడు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన ప్రతి కుటుంబ సభ్యులకి అన్నిరకాలుగా నా వంతు ప్రోత్సాహం ఉంటుందని హామిఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, క్లస్టర్ ఇంఛార్జులు జలదంకి సుధాకర్, కనపర్తి గంగాధర్, సాబీర్ ఖాన్, కార్పొరేటర్ చేజర్ల మహేష్, ప్రముఖ న్యాయవాది వేణుగోపాల్, టీడీపీ నాయకులు ఆరవ శ్రీనివాసులు, సుధా రవీంద్ర, హృదయ్ కుమార్, పులి హరికృష్ణ, శేషా రెడ్డి, చేజర్ల సిద్దు, టి.ఎస్. శ్రీనాధ్, బండి రమేష్, ఉయ్యాల జగన్, పెంచలయ్య, రాము, శ్రీనివాసులు, నందిపాటి శ్యామ్, మహేష్, హేమంత్, నిజామ్, చందు, నజీర్, సుమంత్, సుజిత్, సుధాకర్, బాలాజీ, రాకేష్ రెడ్డి, శివ, విజయ్, వినయ్, రవీంద్ర, వంశి తదితరులు పాల్గొన్నారు.

# బాబు బెయిల్‌తో తెలుగుతమ్ముళ్లు సంబరాలు

రాజంపేట చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిల్ మంజూరైన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఆధ్వర్యంలో రాజంపేట పట్టణంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

ఇందులో భాగంగా పార్టీ శ్రేణులు బైపాస్ రోడ్డు నందు ఉన్న పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళులర్పించి, భారీగా బాణాసంచా పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు గారిని అరెస్టు చేసి ఆధారాల్లేకుండా జైల్లో ఉంచడం దారుణం అన్నారు. ఎప్పుడైనా న్యాయం ధర్మ గెలుస్తాయని చంద్రబాబుకు ముందుగా మధ్యంతరం బెయిల్ మంజూరు చేసి తర్వాత గౌరవ హైకోర్టు రెగ్యులర్ బెలుల్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు గారిని అక్రమంగా నిర్బంధించి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు.



# అవినీతి, అబద్ధాలు జగన్ కవచ కుండలాలు!

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి నాలుగున్నరేళ్లుగా జగన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఘోరంగా విఫలమైంది. యువతకు ఉపాధి అవకాశాలూ లేకుండా పోయాయని తీవ్ర విమర్శలు రావడంతో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టమెంట్ సమ్మిట్ పేరుచెప్పి.. పారిశ్రామిక పెట్టుబడులపై గోబెల్స్ ప్రచారం చేసుకొంటున్నారు. గతప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తీసుకువచ్చిన కంపెనీలను కూడా తామే తెచ్చినట్లు నగ్నంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం కోసం అచ్చేసిన అబద్ధాల పుస్తకంలో పారిశ్రామిక రంగంపై ముద్రించిన అంశాలను చూస్తే నవ్వి పోదురు గాక నాకేమి సిగ్గు అన్న చందంగా ఆరు శాఖలు, 18 రంగాలు, 387 ఒప్పందాలు, రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 6లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాల కల్పన, దేశంలోనే ఏపీ కీలక రాష్ట్రంగా మారబోతుంది అంటూ విశాఖ పెట్టుబడుల సదస్సుపై డబ్బా కొట్టుకొన్నది. వందల సంఖ్యలో ఒప్పందాలు చేసుకుని అప్పటికప్పుడే రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారన్నట్టుగా ఆర్భాటం చేసారు కానీ, ఆ ఒప్పందాలు కార్యాచరణ దిశగా ఒక్క అడుగు ముందుకు పడలేదు. అవన్నీ ఉత్తుత్తి ఒప్పందాలే. తెలుగుదేశం హయాంలో ఒప్పందాలు చేసుకున్న అదానీ, అరబిందో, గ్రీన్‌కో, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ తదితర సంస్థలతోనే జగన్ సర్కారు దావోస్ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులో మళ్లీ ఒప్పందాలు చేసుకుంది. విశాఖలో నిర్వహించిన సదస్సులోనూ ఈ సంస్థలే రూ.వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయంటూ ఒప్పందాలు చేసుకున్నారు. చివరికి రూ.కోటి పెట్టుబడులు పెట్టే స్థాయి లేని, ఊరూ పేరూ లేని కంపెనీలతోపాటు యూట్యూబ్ చానళ్లు, టీవీ యాంకర్లతో కూడా ఎంవోయూలు చేసుకోవడాన్ని గొప్పలు చెప్పుకొన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు రూ.67 వేల కోట్ల పెట్టుబడులతో 127 పెద్ద పరిశ్రమలు స్థాపించడం ద్వారా 85వేల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు ప్రభుత్వం చెబుతోంది. కనీసం ఆ పరిశ్రమలను ఎక్కడ నెలకొల్పారో మాత్రం వెల్లడించలేదంటే అవి అన్ని డొల్ల గతంలోనే ఒప్పందాలు అని తేలిపోయింది. ఒప్పందాలు కుదిరి వైసీపీ ప్రభుత్వ విధానాలు నచ్చక వెళ్లిపోయిన కంపెనీల గురించి మాత్రం మాట్లాడడం లేదు. గ్లోబల్ ఇన్వెస్టమెంట్ సమ్మిట్-2023లో 13.5లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక ఒప్పందాలు జరిగాయి. 6 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరగనుంది. 2019 నుంచి ఇప్పటి వరకు రూ.67 వేల కోట్ల పెట్టుబడులతో 127 పెద్ద పరిశ్రమలు స్థాపించడం ద్వారా 85 వేల ఉద్యోగాలు వచ్చాయి. అలాగే 2.5 లక్షల ఎంఎస్ఎంఈల ద్వారా 16.5 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వంతో పోలిస్తే 4 రెట్లు ఎక్కువ అంటు గొప్పలు చెప్పుకొన్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సు జరిగి 8 నెలలు గడిచిపోయింది. ఆ 13.5లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కార్యాచరణ దిశగా ఒక్క అడుగూ ముందుకు పడటం లేదు. ఒప్పందాలు చేసుకున్న పారిశ్రామికవేత్తలంతా ముఖం చాటేస్తున్నారు. సర్కారు చెప్పినట్టు ఒక్క కొత్త కంపెనీ కూడా రాష్ట్రం వైపు తొంగి చూడలేదు. ఉన్న కంపెనీలు పొరుగు రాష్ట్రాల బాట పడుతున్నాయి. ఇక సర్కారు చెప్పిన 127 పరిశ్రమలు రాకపోగా. కొత్తగా కనీసంలో కనీసం 127 ఉద్యోగాలు కూడా కల్పించలేదు. ఎంఎస్ఎంఈలదీ ఇదే పరిస్థితి.

అవినీతి, అబద్ధాలు జగన్ కవచ కుండలాలు. తాను చెబుతున్నఅబద్ధాలను ప్రజలు మౌనంగా వింటున్నందున వాటిని జనం నిజంగానే నమ్ముతున్నారన్న భ్రమలోవున్నారు. అధికారంలో ఉన్నవాళ్లు ముఖ్యంగా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవాళ్లు చెబుతున్నవి అసత్యాలు, అర్ధ సత్యాలు అని తెలిసినా కూడా ప్రజలు ప్రశ్నించక పోవడంతో జగన్ రెడ్డి అబద్ధాల డోసును రోజు,రోజుకు మరింత పెంచుతున్నారు. గోబెల్స్‌కు ప్రతిరూపం జగన్. ఒక అబద్ధం పదేపదే చెబితే నిజమై పోతుందని ఆయన బలంగా నమ్ముతున్నారు. అటు నిబంధనలు ఉల్లంఘించి తెస్తున్న అప్పులపైనా, అభివృద్ధి, వృద్ధి రేట్ల పైనా నోటికి వచ్చిన అంకెలు చెబుతూ జనం చెవుల్లో పూలు పెడుతున్నారు. తమ ప్రభుత్వం కంటే తెలుగుదేశం ప్రభుత్వమే ఎక్కువ అప్పులు చేసిందని జగన్మోహన్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారు. అంతే కాదు జీఎస్ డీపీ వృద్ధిరేటులో రాష్ట్రం దూసుకుపోతోందని, ఏపీ వృద్ధిరేటు 11.43 శాతం ఉందని సీఎం జగన్ చెబుతున్నారు. వృద్ధిరేటు పెరిగితే మరి ఖజానా ఆదాయం ఎందుకు పెరగలేదు. తర్వాత ఉద్యోగాల కల్పన పెరగాలి. రాష్ట్రంలో ఈ రెండూ జరిగాయా ? అయినా వృద్ధిరేటు రెండంకెలకు ఎలా చేరిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అధికంగా అప్పులు తెచ్చుకునేందుకు జీఎస్ డీపీని పెంచి చూపిస్తున్నారు. ఆర్థికాభివృద్ధిని పూర్తిగా గండి కొట్టి నెగటీవ్ ట్రెండ్ తెచ్చి ఆయా గ్రోత్ ఇంజన్లన్నీరివర్స్ చేశారు. మొత్తం పారిశ్రామిక రంగం(-1.4) శాతం మొత్తం సేవారంగం(-1.7)శాతం మాత్రమే వున్నాయి. కొత్తగా పెట్టుబడులు, కొత్త కంపెనీలు, కొత్త ఉద్యోగాలు లేకుండా రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించడానికి ప్రభుత్వం వద్ద ఏమన్నా మంత్ర దండం ఉందా? వృద్ధి రేటు,సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా? ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

పాలకుల్లో విశ్వసనీయత కోల్పోయినప్పుడు పెట్టుబడులు వస్తాయను కోవడం అత్యాశే అవుతుంది.ఒక పక్కన వున్న పరిశ్రమలను వెళ్లగొడుతూ మరో పక్క పెట్టుబడులు రాబట్టడానికి ప్రయత్నిస్తే మాత్రం ఎవరు వస్తారు? దేశ, విదేశాల్లో వున్నపెట్టుబడిదారులు తాము పెట్టుబడి పెట్టె రాష్ట్రంలో అన్ని అధ్యయనం చేసి పెట్టుబడులు పెడతారు. కానీ శాంతి భద్రతలు లేని రాష్ట్రంలో, బెదిరించి,పరిశ్రమలలో వాటాలు అడిగే రాష్ట్రంలో ఎవ్వరు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారు? హైదరాబాద్ పేరు చెబితేచాలు పెట్టుబడిదారులు బారులు తీరుతున్నారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రంలో వృద్ధిరేటు పరుగులు తీస్తోందని గొప్పలు చెప్పుకొవడం సిగ్గుచేటు. జగన్‌రెడ్డి ఎన్ని అబద్ధాలు చెప్పినా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అతలాకుతలం అవ్వడమే కాకుండా కళావిహీనంగా మారింది. మూడు రాజధానులు అంటూ రాష్ట్రానికి ఒక్క రాజధాని కూడా లేకుండా చేసారు. నెల,నెలా ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. అహంకార, అసమర్ధ,విధ్వంస పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిపోయింది. ముఖ్యమంత్రి కావాలని ఊరూరా ప్రచారం చేసిన మీ కుటుంబ సభ్యులు అయినా జగన్‌రెడ్డి పరిపాలన బాగుందని చెప్పగలరా? రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసారు.రాష్ట్రం విడిపోయిన పదేళ్ల తర్వాత కూడా ఆంధ్ర ప్రజలు ఉపాధి కోసం హైదరాబాద్‌కు పరుగులు పెట్టడం,జిల్లాల నుండి పనులు లేక పొరుగు రాష్ట్రాలకు ప్రజలు వలసలు పోవడం జగన్ రెడ్డి సాధించిన ప్రగతిగా చెప్పుకోవాలా? మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అధికారం అంటే బాధ్యత అనే విషయాన్ని విస్మరించారు. ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలో ఎక్కడ బహిరంగసభ జరిగినా అసహనంతో మీడియా, ప్రతిపక్షాలపై విరుచుకుపడుతున్నారు. దుష్ట చతుష్టయం అని, గజదొంగలు, తోడేళ్ళు అని తిట్టి పోస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నప్పుడు అందుకు బాధ్యత తీసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి మీడియా పై,ప్రతి పక్షంపై విరుచుకు పడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని అనర్థాలకు ఇతరులను నిందించడం జగన్‌కు అలవాటుగా మారింది

వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎంత నాశనం చేసిందో స్పష్టంగా కనపడుతోంది. రాష్ట్ర రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు విపరీతంగా పెరుగుతోంది. ఇది రాష్ట్రానికి మంచిది కాదు. ఆదాయంతో సంభంధం లేకుండా విచ్చలవిడిగా అప్పులు చేస్తున్న ప్రభుత్వాలకు శ్రీలంక ఆర్థిక సంక్షోభమే ఒక హెచ్చరిక అని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎఫ్ ఆర్ బీ ఎం నిబంధనలు కూడా లెక్క చెయ్యకుండా ఇష్టారాజ్యంగా అప్పులు తెస్తున్న ప్రభుత్వం ప్రజల కోసం ఖర్చుపెడుతున్నామని చెప్పడం పచ్చిఅబద్ధం.ఒక పక్కన వైసీపీ నాయకుల ఆదాయం పెరుగుతుంటే మరో పక్క ప్రజల ఆదాయం తరుగుతోంది .రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. వైసీపీ నాయకుల ఆదాయం 300 రెట్లు పెరుగుతుంది. రాష్ట్రంలో సహజవనరులు లూటీ అవుతున్నాయి. రాష్ట్రంలో ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించే పరిస్థితులు నెలకొన్నాయి. జగన్ ఏలుబడిలో రాష్ట్రం దారుణమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది. అప్పుల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కింది. ఏ ప్రభుత్వం ఎన్ని అప్పులు చేసిందో,ఏ ప్రభుత్వంలో వృద్ధి రేటు అధికంగా ఉందొ శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు ప్రజలు ముందుంచాలి. అంతే తప్ప అప్పులపై, వృద్ధి రేటు,పెట్టుబడులుపై అబద్దాలు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించవద్దు. ప్రతిపక్షంలో ఉండగా సుదీర్ఘ పాదయాత్ర చేసి జనంలో కలిసిపోయిన జగన్ రెడ్డి ఇప్పుడు ఆ జనాలను కలుసుకోవడానికి కూడా ఇష్టపడటం లేదు. పొలాల్లో కూలీనాలీ చేసుకొనే వారిని కూడా బెరుకు లేకుండా ఆలింగనం చేసుకొని ముద్దులు పెట్టిన పెద్ద మనిషే ఇప్పుడు తన పర్యటనల సందర్భంగా ప్రజల కళ్లకు కనపడకుండా పరదాలు కట్టిస్తున్నారు. సామాన్య జనం తన దరిదాపుల్లోకి రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేయిస్తున్నారు. ఏది ఏమైనా ఒక అబద్ధం పదేపదే చెబితే నిజమైపోతుందని జగన్ నమ్మకం. జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం అప్పులు, వడ్డీల చెల్లింపుల్లోనే వృద్ధిరేటు కనిపిస్తోంది తప్ప రాష్ట్ర అభివృద్ధి,పెట్టుబడులలో మాత్రం వృద్ధి లేదు.

## మత్స్యకారులను పరామర్శించిన మాజీ మంత్రి కోండ్రు



రాజాం చైతన్యరథం: విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం బోట్లు దగ్ధమైన ఘటనపై మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఫిషింగ్ హార్బర్‌లో దగ్ధం అయిన బోట్లను సోమవారం నాడు పరిశీలించి బాధిత మత్స్యకార కుటుంబసభ్యులను నాయకులతో కలిసి వెళ్ళి ఓదార్చారు.ప్రభుత్వం మత్స్యకార బాధితులను ఆదుకొని తక్షణ సాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోండ్రు డిమాండ్ చేశారు.మత్స్యకారులు జీవనాధారమైన 40కి పైగా బోట్లన్నీ మంటల్లో కళ్లముందే కాలిపోవడం చాలావిచారకరం అని అన్నారు.ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కోండ్రు మురళీమోహన్ హామీ ఇచ్చారు.

## న్యాయం గెలిచింది

**- రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకుడు ఎం. ధారునాయక్**



అమరావతి (చైతన్యరథం): అన్యాయంపై న్యాయం ఎప్పటికైనా గెలిచి తీరుతుందని రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకుడు ఎం. ధారు నాయక్ పేర్కొన్నారు. అక్రమ కేసులో జైలు జీవితాన్ని అనుభవించి బయటకు వచ్చిన జగన్... అందరిని జైలుకు పంపించాలనే ఉద్దేశంతో ఉన్నారని కాబట్టే అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును జైలుకు పంపించారని అన్నారు. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని తాము మొదట్నుంచీ చెబుతున్నామని అన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని మరోసారి స్పష్టమైందన్నారు. కోర్టు వ్యాఖ్యలు సీఐడీ అధికారులకు చెంపపెట్టు లాంటివని.. కేవలం ప్రెస్మీట్లు పెట్టి అసత్యాలను నమ్మిం చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అక్రమాలు జరిగాయంటూ చెప్పారని.. ఏమైనా ఆధారా లుంటే కదా.. కోర్టు ముందు ఉంచేం దుకు అంటూ ఎద్దేవా చేశారు. మ్నెదట రూ.3 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించిన సీఐడీ.. రూ.300 కోట్లు, ఆఖరికి రూ.25 కోట్ల అవినీతి జరిగిందని కోర్టులో చెప్పారని... ఇన్ని ఆరోపణలు చేసినా టీడీపీ ఖాతాలోకి డబ్బు వచ్చిందని ప్రాథమిక ఆధారాలు కూడా చూపించలేకపోయారని అధికారులపై ధారు నాయక్ మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి అక్రమ కేసులు బనాయిచడం మానుకోవాలన్నారు.

## మహిళా అభివృద్దే చంద్రబాబు లక్ష్యం

**- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**

మహిళా అభివృద్దే చంద్రబాబు లక్ష్యం అని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ అన్నారు. గుంతకల్లు పట్టణం 5వ వార్డు నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ సోమవారం పర్యటించి మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలను పాత గుంతకల్లు వాల్మీకి సర్కిల్ నందు ప్రజావేదిక నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలోని రావడానికి ఎన్నికల ముందు మహిళలకు అపద్ధపు హామిలిచ్చి అధికారం చేపట్టాక ఒక్క హామీ నెరవేర్చలేదని, 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ,బీసీ మహిళలకు ఇస్తానన్న పింఛన్ ఇచ్చాడా అని ప్రశ్నించాడు.టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు గారు మేనిఫెస్టోలో పొందుపరిచిన మహిళల సంక్షేమం కోసం మహాశక్తి, బీసీల రక్షణ చట్టం మరియు ప్రణాళిక బద్దంగా పేదలందరినీ ఆర్థికాభివృద్ధి పెంచడం కోసం పూర్ టు రీచ్ కార్యక్రమం చేపడుతమని తెలియజేశారు.సంపద సృష్టించి మహిళల అభివృద్ధి,పేదరికం లేని సమాజం



రూపొందించడమే చంద్రబాబు లక్ష్యమని, వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కేశప్ప, సుమలత, సురేంద్ర, సుంకన్న, సుంకన్న, నాగన్న, మదన్నా, బాలరాముడు, సుధాకర్, గురుస్వామి, సుంకన్న, నాగన్న, మదన్నా, బాలరాముడు, సుధాకర్, గురుస్వామి, సుంకన్న, అంజలి,నీలావతి, నందిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం మధ్యలో నిబంధనలు మార్చి

# విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న జగన్ రెడ్డి

- ఈనెల 23 వ తేదీ లోపు విద్యార్థి, తల్లి పేరుతో జాయింట్ అకౌంట్ తెరిస్తేనే, ధీవెన డబ్బులు అని నిబంధన పెట్టిన ప్రభుత్వం
- ఏదో ఒక విధంగా విద్యార్థుల సంఖ్య తగ్గించాలనే ఉద్దేశంతోనే అర్థం,పర్థం లేని నిబంధనలు పెడుతున్న ప్రభుత్వం
- నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం):** విద్యా సంవత్సరం మధ్యలో "విద్యా దీవెన, వసతిదీవెన" నిబంధనలను మార్చి విద్యార్థి జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో చేజర్ల మాట్లాడుతూ..గత ప్రభుత్వాలలోఅమలు అవుతున్న పీజు రీఎంబర్స్మెంట్ పథకానికి జగనన్న విద్యా ధీవెన అని,ప్రీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ పథకానికి జగనన్న వసతిధీవెన అని పేర్లు మార్చి వీటిని కొత్తగా ప్రవేశపెట్టినట్లు జగన్ మోహన్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. గతంలో ఫీజు రీఎంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కళాశాలకు చెల్లించేది. అందువలన కలశాలలు ప్రభుత్వం ఇచ్చినప్పుడు తీసుకునేవి కానీ, విద్యార్థులను ఫీజు కట్టమని అదిగేవి కావు ..అయితే వైసిపి ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చి విద్యార్థుల తల్లులు ఖాతాలో నేరుగా జమ చేస్తుంది.అయితే ప్రభుత్వం సకాలంలో వారి ఖాతాలలో నగదు జమ చేయక పోవడంతో, పిజులు కట్టమని కళాశాలలు విద్యార్థులపై వత్తిడి చేస్తుండటంతో, వారి తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ పీజులు కడుతున్నారు. ఈ సమస్య ఈవిధంగా ఉండగా, ప్రభుత్వం విద్యా సంవత్సరం మధ్యలో విద్యా దీవెన,వసతి దీవెన పథకాల నిబంధనలు మార్చింది. గతంలో ఈ ప్రభుత్వ ఆదేశాలతో తల్లి పేరుతో బ్యాంక్ అకౌంట్ తెరవగా,నేడు విద్యార్థి మరియు విద్యార్థి తల్లి పేరుతో బ్యాంకులో జాయింట్ అకౌంట్ ఓపెన్ చెయ్యాలని, అదికూడా ఈనెల 23 వ తేదీ లోపు బ్యాంకు అకౌంట్లు తెరవాలని నిబందన పెట్టింది లేని పక్షంలో వారి అకౌంట్లో డబ్బులు వేయమని చెప్పింది. ఈ అకౌంట్ తీసుకొన్న వారికి డెబిట్ కార్డ్, ఏటీఎం కార్డు కానీ ఉండరాదని విచిత్రమైన నిబంధన పెట్టింది. ప్రభుత్వం తెచ్చిన ఈ నిబంధనలు వలన ఎక్కడో చదువుకుంటున్న విద్యార్థులు అందరూ, వారి స్వగ్రామాలకు వచ్చి, వారి తల్లితో కలిసి జాయింట్ అకౌంట్లు ఓపెన్ చెయ్యాలి. అందుకోసం వారి కాలేజికి సెలవులు పెట్టీ స్వగ్రామానికి రావలసి ఉంది. ప్రభుత్వం, విద్యార్థులకు అందుతున్న పథకాలు నిబంధనలు మార్చాలనుకుంటే విద్యా సంవత్సరం ప్రారంభంలో మార్చాలి గానీ,ఈ విధంగా విద్యా సంవత్సరం మధ్యలో మార్చి అది కూడా, తక్కువ సమయం ఇవ్వడం అంటే ఏదో విధంగా ఈ పథకాలు వలన లబ్ధి పొందుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గించడానికి ఈ విధంగా వైసీపీ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇప్పుడు వసతి దీవెన పేరుతో ఉన్న ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల పథకం క్రింద ఏడాదికి 19 లక్షల మందికి దాదాపు రూ. 3,800 కోట్లు ఇవ్వగా,ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం ఏడాదికి 12 లక్షల మందికి రూ.2300 కోట్లు మాత్రమే వసతి దీవెన కింది ఇస్తుంది.

వైసీపీ ప్రభుత్వం దాదాపు 7 లక్షల మంది విద్యార్థులకు వసతి దీవెన ఇవ్వడం లేదు.గత ప్రభుత్వం ఎక్కడ చదివినా ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ఇవ్వగా,ఈ ప్రభుత్వం కన్వీనర్ కోటా క్రింద సీటు వచ్చిన వారికి మాత్రమే ఇస్తుంది.అదేవిధంగా ప్రైవేటు, యూనివర్సిటీ కాలేజీలలో చదివే వారికి విద్యా దీవెన వసతి దీవెన రెండూ ఇవ్వడం లేదు. వైసీపీ పాలనలో ప్రచారం ఎక్కువ, పనితీరు తక్కువ. విద్యా దీవెన, వసతి దీవెన లో కొత్తగా పెట్టిన నిబంధనలు ఎత్తివేసి పాత విధానాన్నే కొన సాగించాలని చేజర్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కుప్పంలో అంబరాన్నంటిన టీడీపీ సంబరాలు

- ఎంఎల్సి కంచెర్ల శ్రీకాంత్



కుప్పం చైతన్యరథం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలియగానే కుప్పం నియోజకవర్గంలో సోమవారం గ్రామ గ్రామాన టీడీపీ సంబరాలు చేసుకుంది. ఎంఎల్సి కంచెర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గుడుపల్లి మండలపరిధిలోని యామగానిపల్లి గ్రామంలో గతం గుర్తుచేద్దాం, బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుప్పం శాసనసభ్యుడు నారా చంద్రబాబునాయుడికి కుప్పంలో తాను ఓటు వేయడం, తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ప్రస్తుతం తనకు కుప్పంలో ఓటు హక్కు ఉందని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడుకి హైకోర్టు బెయిల్ ఇచ్చిన విషయం తెలియడంతో అక్కడికక్కడే పెద్ద ఎత్తున భాణాసంచా కాల్చుతూ, అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. విషయం నియోజకవర్గంలోని కుప్పం, గుడుపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాల ప్రజలకు తెలియడంతో ఆయా గ్రామాల్లో టీడీపీ శ్రేణులు టపాసులు కాల్చుతు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇకచూస్కో అధికార పార్టీకి చుక్కలు చూపిస్తాం అని బహిరంగంగానే టీడీపీ నాయకులు హెచ్చరిస్తున్నారు. తమ బలం ఏమిటో వచ్చే ఎన్నికల్లో చూపిస్తాం అని ఛాలెంజ్ చేస్తున్నారు.

## కావలి ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన



- జగనన్న మెగా లేఔట్ లో నాసిరక ఇళ్ల నిర్మాణంపై విచారణ చేపట్టాలని డిమాండ్

**కావలి (చైతన్యరథం):** ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీ శ్రేణులతో అదేవిధంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం టీడీపీ శ్రేణులతో కలిసి జగన్ మెగా లేఅవుట్ లో జరుగుతున్నటువంటి అవినీతిని ప్రశ్నించేందుకు కావలి ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. జగనన్న మెగా లేఔట్ లో నాసిరక ఇళ్ల నిర్మాణంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీవెన్స్ డే రోజు అధికారులను కలవడానికి వచ్చి, శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వారిని పోలీసులు ఎదుర్కోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు పోలీసులకు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులకు మధ్య ఈ సందర్భంగా వాగ్వాదం చోటు చేసుకుంది. చివరకు ఆర్డిఓని కలిసి జగన్ లేఅవుట్లో జరిగినటువంటి నాసిరకపు ఇంటి నిర్మాణాలపై విచారణ చేపట్టి పేదలకు న్యాయం చేయాలని, అదేవిధంగా అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించారు.

# పేదలందరికీ ఇళ్ల నిర్మాణమే నా లక్ష్యం..!

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణం చేపడతాం
- ప్రజలకు ఆమోదయోగ్యమైన చోట ఇళ్ల నిర్మాణం
- బండ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా
- కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడతా
- పేదల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది
- స్థలాలిచ్చి ఇల్ల నిర్మాణం చేసిన తర్వాతే మళ్ళీ రెండోసారి ఓటు అడుగుతా
- కల్తీ మద్యం మానేస్తేనే ఆరోగ్యం
- పేదల బలహీనతతో జగన్మోహన్ రెడ్డి వ్యాపారం
- బండ కాలనీలో ఎమ్మెల్యే ఏలూరికి నీరాజనం
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు (చైతన్యరథం):** నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణం చేపట్టడమే నా లక్ష్యం,సంకల్పమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం ఇంకొల్లు మండల కేంద్రంలోని బండ కాలనీలో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. ఉమ్మడి కుటుంబాలలో పిల్లలకు వివాహాల అనంతరం చిన్న ఇళ్లలో నివాసం ఇబ్బందికరంగా మారిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్ల నిర్మాణం చేపట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అర్హులైన అందరికీ ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి రూపాయిలు రెండు లక్షలు అందించేలా తెలుగుదేశం ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన చోట ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేసైన అర్హులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు. మీ భవిష్యత్తు నా బాధ్యత అని అన్నారు. బండ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. బండ కాలనీ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. గిరిజన జనం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చిన తర్వాతే మళ్ళీ రెండోసారి ఓటు అడుగుతానని ఆయన సభలో పేర్కొన్నారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పకు తప్పదన్నారు. కల్తీ మద్యాన్ని మానేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పేదల బలహీనతతో జగన్మోహన్ రెడ్డి వ్యాపారం సాగిస్తున్నాడని మండిపడ్డారు. మద్యంతో వ్యాపారం చేసే ప్రభుత్వం ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఉందన్నారు. బండ కాలనీలో సమగ్ర అభివృద్ధి కోసం డ్రైయిన్లు రోడ్లు నిర్మాణం చేపడతానన్నారు.

**అడుగడుగున జననీరాజనం...**

బండ కాలనీలో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు ఎమ్మెల్యే ఏలూరికి పూల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే ఏలూరి ముందుకు సాగారు. ప్రజల ఇబ్బందులను, సిపి పాలన తీరును అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మార్కు, మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, మాజీ సర్పంచ్ బోడావుల శ్యామ్ సుందర్, కాలేరు రామకృష్ణ, వడ్లమూడి సాంబయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు, పాలపర్తి కోటేశ్వరరావు, బెల్లం సాంబయ్య, పసుపులేటి అంకమ్మ, చిన్న పిచ్చయ్య, ఎస్టీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలి

- అంగన్వాడీలకు మద్దతు తెలిపిన సత్యానందరావు

**కొత్తపేట (చైతన్యరథం):** అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో చేస్తున్న అంగన్వాడీల దీక్ష వద్దకు సత్యానందరావు చేరుకుని వారికి మద్దతు తెలియజేశారు. అంగన్వాడీల డిమాండ్లు న్యాయపరమైనవని తక్షణమే వాటిని పరిష్కారించి వారికి న్యాయం చెయ్యాలని జగన్ ప్రభుత్వాన్ని సత్యానందరావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు మద్దతుగా వుంటామని అవసరమైతే వారితో కలసి పోరాటం చేయడానికైనా సిద్దంగా వున్నామని సత్యానందరావు తెలిపారు.



## చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై బీద రవిచంద్ర యాదవ్ హర్షం



**నెల్లూరు (చైతన్యరథం):** సిల్క్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం శుభ పరిణామయం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదే కేసులో చంద్రబాబు ఇప్పటికే మధ్యంతర బెయిల్‌పై ఉండగా... ఇప్పుడు పూర్తిస్థాయి బెయిల్ మంజూరైనట్లు తెలిపారు. కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసులు పెట్టినట్లు పేర్కొన్నారు. 2021లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేకపోయినప్పటికీ.. ఎవరో ఇద్దరు మద్దాయిలు చెప్పారని, రెండు సంవత్సరాల తరువాత చంద్రబాబు పేరును చేర్చారని పేర్కొన్నారు. రెండు రోజుల విచారణ పేరుతో చంద్రబాబుపై చార్జిషీట్ దాఖలు చేశారని అన్నారు. ఈ కేసులో సీఐడీ... ఇప్పటివరకూ... 141 మంది సాక్షులను విచారించి... 4వేల పత్రాలను స్వాధీనం చేసుకుందని వెల్లడించారు. నవంబర్ నెల 29 నుంచి ర్యాలీల్లో, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందని, రాష్ట్ర, దేశ పరిధితో సంబంధం లేకుండా చంద్రబాబుకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బీద రవిచంద్రయాదవ్ వెల్లడించారు.

## న్యాయం గెలుస్తుందని తాము ముందు నుంచి చెబుతూనే ఉన్నాం

- కాస్త ఆలస్యం అయి ఉండొచ్చు కానీ.. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరుగుతుంది
- 53 రోజులు చంద్రబాబుని జైల్లో పెట్టి జగన్ ఏం సాధించారు
- చంద్రబాబు బెయిల్ పై పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- తాడిమర్రి మండలం అగ్రహారం గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం



**ధర్మవరం (చైతన్యరథం):** న్యాయం గెలుస్తుందని తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామని ఇప్పుడు అదే నిజమైందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలంలో చెట్లు నరికే విష సంస్కృతికి వ్యతిరేకంగా శ్రీరామ్ చేపట్టిన మొక్కల పంపిణీ కార్యక్రమం అగ్రహారం గ్రామంలో కొనసాగింది. స్థానికంగా ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి మొక్కలు పంపిణీ చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. తాను ఎందుకు మొక్కలు పంపిణీ చేస్తున్నాననే విషయాన్ని శ్రీరామ్ స్పష్టంగా వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామాల్లో కక్షలకు కార్పన్యాలకు దూరంగా ఉండాలని వ్యక్తుల మధ్య గొడవలతో చెట్లు నరికివేసే విష సంస్కృతి మనకు వద్దు అంటూ శ్రీరాం ప్రజలకు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు చెప్పారు. తాను ఇచ్చే రెండు ముక్కలు రేపు పెరిగి పెద్దవై మీకు ఆదాయం ఇస్తాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. అంతే కాకుండా చెట్ల యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రచారం జరిగినప్పుడే ప్రజల్లో కూడా మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా 53 రోజులు అన్యాయంగా జైలులో పెట్టారని శ్రీరామ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారన్నారు. సుప్రీంకోర్టులో రేపు క్వాష్ పిటిషన్ పై కూడా సానుకూలంగా తీర్పు వస్తుందని శ్రీరామ్ అన్నారు. చంద్రబాబును బయటికి రానివ్వకుండా వైసిపి వ్యవస్థలను ఎంతగా మేనేజ్ చేసిన చివరకు న్యాయం గెలిచిందన్నారు. త్వరలో ఆయన ఎలాంటి తప్పు చేయలేదని కోర్టులే చెబుతాయని శ్రీరామ్ అన్నారు. ఇకనుంచి చంద్రబాబును, లోకేష్ ను ఆపడం ఎవరి తరం కాదని... వచ్చే ఎన్నికల్లో వీటన్నింటికీ వైసీపీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని స్పష్టం చేశారు...

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుపుతున్న వైసీపీ ప్రభుత్వం

- మంత్రాలయం నియోజకవర్గం లో నిలిచిపోయిన సాగునీరు ప్రాజెక్టును దమ్ముంటే పూర్తి చేసి రైతులకు నీరు ఇవ్వాలి గాని ప్రతిపక్ష నేతలపై దాడులు, జెండాలు పీకేయడం కాదు బాలనాగిరెడ్డి
- వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి సవాల్ విసిరిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం):** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాక్షస పాలన నడుపుతూ అభివృద్ధి చేయలేక ప్రతిపక్ష నేతలపై దాడులు దౌర్జన్యాలు చేయడం తప్ప జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వారు మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో నిన్న వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీ జెండాను పీకి వేయడంతో అదే స్థలంలో ఈరోజు మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి అధ్యక్షతన మాధవరం గ్రామ నాయకులు బి సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ మూడుసార్లు గెలిచిన వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మంత్రాలయం నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశావు, ఎక్కడైనా రోడ్లు వేశావా, సాగునీరు ప్రాజెక్టులకు మోటర్లు చెడిపోతుంటే అక్కడ పంటలు ఎండిపోతుంటే నువ్వు ఏం చేస్తున్నావు, గతంలో చంద్రబాబు నాయుడు నియోజకవర్గానికి ఐదు సాగునీరు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాడు అవి ఏమైనా ప్రారంభించావా, నియోజకవర్గంలో రైతులు ప్రజలు వలసల పోతున్నారు దాని గురించి ఏమన్నా అసెంబ్లీలో మాట్లాడినావా ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి నీవు నియోజక వర్గానికి చేసిందేమీ లేదు బాల నాగిరెడ్డి అభివృద్ధి చేయలేక తెలుగుదేశం పార్టీ జెండాలు పీకి వేయించడం, దౌర్జన్యాలు చేయించడం, పొలాలు, స్థలాలు ఆక్రమించుకోవడం , అక్రమ మద్యం అక్రమ ఇసుక అమ్ముకోవడం తప్ప నీ నుంచి నియోజకవర్గానికి ఏమి ప్రయోజనం లేదు నీకు దమ్ముంటే అభివృద్ధి చేయి కానీ దౌర్జన్యాలు అక్రమాలు చేస్తే సహించను అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు మా తెలుగుదేశం పార్టీ జెండాలు జోలికి గాని, మా నాయకులు కార్యకర్తలు జోలికి గాని వస్తే సహించను బాలనాగిరెడ్డి అని సవాలు విసిరారు నీవు చేస్తున్నవ అన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో నీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడు, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బూదురు మల్లికార్జున రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పాలనా వైఫల్యాలను వివరిస్తున్న ఇంటూరి



- అరాచక ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి..టీడీపీ అండగా ఉంటుంది

**కందుకూరు (చైతన్యరథం):** జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలు వివరించడంతోపాటు, టీడీపీ కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం... టీడీపీ మినీ మేనిఫెస్టో పథకాలను తెలియజేస్తూ ష్యూరిటీ బాండ్లను ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్, పోతురాజుమిట్ట ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, ఇతర నాయకులు. ఉదయం 6 గంటల నుంచే 15 వ వార్డులో తిరుగుతూ, ముస్లిం కుటుంబాలను ఆప్యాయంగా పలకరిస్తూ, నాగేశ్వరరావు సమస్యలు తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, వైసీపీ నేతల ఆర్భాట ప్రచారం తప్ప ఈ ప్రభుత్వానికి తమ పట్ల చిత్తశుద్ధి లేదని పలువురు ముస్లిం సోదర సోదరీమణులు నాగేశ్వరరావుతో చెప్పారు. ప్రభుత్వ అరాచకాలపై గట్టిగా ప్రశ్నించాలని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. ముస్లిం మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాలపై తాము చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని నాగేశ్వరరావు కోరారు. రాబోయే ఎన్నికల్లో పార్టీకి మద్దతు పలకాలని సూచించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, బాషా, హషిం, రసూల్, గౌస్ బాషా, రియాజ్, అమిరుల్లా బాబు, షఫీ, నయూమ్, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, లింగాబత్తిన మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నరసరావుపేట టీడీపీ డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

- అధినేతకు బెయిల్ రావడంపై సంతోషం వ్యక్తం



**పల్నాడు (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు సిల్క్ డెవలప్మమెంట్ కేసులో బెయిల్ రావడాన్ని హర్షిస్తూ నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని టీడీపీ శ్రేణులు తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు కడియాల రమేష్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నరసింహారావు, గురవయ్య,శంకర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, మంజుల ఆంజనేయులు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులో హైకోర్టు తీర్పుపై హర్షం - లుక్కా



**విజయవాడ (చైతన్యరథం):** జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి సాక్షాలు లేకుండా కక్షపూరితంగా, అక్రమంగా చంద్రబాబుని స్కిల్ కేసులో, మిగిలిన కేసులు ఇరికించి, అరెస్టు చేసి, అక్రమంగా జైల్లో నిర్బంధించారు. కానీ 52 రోజులు తర్వాత హైకోర్టు వారు చంద్రబాబు ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని నాలుగు వారాలపాటు మధ్యంతరం బెయిల్ మంజూరు చేయటం జరిగిందని, కానీ ఇప్పుడు హైకోర్టు వారు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం, హైకోర్టు తీర్పు పై హర్షం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకొని ఆర్థిక నేరగాడిగా ముద్ర వేయించు కున్నాడు. ఆర్థిక నేరగాడు ముఖ్యమంత్రి అయితే రాజ్యాంగంలో ఉన్న వ్యవస్థలని భ్రష్టు పట్టిపోవ టానికి ఉదాహరణ అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు అన్నారు. చంద్రబాబు పై అవినీతి మరక అంటించడానికి జగన్ రెడ్డి వేసిన కక్ష పూరిత చర్యలు రాష్ట్ర ప్రజలే కాకుండా దేశం మొత్తం చూసిందన్నారు. జగన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేసి,అధికారులతో తప్పుల మీద తప్పులు చేయించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి మూడు నెలలు అవుతున్నప్పటికీ, ఇప్పటి వరకు సిఐడి వారు ఒక రూపాయి అవినీతి జరిగినట్టు సాక్షం కోర్టు వారికి చూపించలేక పోయారు అన్నారు. అందుకే కోర్టు వారు చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్ కాబడిందని, దేశ అత్యున్నత న్యాయస్థానంలో కూడా కేసులన్నీ క్వాష్ అవుతాయన్న నమ్మకం ఉందని, చంద్రబాబుకి న్యాయం జరిగే విధంగా తీర్పు వస్తుందని, చంద్రబాబు మరల ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం రాష్ట్ర పర్యటనలు చేస్తారని భావిస్తున్నామన్నారు. జగన్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన తప్పులకు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# రైతు భరోసా పెద్ద జగన్మాయ.... రబీ పంటకు నీరు జగన్మాయ

- రైతు భరోసా 80 శాతం రైతులకు అందలేదు
- గోదావరి డెల్టాకు సాగునీరు అందించాలి
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** రాజమహేంద్రవరం కలెక్టర్ కార్యాలయంలో రైతు భరోసా సొమ్ము రైతులకు పూర్తి స్థాయిలో జమ చేయాలని, రబీ – 2023కి పూర్తి స్థాయిలో గోదావరి నీరు అందివ్వాలని కోరుతూ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బొడ్డు వెంకట రమణ చౌదరి, అనపర్తి, రాజానగరం తెలుగు రైతు కమిటీ సభ్యులు, నాయకులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... .జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా క్రింద రైతులకు రూ. 2 వేలు ప్రతి రైతుకు ఇస్తామని ఈ నెల 7వ తేదిన బటన్ నొక్కారు కానీ, 20వ తేది వచ్చిన 80 శాతం రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ కాలేదన్నారు. మిగిలిన 20 శాతం కూడా జమ అయ్యాయో లేదో తెలియడం లేదన్నారు. ఈ నెల 15వ తేదిన పి.ఎం కిసాన్ యోజన పథకం క్రింద రూ. 2వేలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింద న్నారు. పి.ఎం. కిసాన్ యోజన డబ్బులు అందరికి వచ్చాయని.. జగన్ ఇస్తానన్న రూ.2 వేలు మాత్రం ఇంత వరకు రాలేదన్నారు. నాడు అధికారంలోకి రావడం కోసం రైతు భరోసా కింద రూ. 12,500 ఇస్తామని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.7,500 మాత్రమే రెండు దఫాలుగా ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షలు మంది రైతులు ఉన్నారని, ప్రతి ఏడాది మే నెలలో రూ.12,500 జమ చేస్తామని ఒక స్పష్టమైన హామీ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. . అటువంటిది ఈవేళ 12,500/- రూపాయలు చొప్పున వేస్తే ఇప్పటికి ఐదు సంవత్సరాలకు 43 వేలు 750 కోట్లు రూపాయలు రైతులకు జమ చేయాల్సి ఉండగా... కానీ రెండు విడతలలో 7,500/- రూపాయలు చొప్పున ఏడాదికి రూ. 4 వేల కోట్లు మాత్రమే చెల్లిస్తారని, అంటే రూ. 20 వేలకోట్లు చెల్లించాలన్నారు. దీంతో పాటు ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ, పావలా వడ్డీ వంటి పథకాలు అటకెక్కాయిన్నారు. నేడు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కరువు విళయతాండవం చేస్తుంటే... జగన్ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు దగా కేంద్రాలుగా మారిపోయాయ న్నారు. గోదావరి నుంచి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గోదావరి డెల్టా అంటే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకి సంబందించి 8,96,507 ఎకరాలు నీరు అందించాల్సిన బాధ్యత యిరిగేషన్ అధికారులపైన ఉంది. దానికి దాదాపుగా 91 టీఎంసిల నీరు అవసరం ఉంది. వీళ్ళ దగ్గర ఈడ్చి తన్నితే 70 టీఎంసిల నీరు కూడా లేదు.అది కూడా వీళ్ళు కాకుల లెక్కలు చెబుతున్నారు. సెల్ఫ్ యిల్డ్ క్రింద 15 టీఎంసిలు, సీలేరు 40 టీఎంసి లు తీసుకుంటాం అంటారు, పోలవరం నుంచి స్టోరేజ్ 15 టీఎంసిలు అంటారు. అసలు పోలవరంలో స్టోరేజ్ ఉండే పరిస్థితి ఎక్కడ ఉంది. అదే సీలేరు పవర్ జనరేషన్ తగ్గిపోయిన పరిస్థితి అటువంటి పరిస్థితిలో 40 టీఎంసిలు ఉండే పరిస్థితి లేదు. ఆ విధంగా చుస్తే 70 టీఎంసి లు ఉంటే ఇంకా 20 టీఎంసి ల కొరత ఉంది. ఇది ఎక్కడ నుంచి మీట్ అవుతారు, ఏ విధంగా మీట్ అవుతారు.? అని నల్లిమిల్లి ప్రశ్నించారు.

రాజానగరం టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రైతులకు రైతు భరోసా సొమ్ము జమ చేయాలి. అదే విధంగా రబీకి సాగునీరు ఏవిధంగా ఇస్తారు? అనేది దానిపై ఒక నిర్ధిష్టమైన ప్రణాళిక ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వర రావు,తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గంగాధర్ చౌదరి,తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు బాబురావు నాయుడు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల లక్ష్య సాధన కోసం సమైక్యంగా పనిచేయాలి



- 24 నుంచి ప్రారంభం కాబోతున్న లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి
- శ్రేణులకు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పిలుపు

**రాజోలు (చైతన్యరథం):** చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల లక్ష్యసాధన కోసం ఉభయ పార్టీలు సమైక్యంగా పనిచేయాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపు ఇంటి వద్ద జరిగిన తెలుగుదేశం జనసేన పార్టీల మండల అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాన్ లు వైసీపీ ప్రభుత్వం చేతిలో సర్వనాశనం అయిపోయిన రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టి రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, వ్యాపారస్తుల, కార్మికుల జీవితాలలో వెలుగులు నింపి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించటానికి ఉభయ పార్టీలు కలిసి పనిచేసే నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో కూడా వారి బాటలోనే కలసి కట్టుగా పనిచేసి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని గొల్లపల్లి అన్నారు. నవంబర్ 24న రాజోలు నియోజకవర్గం, పొదలాడ గ్రామం, శుభం గ్రాండ్ నుండి ప్రారంభం కాబోతున్న లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ను విజయవంతం చెయ్యాల్సిందిగా తెలుగుదేశం, జనసేన శ్రేణులను గొల్లపల్లి కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త గుండుబోగుల పెద్దకాపు, అడబాల యుగంధర్, మల్లిపూడి సత్తిబాబు, ముప్పర్తి నాని, గుబ్బల ఫణికుమార్, గుబ్బల శ్రీనివాస్, సూరిశెట్టి శ్రీనివాస్, జాలేం శ్రీనివాస రాజ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడానికే అన్నా క్యాంటీన్

- టీడీపీ జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ అన్నా క్యాంటీలు తెరిపిస్తాం :
- జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ (చైతన్యరథం):** ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగాపేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రేపు రాబోయే టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ మళ్ళీ తెరిపిస్తామని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారక మందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం రాజపూడి గ్రామానికి చెందిన కీర్తిశేషులు బురపు ప్రసాద్, కుమారుడు బురపు సంజయ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన భోజనాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, కిర్లంపూడి మండల టిడిపి యువనేత జంపన రవి వర్మ, గల్లా శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి ఎం డి కాజా, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి తుమ్మల కిషోర్, శెట్టి బలిజి నాయకులు వానశెట్టి శ్రీను, టౌన్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రేమ స్వరూప్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు ఆట మొదలయ్యింది

- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు / హైదరాబాద్ (చైత్యరథం):** ఇక నుంచి వైసీపీ నాయకులకు ఆట మొదలైందని.. చంద్రబాబు ఒకసారి జనం మధ్యలోకి వస్తే వారి పతనం ప్రారంభమవుతుందని కోవెలమూడి రవీంద్ర అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని చంద్రబాబు నాయుడు నివాసం వద్ద కోవెల మూడి రవీంద్ర, నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ తో కలిసి బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కోవెల మూడి రవీంద్ర మాట్లాడుతూ... ఇన్ని రోజులు చంద్రబాబుపై ఇష్టానుసారం మాట్లాడిన వారు ఇక నుంచి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు ప్రతి ఇంట చంద్రబాబు కోసం ఆవేదన చెందినవారు ఉన్నారని.. ఆయన బయటికి రావడంతో ఇప్పుడు ప్రతి



ఒక్కరు పండుగ చేసుకుంటున్నారన్నారు. ఒక వ్యక్తి ప్రజల గుండెల్లో ఈ స్థాయిలో జరగని ముద్ర వేసుకోవడం చాలా అరుదు అని కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఇకనుంచి మరింత ఉత్తేజంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. టిడిపి అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర కార్యాలయం వద్ద తెలుగు మహిళలు మరియు పార్టీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి జ్యోతి, ఉప్పుటూరి పేరయ్య, అబ్దుల్ రహీం, శివ జ్యోతి, కురంగి శ్రీనివాస్, కొణికి వినోద్, ప్రమీల,నాగూర్, అస్మా, చంద్రగిరి బాబు,నవమి,కరిమున్నిసా, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయంపై న్యాయం ఎప్పటికైనా గెలిచి తీరుంది

- నీతికి, నిజాయితీకి ప్రతిరూపం చంద్రబాబు : మేడా రామకృష్ణ



**అమరావతి (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు సిల్క్ డెవలప్మెంట్ కేసులో సాధారణ బెయిల్ లభించడం ఎంతో సంతోషంగా ఉందని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు న్యాయ స్థానాల్లో నిలబడనే విషయం మరోసారి స్పష్టమైందన్నారు. న్యాయస్థానా లపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరా టం చేయడం జరిగిందని, నాలుగు రోజులు ఆలస్యం అయినప్పటికీ అంతిమం గా నిజమే గెలిచిందన్నారు. ప్రభుత్వం ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేసినప్పటికి న్యాయం స్థానం తీర్పుతో అవి ఫలించ లేదన్నారు. అధికారపక్షం తన అధికార బలంతో లేనిది ఉన్నట్లుగా సృష్టించి తప్పుడు కేసులతో 53 రోజులకు పైబడి చంద్రబాబును జైల్లో ఉంచిందన్నారు. వైసీపీ నియంతపరిపాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

## ప్రభుత్వ కుట్ర తీర్పుతో బహిర్గతం : కాలువ వెల్లడి




**రాయదుర్గం (చైతన్యరథం):** తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడి బెయిల్ పిటిషనుపై సోమవారం వెలువడిన హైకోర్టు తీర్పు ప్రజాకాంక్షను ప్రతిఫలించిందని ఆపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషను కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్న సిఐడి అభియోగాలకు ఎక్కడా కనీస సాక్షాధారాలు లేవని న్యాయమూర్తి వ్యాఖ్యానించడం దర్యాప్తులో ప్రభుత్వ డొల్లతనాన్ని చాటుతుందన్నారు. సుమారు రూ.370కోట్లు షెల్ కంపెనీలకు వెళ్ళాయనడానికి, వాటినుంచి చంద్రబాబు, లేదా ఆయన పార్టీ ఖాతాలకు నిధులు మళ్ళించారనడానికి ప్రాసిక్యూషన్ ఎలాంటి సాక్ష్యాలు సమర్పించలేదని కోర్టు చెప్పిందన్నారు. నిధులు చేతులు మారినట్లు ఇన్-కమ్ ట్యాక్స్ నోటీసుల్లో తేలిందని సలహాదారు సజ్జల లాంటివారు చేస్తున్న ఆరోపణలు కూడా నిరాధారమైనవని ఈ తీర్పుతో అర్థమైందన్నారు.

ప్రాథమిక ఆధారాలు లేకుండా అత్యంత దుర్మార్గంగా జగన్ సర్కారు చంద్రబాబును అరెస్టు చేసిందన్న తమ వాదనలు ఈరోజు నిజాలయ్యాయన్నారు. నిధులు విడుదల చేయమనడం సీఎం హెూదాలో చంద్రబాబు అవినీతి చేసినట్లు కాదని న్యాయస్థానం తన తీర్పులో స్పష్టం చేసిందన్నారు. దీన్నిబట్టి కేవలం రాజకీయ కక్షతో ప్రభుత్వం తమ నాయకుడిని వేధిస్తోందన్న సత్యం బహిర్గతమైందన్నారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఎ సెక్షను వర్తిస్తుందని సుప్రీంకోర్టు కూడా త్వరలో ఉత్తర్వులు వెలువరిస్తే కడిగిన ముత్యంలా ఆయన మనముందుంటారని చెప్పారు. ఏతప్పు చేయని ప్రజానాయకుడు చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపిన జగన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకుంటారని కాలవ హెచ్చరించారు.

## స్కిల్ కేసు రాజకీయ ప్రేరేపితం,
# జగన్ కుట్ర అని తేలిపోయింది

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం పెట్టిన నైపుణ్యాభివృద్ధి కేసు వందకు వంద శాతం రాజకీయ ప్రేరేపితం, జగన్ కుట్ర అని తేటతెల్లమైందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చంద్రబాబుకి బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పులో పేర్కొన్న అంశాలే చంద్రబాబు ఏ తప్పు చేయలేదనడానికి, జగన్ ప్రభుత్వ కుట్రలు, సీఐడీ అత్యుత్సాహానికి నిదర్శమని ప్రత్తిపాటి అన్నారు. మూడు దఫాలుగా సీఎంగా చేసిన వ్యక్తిని, ప్రధాన ప్రతిపక్ష నేతను కనీసం ఆధారాల్లేకుండా ఇన్ని రోజులుగా వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇంతకాలంగా మేం చెబుతునే ఉన్నాం చంద్రబాబు ఏ తప్పు చేయలేదని, ఇప్పుడు న్యాయస్థానం ఆదేశాలే నిజం ఏమిటో ప్రజలకు తెలిశాయని చెప్పారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

అడ్డగోలుగా అభాండాలు వేసిన సీఐడీ అధికారులు సెప్టెంబర్ 9న అర్ధరాత్రి నుంచి హడావుడి చేసి ఆయన్ను అరెస్టు చేశారని దుయ్యబట్టారు. కనీసం మర్యాదలు పాటించకుండా శారీరకంగా, మానసికంగా వేధించారు. వందల కోట్లు చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారని, ఆ నగదును తర్వాత వ్యక్తిగత ఖాతాలకు తీసుకుని దోచుకున్నారని అన్నారు. అదే విషయంపై సీఐడీ, ఏఏజీ ప్రెస్‌మీట్లు పెట్టి మరీ చెప్పి చంద్రబాబు పరువు ప్రతిష్ఠలపై బురదజల్లాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరా కోర్టుకి ఇచ్చిన అఫిడవిట్, సమర్పించిన ఆధారాల్లో ఎక్కడా కూడా చంద్రబాబు గానీ, తెలుగుదేశం పార్టీ ఖాతాకు గానీ రూపాయి కూడా మళ్లినట్లు సీఐడీ ఆధారాలు చూపలేక పోయిందన్నారు. మరి చంద్రబాబు తప్పు చేశారని ఎలా చెబుతారు? జగన్ చెప్పినట్లల్లా ఆడుతూ ఇలా దొంగకేసుల పెడితే సీఐడీ తల మరింత గట్టిగా బొప్పి కట్టడం ఖాయమని అన్నారు. హైకోర్టు తీర్పులో పేర్కొన్న అంశాల ప్రకారమే స్కిల్ కేసులో పసలేదని స్పష్టంగా తేలిపోయింది. త్వరలోనే ఈ కేసు నుంచి పూర్తిస్థాయిలో కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటపడతారు. జగన్ ప్రభుత్వం పెట్టిన మిగిలిన అక్రమ కేసులన్నీ కూడా రాజకీయ ప్రేరేపితం, దురుద్దేశంతో పెడుతున్నవే. మధ్యంతర బెయిల్‌కు సంబంధించి హైకోర్టు విధించిన షరతులు ఈ నెల 28తో తొలగిపోతాయని.. 29నుంచి జగన్ ప్రభుత్వానికి అసలైన పండగ ఉంటుందన్నారు.

## రోడ్లు బాగాలేక ఊరు వదిలి వలసలు పోతున్న రాచర్లపాలెం గ్రామస్తులు

- జగన్ పాలనలో రోడ్లు రావని నిరాశతో గ్రామం వదిలి పారిపోతున్న ప్రజలు
- ప్రజల జీవితాలను చిత్తు చేస్తున్న జగన్ పాలన రాష్ట్రానికి అవసరమా?
- ఎమ్మెల్యే కైలే అనిల్ దుర్మార్గాలతో ప్రజలు ఊళ్లు వదిలి వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది



**పామర్రు (చైతన్యరథం):** రాష్ట్రానికి జగన్ రెడ్డి, నియోజకవర్గానికి కైలే అనిల్ కుమార్ శని గ్రహాల్లా తయారయ్యారని టీడీపీ పామర్రు ఇంచార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు మొవ్వ మండలం పద్దరాయుడుతోట శివారు రాచర్లపాలెం, కోళ్లపాలెం గ్రామంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం చేపట్టారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహాశక్తి పథకాలు, అన్నదాత సుఖీభవ, యువగళం నిధి, ఇంటింటికీ మంచినీరు, బీసీ రక్షణ చట్టం గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు పేదల కోసం, పేదల కడుపు నింపడం కోసం చంద్రబాబు తెచ్చిన అన్న క్యాంటీన్లు, పండుగలకు కానుకలు, పెళ్లి కానుకలు వంటి పథకాలను రద్దు చేసిన జగన్ రెడ్డి పేదల మనీషా అని ప్రశ్నించారు. పేదవాడు బాగుండాలన్నా, కడుపు నిండా అన్నం తినాలన్నా చంద్రబాబు అధికారంలోకి రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పొరుగు రాష్ట్రాలు ఏపీలోని పాలన, అభివృద్ధి వినాశనం గురించి హేళన చేస్తుంటే జగన్ రెడ్డికి సిగ్గుగా అనిపించడం లేదా? విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచి పేదలని దోచుకుంటున్న జగన్ ఇంకా పేదల మనిషి అని చెప్పుకునే అర్హత ఉందా అన్నారు. జగన్ రెడ్డిని గద్దె దించి రాష్ట్రం నుండి తరిమి కొట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. జగన్ రెడ్డి చేతకాని పాలనలో ప్రజల జీవితాలు బుగ్గి అవుతున్నాయి అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉండి ఏం ప్రయోజనం. దిక్కుమాలిన పాలనలో ప్రజల బతుకులు భద్రత కూడా లేకుండా పోయింది అని కుమార్ రాజా మండిపడ్డారు.

## ఇది ప్రజాస్వామ్య విజయం

**- అధినేతకు పూర్తిస్థాయి బెయిల్ రావడంపై మన్నవ సుబ్బారావు ఆధ్వర్యంలో సంబరాలు**



**గుంటూరు (చైతన్యరథం):** చంద్రబాబుకు బెయిల్ రావడం ప్రజాస్వామ్య విజయమని గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడాన్ని పురస్కరించుకుని గుంటూరు బృందావన్ గార్డెన్స్ లో స్వీట్లు పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ... సంబంధంలేని ప్రతిదానికి చంద్రబాబునాయుడును బాధ్యుడుని చేయలేరని హైకోర్టు స్పష్టం చేసింది. ఇన్నిరోజులు గడుస్తున్నా స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడా చూపలేకపోయారు. జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఓటమి భయంతోనే చంద్రబాబుపై వరుసగా అక్రమ కేసులు నమోదుచేస్తున్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని జగన్ రెడ్డి ఇప్పటికైనా తెలుసుకోవాలి. జగన్ రెడ్డి నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇకపై మీ ఆటలు సాగబోవని మన్నవ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నె అజయ్ కుమార్, నాతాని వెంకటేశ్వరరావు, చెన్నుపాటి మోహన్ రావు, నల్లపనేని అమర్ నాథ్ బాబు, ఇరిగినేని బ్రహ్మయ్య, జంపని అప్పారావు, కుర్రా శంకర్రావు, ఉన్నవ శ్రీనివాసరావు, పెంట్యాల సత్యనారాయణ, ఆలోకం అమరలింగ స్వామి, నార్నే లింగయ్య, పంగా కాశీ విశ్వనాథ్, గోగినేని రామారావు, కాంద్రు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది..

- 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యం
- కోర్టు తీర్పుతోనైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి
- మాజీమంత్రి నెట్టెం రఘురామ్




**విజయవాడ (చైతన్యరథం):** ఆలస్యమైన సత్యం గెలవడం చాలా సంతోషదాయకమని ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందనే సూక్తి చంద్రబాబుకు కేసులో అక్షర సత్యమైందని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ పేర్కొన్నారు. సిల్క్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు సాధారన బెయిల్ రావడం సంతోషంగా ఉందన్నారు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాటం చేశామన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని... జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు. సంబంధం లేని ప్రతిదానికీ చంద్రబాబును బాధ్యుడిని చేయాలని ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించిందిన్నారు. ఈ కేసులో చంద్రబాబు పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడా లేవని కోర్టు తన తీర్పులో స్పష్టంగా పేర్కొందని, ఇన్ని రోజులు గడిచినా ఒక్క ఆధారం కూడా సీఐడీ కోర్టుకు ఇవ్వలేకపోయిందన్నారు. తప్పుడు కేసులు పెట్టడం ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేయడం, దాడులకు పాల్పడటం వైసీపీ ప్రభుత్వంలో సర్వసాధారణమై_య్యాయన్నారు. వైసీపీ అరాచక పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. త్వరలోనే సుప్రీంకోర్టులో సైతం క్యాష్ ఫిటిషన్ పై తీర్పు అనుకూలంగా వస్తుందన్నారు.

## న్యాయం ముందు జగన్ రెడ్డి కుట్రలు ఫలించలేదు

**- చంద్రబాబుకు బెయిల్ రావడంపై వర్మ ఆధ్వర్యంలో సంబరాలు**



**పిఠాపురం (చైతన్యరథం):** స్కిల్ డెవలప్మెమెంట్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు హైకోర్టులో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడాన్ని హర్షిస్తూ పిఠాపురం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. అనంతరం వర్మ మాట్లాడుతూ... న్యాయం ముందు జగన్ రెడ్డి కట్రలు ఫలించలేదని, చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి 50 రోజులకు పైగా వైసీపీ ప్రభుత్వం కక్ష తీర్చుకుందన్నారు. న్యాయం కొంచెం ఆలస్యమైన న్యాయం ఖచ్చితంగా గెలిచి తీరుతుందన్నారు. ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చిరని అన్నారు. ఈ నెల 24 నుంచి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పున: ప్రారంభం కాబోతుందని, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం గెలిచింది - అహంకార ప్రభుత్వ తీరుకు ఇది ఒక చెంప పెట్టు

**- మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్**



**గూడూరు (చైతన్యరథం):** స్కిల్ డెవలప్మెంట్ లో ఆక్రమణలు జరిగాయని ఈ ప్రభుత్వం కేసు పెట్టి మా నాయకుడు చంద్రబాబు నాయుడుని రిమాండ్‌కి పంపింది. స్కిల్ డెవలప్మెంట్ లో ఎటువంటి అవినీతి జరగలేదని చెపుతున్న కేవలం మా నాయకునికి వస్తున్న ఆదరణ చూసి ప్రభుత్వం ఇలా కక్ష పూరితంగా కేసు పెట్టింది. ఈ రోజుకి కూడా ఈ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి జరిగిందని తేల్చలేక పోయింది. హైకోర్ట్ మా నాయకుడికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అక్రమ కేసు పెట్టిన ఈ ప్రభుత్వానికి ఇదొక చెంప పెట్టు. ఇకనైనా ఈ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఇటువంటి రాజకీయ కక్షలు మానుకోవాలి. ఈ నెల 29 నుండి ప్రజాక్షేత్రం లోకి,యువనాయకుడు 24 నుండి పాదయాత్ర తో ప్రజలలోకి వస్తున్నారు. రేపు టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ రాక్షస పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించి సుపరిపాలన అందించాలని కోరుకుంటున్నానన్నారు.

# విదేశాలకు ఎన్టీఆర్ స్మారక నాణెం

**- తానా ద్వారా పంపిణీకి సిద్ధం చేస్తున్న మింట్ అధికారులు**

**- ప్రపంచంలోని తెలుగువారికి అందుబాటులో ఉంచాలన్నదే మా సంకల్పం : టిడి జనార్థన్**

**హైదరాబాద్ (చైతన్యరథం):** భారత ప్రభుత్వం ఎన్టీఆర్ శతజయంతని పురస్కరించుకుని విడుదల చేసిన ఎన్టీఆర్ స్మారక నాణెనాన్ని ప్రపంచలోని తెలుగు వారందరికి సులభంగా అందుబాటులో తీసుకొచ్చేందుకు తానా ఆధ్వర్యంలో ఆర్ బి.ఐ మింట్ అధికారులతో ఒక అవగాహన ఒప్పందం చేసుకున్నామని ఎన్టీఆర్ సావనీర్ కమిటీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నేత టి.డి జనార్థన్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్‌తో కలిసి ఆర్‌బి.ఐ మిట్ అధికారులను టిడి జనార్థన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మింట్ సీజీఎం వి.ననరసింహ నాయుడు, జాయింట్ డ్కెరెక్టర్ గుండపునీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్టీఆర్ స్మారక నాణెం ఇప్పటికే 25వేలకు పైగా అమ్ముడయ్యాయని, ఇకపై మన అమెరికాతో సహా పలు దేశాల్లో తానా ఆధ్వర్యంలో ఈ నాణెలు అందుబాటులో ఉంచుతున్నామని టిడి జనార్థన్ తెలిపారు. విదేశాల్లో ఉన్న తెలుగువారు సైతం ఎన్టీఆర్ స్మారక నాణెన్ని పొందెందుకు ఇప్పటికే అనేక వినతులు పంపిస్తున్నారని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు ... ఒక శక్తి : తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్**

అమెరికాలోని వివిధ నగరాలలో ఉన్న తెలుగువారు ఎన్టీఆర్ స్మారక నాణెం కావాలని కోరుతున్నారని, వారందరికీ నాణెం సులభంగా లభించడానికి మింట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరంలోనే దేశ, విదేశాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్ తెలిపారు. ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని క శక్తి అని... తెలుగువారి ఖ్యాతి ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.



**వెబ్ సైట్ ద్వారా బుక్ చేసుకుంటే నేరుగా ఇంటే పంపిస్తాం : మింట్ అధికారి సీజీఎం నరసింహనాయుడు**

ఎన్టీఆర్ స్మారక నాణెనికి ప్రజల నుంచి అనుహ్యామైన స్పందన లభిస్తోందని, అందరికీ అందుబాటులోకి తీసుకురావడం కోసం indiagovtmint.in వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా బుక్ చేసుకున్న వారికి నేరుగా నాణాన్ని ఇంటికే పంపిస్తామన్నారు.

**తానా సహకారంతో విదేశాలకు పంపిణీ : మింట్ జాయింట్ డ్కెరెక్టర్ గుండపునేడు శ్రీనివాస్**

ఎన్టీఆర్ స్మారక నాణెనికి వచ్చిన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని తానా వారి సహకారంతో విదేశాలలో ఉంటున్న తెలుగువారికి కూడా నాణెన్ని అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

**ఎన్టీఆర్ ప్రజల హృదాయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు : రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పెంటపాటి పుల్లారావు**

ఎన్.టి రామారావు స్మృతులు నిత్యనూతనమని ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. దేశ సామాజిక, రాజకీయ రంగాలపై ఆయన చూపిన ప్రభావం ఎనలేనిదని అందువల్లనే ఎన్టీఆర్ స్మారక నాణెలకు అంతటి డిమాండ్ ఏర్పడిందన్నారు.

**ఎన్టీఆర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : టీడీపీ అండమాన్ నికోబార్ అధ్యక్షులు మాధవనాయుడు**

ఎన్టీఆర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లటానికి కృషి చేస్తున్న టి.డి.జనార్ధన్ అభినందనీయమని, శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్టీఆర్ స్మారక నాణానికి పెద్దఎత్తున ఆదారణ లభించడం ఇప్పటికి ఎన్టీఆర్ ఖ్యాతి ప్రజల్లో ఏమాత్రం తగ్గలేదని అని చెప్పడానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ సెంటినరీ కమిటీ సభ్యులు దొప్పలపూడి రామ్మోహన్‌రావు, మధుసూదన్‌రాజు, భగీరథ, విక్రమ్‌పూల, మండవ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం హర్షణీయం

**- సత్యం గెలిచింది.. అసత్యంపై యుద్ధం ప్రారంభమైనది**

**- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**



**విజయవాడ (చైతన్యరథం):** చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం హర్షణీయం అని న్యాయస్థానాల్లో తప్పుడు కేసులు నిలబడవని టిడిపి సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో రాష్ట్ర గౌరవ హై కోర్టు రెగ్యులర్ బెయిలు మంజూరు చేసిన నేపథ్యంలో దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగుసంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడు దల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ నారా చంద్ర బాబు నాయుడుని ఆదారులేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో 53 రోజులు జైల్లో ఉంచటం చాలా దురదృష్టకరమని, తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు పక్క రాష్ట్రాలు, భారతదేశ, వివిధ దేశాలలో ఉన్న తెలుగు వారందరూ కూడా వారి యొక్క సంఘీభావాన్ని తెలియ జేస్తూ స్వచ్ఛందంగా ఆందోళనలు నిరసనలు తెలియజేయడం గొప్ప విషయమన్నారు.

## జగన్ రెడ్డి సినిమా అయిపోయింది

**- మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల సంబరాలు**

**గుంటూరు (చైతన్యరథం):** జగన్‌రెడ్డి సినిమా అయిపోయిందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రజుల ఇంటికి పంపించడం ఖాయమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత మొహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. స్కిల్ డవలెప్మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం హర్షణీయమన్నారు. బెయిల్ రావడాన్ని హర్షిస్తూ గుంటూరులో మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో బాణసంచా, డప్పులతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... నాలుగు రోజులు ఆలస్యం అయినప్పటికీ నిజమే గెలుస్తుందని, అనడానికి నిలువెత్తు సాక్ష్యం ఈరోజు చంద్రబాబునాయుడుకి బెయిల్ రావడమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సినిమా ఇక అయిపోయిందని, ఎన్నో విశ్వ ప్రయత్నాలు చేసి అబద్దాలను నిజాలు చేయాలని ప్రయత్నించినప్పటికీ న్యాయం నిజం వైపే నిలిచిందిన్నారు. అధికారపక్షం దుహంకారం, అధికారబలంతో



లేనిది ఉన్నట్టుగా సృష్టించి ఏదోక కేసులో ఇబ్బందులకు గురి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చంద్రబాబుపై కేసును కొట్టివేసినవి అభియోగాలేనని ఎటువంటి ఆధారాలు నిరూపించబడలేదన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రభుత్వ కుట్ర ఎంటో ప్రజలకు తెలిసిందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేనపార్టీ రాబోయే రోజుల్లో సమైక్యంగా ప్రభుత్వన్ని ఏర్పాటు చేయబోతుందని నసీర్ తెలిపారు.

## తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడవు

**- చంద్రబాబుకు సాధారణ బెయిల్ లభించడం హర్షణీయం : జీవి ఆంజనేయులు**

**వినుకొండ (చైతన్యరథం):** తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు ఎప్పటికి నిలబడలేవని, ఈ విషయం చంద్రబాబునాయుడు బెయిల్ రావడంతో మరోసారి స్పష్టమైందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. సిల్క్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు సాధారణ బెయిల్ రావడం హర్షణీయమన్నారు. తెలుగువారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని అటువంటి వ్యక్తిని అక్రమ కేసులతో



ఇబ్బందులకు గురిచేయడం దారుణమన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడలేవన్న వాస్తవం జగన్ రెడ్డి ప్రభుత్వం తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందన్న వాస్తవం తెలుసుకోవాలని, చంద్రబాబునాయుడు పై అవినీతి బురద వేయటం వైసిపి తరంకాదన్నారు. నిజాయితీకి నిలువటద్దమైన చంద్రబాబుని అక్రమ కేసులు బనాయించి 53 రోజుల పాటు అన్యాయంగా జైల్లో నిర్భంధించడం దుర్మార్గమన్నారు. సైకో జగన్ రెడ్డి నియంత పాలనను రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మరికొద్ది రోజుల్లోనే చంద్రబాబు పులిలా త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి రావడం ఖాయమని, 2024 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం తథ్యమన్నారు.

## చంద్రబాబు నాయుడు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసినందుకు టీడీపీ శ్రేణుల్లో సంబరాలు



**ఒంగోలు (చైతన్యరథం):** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గౌరవ హైకోర్టు వారు స్కిల్ కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా దామచర్ల జనార్దన్ ఆదేశాలమేరకు ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. బాబు చిత్రపటానికి టీడీపీ నాయకులు పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తలు పాలొన్నారు.

# తప్పుడు కేసులు తలరాతలు మార్చలేవు

- స్కిల్ డవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- హర్షం వ్యక్తం చేసిన టీడీపీ జాతీయనేత నల్లారి.!
- ఇక సమరమే...

**అన్నమయ్య (చైతన్యరథం):** పీలేరు స్కిల్ డవలప్మెంట్ ప్రాజెక్ట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు పూర్తి స్థాయిలో బెయిల్ మంజూరు చేసినట్లు హైకోర్టు తెలిపిందని టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హర్షంవ్యక్తం చేశారు. ఆయన కలికిరి మండలంలోని చెరువు ముందర పల్లిలో బాబుషూరిటీ-భవిషత్తు గ్యారెంటీకా ర్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ఇప్పటికే మెడికల్ గ్రౌండ్స్ పై నాలుగు వారాల మధ్యంతర బెయిల్ పై ఉన్నారని ఇప్పుడు పూర్తి స్తాయిలో బెయిల్ షరతులు లేనట్లు తెలిపారు. స్కిల్ ప్రాజెక్ట్ స్కామ్ అంటూ నమోదు చేసిన కేసులో చంద్రబాబు ఏ 37గా చేర్చారని ఈకేసులో అరెస్ట్ అయిన వారు నెలరోజుల్లోనే బెయిల్ తెచ్చుకున్నారన్నారని వారిపైకూడా ఎలాంటి సాక్షాధారాలు సిఐడి చూపించలేకుండా పోయిందని కానీ ఏ37 నిందితుడిగా చేర్చిన చంద్రబాబును 52రోజులు జైల్లో ఉంచి కనీస ఆధారాలు కూడా చూపలేక పోయారని ఆయన అన్నారు. స్కిల్ కేసుమాత్రమే కాదు సీఐడీ చంద్రబాబుపై పెట్టిన కేసులన్ని చట్ట విరుద్ధమని, సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటీషన్ పూర్తిస్థాయిలో విచారణ కేసుల తీర్పు రావాల్సి ఉందని ఆతీర్పుకూడా చంద్ర బాబుకు అను కూలంగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన కార్య కర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీ నాయకులకు ఇకనుంచి ఆట మొదలవుతుంది



- చంద్రబాబును ఎన్నికలు పూర్తయ్యే వరకు జైల్లో ఉంచాలని చూశారు
- చివరకు న్యాయం గెలిచింది.. చంద్రబాబును అడ్డుకోవడం ఇక మీ వల్ల కాదు
- చంద్రబాబు బెయిల్ నేపథ్యంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- రూరల్ మండలంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న సునీత
- పూర్తిస్థాయి బెయిల్ రావడంపై సంబరాలు, ప్రత్యేక పూజలు

రాప్తాడు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబును ఎన్నికలు పూర్తయ్య వరకు జైలుకే పరిమితం చేయాలన్న వైసీపీ కుట్రలు సాగలేదని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు చంద్రబాబుకు హైకోర్టు పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేట పంచాయతీ రంగారెడ్డి కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అందులో ఉన్న ఆరు పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఏ ఇంట ఎంత లబ్ది జరుగుతుందన్నది లెక్కలతో సహా సునీత వివరించే ప్రయత్నం చేశారు. స్థానికంగా ఉన్న కాలనీవాసులు పలు సమస్యలను పరిటాల సునీత దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య, అంతర్గత రహదారుల నిర్మాణం వంటి వాటి గురించి ఆమెకు వివరించారు. అనంతపురం నగరానికి సమీపంలో ఉన్న కాలనీలు కావడంతో రోజురోజుకు ఇళ్లు, ఇతర వాణిజ్య సముదాయాలు నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని... కానీ అందుకు తగిన విధంగా అభివృద్ధి జరగడం లేదన్నారు. ఎక్కడ సమస్యలు అక్కడే కనిపిస్తున్నాయని వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కాలనీలో ఎలాంటి అభివృద్ధి లేదని కాలనీ వాసులన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి వైసీపీ నాయకులకు రియల్ ఎస్టేట్ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల మీద లేదన్నారు ఎంతసేపు ఎందులో ఆదాయం వస్తుందన్నది మాత్రమే చూస్తుంటారని విమర్శించారు. మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబుకు హైకోర్టు పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు చేయడంపై కాలనీలో పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో కాలనీవాసులు బాణసంచా కాల్చి, కేక్ చేశారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టారు. చంద్రబాబు కనుకూలంగా నినాదాలతో కాలనీలు మారుమ్రోగాయి. 53 రోజులపాటు అక్రమంగా చంద్రబాబును జైలులో ఉంచారని ఈ సందర్భంగా పరిటాల సునీత ధ్వజమెత్తారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా ఆయనపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ తప్పు చేయలేదని ఎవరైనా నేతలు తప్పు చేసిన వెంటనే మందలించే వారని అలాంటి వ్యక్తిని అక్రమ కేసుల్లో ఇరికించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మొదటి నుంచి చంద్రబాబు ఏ తప్పు చేయలేదని చెబుతున్నామని ఇప్పుడు అదే విషయాన్ని కోర్టు కూడా నమ్ముతోందన్నారు. ఇన్ని రోజులు జైలులో ఉంచినా ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారని సునీత అన్నారు.

ఎన్నికల్లో చంద్రబాబును ఎదుర్కొనే ధైర్యం లేక ఆయన్ను జైలుకు పంపారని ఎన్నికలు పూర్తయ్యే వరకు కూడా బయటికి రాకుండా చేయాలని చూశారని విమర్శించారు. కానీ చివరికి న్యాయమే గెలిచిందన్నారు. రేపు సుప్రీంకోర్టులో కూడా తమకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. ఇకనుంచి వైసిపి నాయకులకు కౌంట్ డౌన్ ప్రారంభమైందని ఆయన జనంలోకి వస్తే ఆ స్పందన రేపు మీరే చూస్తారని సునీత అన్నారు.

# చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం



- టీడీపి బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో సంబరాలు

**నెల్లూరు సిటీ (చైతన్యరథం):** టీడీపీ అధినేత చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడంపై నెల్లూరులో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వానికి చెంపపెట్టున్నారు. సత్యం గెలిచింది.. అసత్యంపై యుద్ధం మొదలవబోతోందన్నారు. "సత్యమేవజయతే" మరోసారి నిరూపితమైంది. ఆలస్యమైనా సత్యమే గెలిచిందన్నారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక అనేక మంది గుండె పోటుతో మరణించడం బాధాకరమన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ దేశ, విదేశాల్లోని తెలుగువారు ఆయనకు సంఘీభావం తెలపడం ఎంతో సంతోషిందగ్గ విషయమన్నారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖామయని, జగన్ రెడ్డికి రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కడప నగరంలోని మృత్యుంజయకుంట శివాలయంలో కార్తీక సోమవారం సంధర్బంగా దర్శనం చేసుకున్న అనంతరం ఉపవాసంలో ఉన్న భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డించిన టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి.

# చంద్రబాబుకు బెయిల్... జగన్ కు జైలు

- జగన్ కక్షసాధింపు చర్యలు కోర్టు ముందు నిలబడవు
- రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబుపై అక్రమ కేసులు
- కొంచెం ఆలస్యమైనా నిజమే గెలిచి తీరుతుంది
- కలలోనైనా తప్పుచేయని నాయకుడు చంద్రబాబు

**పెనమలూరు (చైతన్యరథం):** సిల్క్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు చంద్రబాబుకు బెయిల్ రావడంపై రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయాల వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా పెనమలూరు పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఈ తీర్పు రుచించలేదన్నారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆరు తప్పుడు కేసులు పెట్టారు. చంద్రబాబును 52 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టి ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీశారు. ఇంకా సిగ్గు లేకుండా సజ్జల రామకృష్ణారెడ్డి తీర్పుకు వక్ర భాష్యం చెబుతున్నారని దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. డాక్టర్ల ఫేక్ రిపోర్టులు అంటారు బుద్ధి జ్ఞానం ఉందా ? అవినాష్ రెడ్డి బాబు ఏ ఆసుపత్రి అయితే రిపోర్ట్ లు ఇచ్చిందో అదే ఆసుపత్రి రిపోర్టులను ఫేక్ రిపోర్టులు అంటున్నారు? వివేకానంద రెడ్డి హత్య కేసులో ఇచ్చిన రిపోర్టు లేము కరెక్టా? ఉన్నత ప్రమాణాలతో పనిచేసే ఆసుపత్రులపై కూడా శ్రీ దుర్మార్గులు బురద చదువుతున్నారు. గంటా సుబ్బారావు మీద పడి ఏడుస్తున్నారు ! ప్రేమ చంద్రారెడ్డి, అజయ్ కల్లాం రెడ్డి ఏమైపోయారు ? నిర్ణయాలు తీసుకున్న అధికారులు ఏమయ్యారు

**బుద్ధిలేని కొడాలి నాని మతిభ్రమించి మాట్లాడుతున్నాడు!**

బుద్ధిలేని కొడాలి నానికి మంతి భ్రమిం చిందని, కాబట్టే ఏం మాట్లాడుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. కొడాలి నాని అన్నం తింటున్నావా? లేక గడ్డి తింటున్నావా? అని దేవినేని ఉమా ప్రశ్నించారు. ఈ కొడాలి నాని ఎన్టీఆర్ పేరు చెప్పి పార్టీలో బీఫామ్ తెచ్చుకున్నాడని, చంద్రబాబు ఇంటి ముందు తాటాకు పందిర్లు వేసినవాడు ఈ సన్నాసి నేడు చంద్రబాబును, లోకేష్ పై బూతులు తిడుతూ విరుచుకుపడటం దుర్మార్గమన్నారు.

పదవుల కోసం కోడాలి నాని ముఖ్యమంత్రి జగన్ బూట్లు నాకుతున్నాడని అన్నారు. జీవీడీ కృష్ణమోహన్ రెడ్డి, పిఆర్ఓ, జగన్మోహన్ రెడ్డి రాసిచ్చిన బూతులను కొడాలి మాట్లాడతారని అన్నారు. విశాఖ బోటు ప్రమాదం వెనుక అధికార పార్టీ నేతలు ఉన్నట్లు అనుమానం కలుగుతోందన్నారు. సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి డిజిటల్ మీడియా పేటియం బ్యాచ్ పోర్ట్ ఏరియాలో హార్బర్ వద్దకు ఎలా వెళ్ళారు? పార్టీలు చేసుకోవడానికి అక్కడ స్క్రీన్లు ఏర్పాటు చేసి బెట్టింగులు ఏర్పాటు చేసింది ఎవరు? గ్లాసుల్లో బ్రాందీలు పోసి హుక్కా తాగినట్టు వార్తలు కూడా వస్తున్నాయి. అంత ప్రమాదం జరిగితే అక్కడ కు సంబంధిత మంత్రి ఎందుకు వెళ్లలేదు? బోటుల్లో తప్ప తాగారు.. 100కు పైగా మత్స్యకారుల బోటులు తగలబెట్టారు. ఘటన జరిగిన ఇంత జగన్ రెడ్డి ఎందుకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లలేదో చెప్పాలన్నారు. మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం చెల్లించాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు.



# ఓటర్లను ఆకట్టుకునే విధంగా మోదీ ప్రకటన


**జైపూర్:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గెలుపే లక్ష్యంగా బీజేపీ అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలడం లేదు. ఇప్పటికే మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎల్పీజీ సబ్సిడీ ఆఫర్‌ను ప్రకటించిన బీజేపీ మరింత దూకుడు పెంచింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మరో బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ప్రభుత్వం ఏటా రూ.12,000 ఇస్తుందని ఆయన ప్రకటించారు.

రాజస్థాన్ బీజేపీ రైతుల నుంచి కనీస మద్దతు ధరకు పంటలను కొనుగోలు చేస్తుందని, దీనికి అదనంగా బోనస్ ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాజస్థాన్‌లో అధికంగా ఉన్న పెట్రోల్ ధరలపై బీజేపీ అధికారంలోకి వస్తే సమీక్ష జరుపుతుందని కూడా హామీ ఇచ్చారు. పేదలను మోసం చేసేవాళ్లను కటకటాల వెనక్కి



పంపుతామన్నారు. 200 మంది సభ్యులున్న రాజస్థాన్ అసెంబ్లీకి నవంబర్ 25న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

# తమిళనాడు గవర్నర్ వైఖరిని తప్పుపట్టిన సుప్రీంకోర్టు



**ఢిల్లీ :** రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా మూడేళ్లుగా ఏం చేస్తున్నారని... తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవిని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. శాసనసభ ఆమోదం తెలిపిన బిల్లులను ఉద్దేశపూర్వకంగానే గవర్నర్‌లు ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని తమిళనాడు, కేరళ పంజాబ్ ప్రభుత్వాలు పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. బిల్లులకు ఆమోదం తెలపకుండా తమిళనాడు గవర్నర్ మూడేళ్లుగా ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. మరోవైపు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, ఆయన కార్యాలయంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. బిల్లుల ఆమోదానికి జరుగుతున్న జాప్యానికి కారణాలు వివరించాలని నోటీసుల్లో ఆదేశించింది. కేరళ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన... రాజ్యాంగంలోని ఆర్టికల్ 168 ప్రకారం గవర్నర్‌లు శాసనసభలో భాగమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోర్టుకు విన్నవించారు. అందుకు సంబంధించిన వివరాలను సుప్రీం ధర్మాసనానికి సమర్పించారు. గత 21 నెలలుగా ఎనిమిది బిల్లులను గవర్నర్ ఆమోదించలేదని తెలిపారు.

# రైళ్లలో డైనమిక్ ఛార్జీలు రద్దు చేయండి : మమతా బెనర్జీ

**కోల్‌కతా:** రైలు టికెట్లపై డైనమిక్ ధరల విధానాన్ని రద్దుచేసి, ప్రయాణికుల భద్రత, రక్షణ చర్యలపై ఎక్కువ దృష్టి సారించాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, రైల్వేశాఖ మాజీ మంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. పండుగల సీజన్లో కొన్ని మార్గాల్లో సువిధ రైళ్ల టికెట్ ధరలు విమానాల ఛార్జీల కంటే ఎక్కువగా ఉంటున్నాయని ఆమె గుర్తుచేశారు. అత్యవసర పరిస్థితుల్లో సామాన్యులు ఇక ఎలా ప్రయాణించగలరని 'ఎక్స్' ద్వారా ప్రశ్నించారు. ఈ ధరల్ని తగ్గించాలన్నారు. రైళ్లు ఢీకొనకుండా నివారించే పరికరాలను, ఇతర చర్యలను తన హయాంలో ప్రవేపెట్టిన విషయాన్ని గుర్తుచేస్తూ... అవన్నీ ఇప్పుడెందుకు ఉపయోగించడం లేదని నిలదీశారు.




# గుర్తు తెలియని వస్తువు కోసం రఫేల్ వేట..!



**ఢిల్లీ:** మణిపుర్‌లోని ఇంఫాల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఆదివారం ఓ గుర్తు తెలియని వస్తువు గాల్లో ఎగరడం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఆ వస్తువును గుర్తించేందుకు భారత వాయుసేనకు చెందిన రెండు అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు తీవ్రంగా గాలించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలు జాతీయ మీడియాకు వెల్లడించాయి.ఆదివారం మధ్యాహ్నం 2.80 గంటల సమయంలో... ఎయిర్‌పోర్టు వద్ద ఓ గుర్తుతెలియని ఎగిరే వస్తువు కనిపించింది. దీంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే... గగనతల నియంత్రణ వ్యవస్థకి సమాచారమిచ్చారు. అప్రమత్తమైన ఏటీసీ... ముందు జాగ్రత్తగా ఈ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను నిలిపివేసింది. ఈ వస్తువు గురించి సమాచారం రాగానే... ఐఏఎఫ్ రెండు రఫేల్ ఫైటర్ జెట్లను రంగంలోకి దించింది. "ఇంఫాల్ ఎయిర్‌పోర్టు వద్ద గుర్తుతెలియని వస్తువు గురించి సమాచారం అందగానే... సమీపంలోని ఎయిర్‌బేస్ నుంచి ఓ రఫేల్ యుద్ధ విమానాన్ని ఐఏఎఫ్ పంపించింది. అడ్వాన్స్‌డ్ సెన్సర్లు కలిగిన ఈ అధునాతన ఫైటర్ జెట్... అనుమానిత ప్రాంతంలో చాలా తక్కువ ఎత్తులో ఎగురుతూ ఆ వస్తువు కోసం గాలించింది. అయితే ఎక్కడా అలాంటి వస్తువు కన్పించకపోవడంతో ఆ యుద్ధ విమానం తిరిగొచ్చింది. ఆ తర్వాత కాసేపటికి మరో రఫేల్ ఫైటర్ జెట్ గాలించినా... ఎలాంటి యూఎఫ్‌వో కన్పించలేదు" అని రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఇంఫాల్ ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో ఎయిర్ డిఫెన్స్ రెస్పాన్స్ మెకానిజమ్‌ను యాక్టివేట్ చేసినట్లు భారత వాయుసేన ఈస్ట్రన్ కమాండ్ వెల్లడించింది. ఆ తర్వాతి నుంచి ఆ వస్తువు కనిపించకుండా పోయిందని తెలిపింది. ఈ ఘటన కారణంగా దాదాపు మూడు గంటల పాటు ఈ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని విమానాలను దారిమళ్లించగా... మరికొన్ని ఆలస్యంగా నడిచాయి.

# చంద్రయాన్-4కి సన్నద్ధమౌతున్న ఇస్రో



**పుణె:** చంద్రయాన్-3 అందించిన విజయంతో జాబిల్లిపైకి తదుపరి ప్రయోగం కోసం భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) రంగం సిద్ధం చేస్తోంది. చంద్రయాన్-4/లూపెక్స్ పేరుతో చేపట్టే ఈ ప్రయోగంలో భాగంగా చందమామ నుంచి రాళ్లు, మట్టి నమూనాలను భూమి మీదకు తీసుకురావాలని భావిస్తోంది. ఈ ప్రాజెక్టు గురించి ఇస్రోకు చెందిన "స్పేస్ అప్లికేషన్స్ సెంటర్' డైరెక్టర్ నీల్ దేశాయ్ పుణెలో వివరించారు. "చంద్రుడి ఉపరితలంపై లూనార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ (లూపెక్స్)ను సిద్ధం చేస్తున్నాం. చంద్రయాన్-శిలోని ల్యాండర్.. చంద్రుడి దక్షిణ ధ్రువంపై సుమారు 70 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద దిగింది. చంద్రయాన్-4లో 90 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద ల్యాండర్ దిగుతుంది. ఇందులో 350 కిలోల బరువున్న రోవర్‌ను (చంద్రయాన్-కిలో రోవర్ బరువు 30 కిలోలు) పంపనున్నాం. ఇది కిలోమీటరు మేర చంద్రుడిపై తిరుగుతుంది. చంద్రయాన్-9 మిషన్ జీవిత 14 రోజులు కాగా.. చంద్రయాన్-4 సుమారు వంద రోజులు పనిచేస్తుంది. ఈ సమయంలో రోవర్‌లోని పరికరాలు చంద్రుడిపై రాళ్లు, మట్టి నమూనాలను సేకరించి భూమి మీదకు తీసుకొస్తాయి. ఈ ప్రాజక్టు కోసం రెండు వాహకనౌకలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఇందుకు ఐదు నుంచి పదేళ్ల సమయం పడుతుంది" అని నీల్ దేశాయ్ వెల్లడించారు. దీని నిమిత్తం జపాన్ అంతరిక్ష సంస్థతో కలిసి ఇస్రో పనిచేస్తోందని చెప్పారు.

# ఉత్తర కాశీ టన్నెల్ ఘటనలో ఊరటనిచ్చే విషయం చెప్పిన అధికారులు

## - కార్మికులకు ఆహారం పంపే మార్గం సుగమం

**డెహ్రాడూన్:** ప్రతి క్షణం ఆందోళన, ఉత్కంఠకు గురి చేస్తున్న ఉత్తర కాశీ టన్నెల్ ఘటనలో ఊరటనిచ్చే విషయం చెప్పారు అధికారులు. కార్మికులకు ఫుడ్ సప్లై చేసేందుకు ఏర్పాటు చేసిన 6 అంగుళాల పొడవైన పైపు వారు ఉన్న లోకేషన్ కి చేరుకుంది. పైపు గుండా కార్మికులకు కావాల్సిన పోషకాహారాలను ప్లాస్టిక్ బాటిళ్లలో పంపనున్నారు. వారికి అందించాల్సిన ఆహారం విషయమై ప్రత్యేక వైద్య నిపుణుల బృందం ఇప్పటికే అధికారులకు సూచనలు చేసింది. నవంబర్ 12 నుండి ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో నిర్మాణంలో ఉన్న సొరంగం కూలి 41 మంది కార్మికులు చిక్కుకున్న విషయం విదితమే. కార్మికులు టన్నెల్‌లో ఉండి నేటితో 9 రోజులు గడుస్తోంది.

ఇవాళ వారికి మూంగ్ కిచ్డీ సరఫరా చేయనున్నట్లు అధికారులు తెలిపారు. చిక్కుకున్న వ్యక్తులను కాపాడటానికి రెస్క్యూ ఆపరేషన్ ని దశల వారీగా అమలు చేస్తున్నారు. పైపు గుండ పండ్లతోపాటు తేలికపాటి భోజనం సరఫరా చేయనున్నారు. వారితో ఫోన్ లో సంప్రదించడానికి ఛార్జర్, ఫోన్ ను అధికారులు పంపనున్నారు. నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ సొరంగం నిర్మాణం జరుగుతోంది.

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక చార్ ధామ్ ఆల్-వెదర్ రోడ్ ప్రాజెక్ట్‌లో భాగంగా దీన్ని నిర్మిస్తున్నారు. టన్నెల్ లో చిక్కుకున్న 41 మంది కార్మికులు సజీవంగా ఉండేందుకు మల్టీవిటమిన్లు, యాంటిడిప్రెసెంట్స్, డ్రై ఫ్రూట్స్ పంపుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అనురాగ్ జైన్ ఇవాళ తెలిపారు. యూఎస్ కి చెందిన ఆగర్ యంత్రం, డ్రిల్ చేస్తూ శిథిలాల గుండా పైపులను నెడుతోంది. కార్మికులు బయటపడేందుకు మరో మార్గాన్ని సిద్ధం చేస్తోంది. శుక్రవారం డ్రిల్లింగ్ నిలిపేసే సమయానికి ఆగర్ యంత్రం 40 మీటర్ల శిథిలాల ద్వారా డ్రిల్లింగ్ చేసి.. సొరంగం లోపల 60 మీటర్ల విస్తీర్ణంలో వ్యాపించింది. ఆరు అంగుళాల వ్యాసం కలిగిన పైపు ఇంకా కార్మికులకు చేరలేదు, ఇది వారికి



సరైన ఆహారాన్ని అందజేస్తుంది.

కార్మికులను రక్షించేందుకు జరుగుతున్న సహాయక చర్యల గురించి ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీతో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వారిని సేఫ్ గా బయటకి తీసుకొస్తామని ప్రధాని అన్నారు. కార్మికులకు ధైర్యాన్ని అందించాలని కోరారు. కేంద్ర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యల్ని ముమ్మరం చేశామని ధామీ చెప్పారు. అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణుల బృందం సోమవారం ఘటనాస్థలికి చేరుకుంది.

రెస్క్యూ ఆపరేషన్ తొమ్మిదవ రోజుకు చేరుకోగా, ఇంటర్నేషనల్ టన్నెలింగ్, అండర్‌గ్రౌండ్ స్పేస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్నాల్డ్ డిక్స్ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు. "కార్మికులను క్షేమంగా బయటకి తీసుకురావాలని నిర్విరామంగా పని చేస్తున్నాం. ప్రపంచం మొత్తం ఈ ఆపరేషన్ నిర్వహించడానికి సాయం చేస్తోంది. ఇక్కడి సహాయక సిబ్బంది అద్భుతంగా పని చేస్తోంది. కార్మికులకు ఆహారం, మందులు సరఫరా చేస్తున్నాం. దానికి సమాంతరంగా టన్నెల్ ని జాగ్రత్తగా తవ్వడానికి ప్రయత్నిస్తున్నాం" అని ఆయన అన్నారు.

# 1570 కిలోల బరువున్న దున్న ఖరీదు రూ.11 కోట్లు

**- 150 దూడల జన్మకు కారణమైన దున్న..**

**- రూ.11 కోట్లకు అమ్మకానికి పెట్టిన యజమాని**




**జైపూర్**: సుమారు 150 దూడల జన్మకు కారణమైన అరుదైన, శ్రేష్ఠమైన దున్నను దాని యజమాని ఏకంగా రూ.11 కోట్లకు అమ్మకానికి పెట్టాడు. 1,570 కిలోల బరువున్న దున్న అన్మోల్ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరుగుతున్న అంతర్జాతీయ పశు మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హర్యానాలోని సిర్సాకు చెందిన హర్విందర్ సింగ్‌కు చెందిన ఈ దున్నను కుమారుడి మాదిరిగా పెంచాడు. ఎనిమిదేళ్ల వయస్సు, 5.8 అడుగుల పొడవున్న ఈ దున్నకు అన్మోల్ అని పేరు పెట్టాడు. దీనికి ఇప్పటికే సోషల్ మీడియాలో ఎంతో ప్రచారం లభించింది. కాగా, యజమాని హర్విందర్ సింగ్, ఈ దున్నకు ప్రతి రోజు అరటి పండ్లు, గుడ్లు వంటి బలమైన ఆహారం తినిపిస్తాడు.

గత ఏడాది 1400 కిలోల బరువున్న ఈ దున్న ప్రస్తుతం 1,570 కిలోల బరువుకు చేరింది. దీని వీర్యం వల్ల ఇప్పటి వరకు 40-50 కిలోల బరువున్న ఆరోగ్యవంతమైన 150 దూడలు జన్మించాయని యజమాని తెలిపాడు. దీని ఆహారం కోసం ప్రతి నెలా సుమారు మూడు లక్షలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పాడు. మరోవైపు రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ప్రస్తుతం జరుగుతున్న అంతర్జాతీయ పుష్కర్ మేళాకు ఈ దున్నను హర్విందర్ సింగ్ తీసుకొచ్చాడు. అరుదైన, బలిష్ఠమైన దున్నను రూ.11 కోట్లకు అమ్ముతానని తెలిపాడు. గత ఏడాది మూడు కోట్లకు కొనేందుకు ఒక వ్యక్తి ఆసక్తి చూపినప్పటికీ, అంత తక్కువకు అమ్మేందుకు అతడు నిరాకరించాడు. తన దున్న చాలా విలువైందని చెబుతున్న యజమాని సింగ్, రూ.11 కోట్లకు కొనే వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నట్లు మీడియాకు తెలిపాడు.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం విరమణకు

# ప్రపంచం దేశాలు జోక్యం చేసుకోవాలి: చైనా

గాజాలో విస్తరిస్తున్న "మానవతా విపత్తు"ను ఆపడానికి ప్రపంచం తక్షణ చర్య తీసుకోవాలని సోమవారం అరబ్, ముస్లిం మెజారిటీ దేశాల నుండి సందర్శించే దౌత్యవేత్తలకు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని శాంతింపజేయడానికి ప్రపంచం "అత్యవసరంగా పనిచేయాలి" అని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి చెప్పారు.



పాలస్తీనా అథారిటీ, ఇండోనేషియా, ఈజిప్ట్, సౌదీ అరేబియా, జోర్డాన్ విదేశాంగ మంత్రుల ప్రతినిధి బృందం ఈ వారం బీజింగ్‌లో యుద్ధం యొక్క "తీవ్రత తగ్గించడం" లక్ష్యంగా చర్చలు జరుపుతోంది. "గాజాలో పరిస్థితిని త్వరగా చల్లబరచడానికి, మధ్యప్రాచ్యంలో వీలైనంత త్వరగా శాంతిని పునరుద్ధరించడానికి కలిసి పని చేద్దాం" అని వాంగ్ బీజింగ్‌లో ప్రారంభ వ్యాఖ్యలలో విదేశాంగ మంత్రులకు చెప్పారు. "గాజాలో ఒక మానవతా విపత్తు ముగుస్తోంది," అని వాంగ్ ప్రతినిధులకు తెలిపారు.

"గాజాలో పరిస్థితి ప్రపంచంలోని అన్ని దేశాలను ప్రభావితం చేస్తుంది, సరైన, తప్పులు, మానవత్వం యొక్క బాటమ్ లైన్ యొక్క మానవ భావాన్ని ప్రశ్నిస్తుంది," అని ఆయన చెప్పారు. "అంతర్జాతీయ సమాజం అత్యవసరంగా చర్య తీసుకోవాలి, ఈ విషాదం వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి" అని బీజింగ్ యొక్క ఉన్నత దౌత్యవేత్త తెలిపింది.

గాజాలోని హమాస్ ప్రభుత్వం ఇజ్రాయెల్ యొక్క కనికరంలేని వైమానిక బాంబు దాడులు, భూ కార్యకలాపాలలో కనీసం 13,000 మంది మరణించారని, వారిలో వేలాది మంది చిన్నారులు ఉన్నారని చెప్పారు.

### హమాస్ చేతిలో బందీలుగా ఉన్న 40మంది చిన్నారులు



గాజాలో హమాస్ చేతిలో బందీలుగా ఉన్న 40 మంది చిన్నారుల ఫొటోలను ఇజ్రాయెల్ పోస్ట్ చేసింది. ప్రపంచ బాలల దినోత్సవం నాడు, గాజాలో హమాస్ చేతిలో బందీలుగా ఉన్న 18 ఏళ్లలోపు 40 మంది ఇజ్రాయెల్‌ల చిత్ర దృశ్యాన్ని ఇజ్రాయెల్ సోమవారం ట్వీట్ చేసింది. "వారు వారి కుటుంబాలతో ఉండాలి. గాజాలో ఎక్కడో చీకటి గదిలో కాదు" అని ఇజ్రాయెల్ అధికారిక ట్వీట్ ద్వారా తెలిపారు.

### అల్-షిఫా ఆస్పత్రిలో బందీలను దాచిన హమాస్..
## ఆధారాలు బయటపెట్టిన ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ - హమాస్‌ల మధ్య పోరు రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతోంది. తాజాగా అల్-పిషా ఆస్పత్రిలో బందీలను దాచి పెట్టిన వీడియోను ఇజ్రాయెల్ డిఫన్స్ ఫోర్స్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్(ట్విటర్) ద్వారా బయటపెట్టింది.



అక్టోబరు 7వ తేదీన ఇజ్రాయెల్‌పై విరుచుకుపడ్డ హమాస్.. తమ దేశం నుంచి కొంత మందిని కిడ్నాప్ చేసి వారిని బందించేందుకు అల్-షిఫాకు తీసుకువెళ్లడం ఆ వీడియోలో క్లియర్‌గా కనిపిస్తోందని ఐడీఎఫ్‌లో తన ట్వీట్‌లో పేర్కొంది. అక్టోబరు 7న అల్-షిఫా ఆస్పత్రి సీసీటీవీ దృశ్యాలను విడుదల చేస్తూ.. ఆయుధాలతో ఉన్న హమాస్ ఉగ్రవాదులు ఓ వ్యక్తిని బలవంతంగా ఆస్పత్రి లోపలికి లాక్కెళ్లారని చెప్పింది. గాయపడిన మరో బందీని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్తున్నట్లుగా వీడియోలో రికార్డ్ అయ్యిందని పేర్కొంది. అయితే ఇప్పటికి వారంతా ప్రాణాలతోనే ఉన్నారా..? బతికే ఉంటే ఎక్కడ ఉన్నారన్నది తెలియడం లేదని పోస్టులో ఐడీఎఫ్ పేర్కొంది.

## ఇజ్రాయెల్-హమాస్ డీల్‌పై స్పష్టత ఇచ్చిన నెతన్యాహు

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ తో బందీ ఒప్పందం గురించి కొన్ని నివేదికలపై ప్రతిస్పందించారు, "ఇప్పటి వరకు, ఎటువంటి ఒప్పందం లేదు" అని స్పష్టం చేశారు.

హమాస్ మిలిటెంట్ సంస్థ అపహరించిన బందీల విడుదలకు... ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్ ఐదు రోజుల పాటు కాల్పుల విరమణ అమలు చేసే అవకాశం ఉందని ది వాషింగ్టన్ పోస్టు కథనం వెల్లడించింది. అయితే ఇజ్రాయెల్-హమాస్ తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీరించినట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ తోసిపుచ్చింది. వెస్ట్‌బ్యాంక్‌ను పాలించే పాలస్తీనా అథారిటీనే అంతిమంగా గాజా పగ్గాలు చేపట్టాలని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ శనివారం వ్యాఖ్యానించారు. హమాస్‌ను పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ గాజాపై విరుచుకుపడుతోంది. హమాస్ చేతిలో బందీలను విడిపించేందుకు తీవ్రంగా యత్నిస్తోంది. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటు చేసుకొంటున్నట్లు అమెరికా పత్రికలు చెబుతున్నాయి. కాల్పుల విరమణకు హమాస్- ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు ది వాషింగ్టన్ పోస్టు కథనం ప్రచురించింది. తమ వద్ద బందీలుగా ఉన్న అమెరికా పౌరులతో సహా 50 మందిని దశల వారీగా విడుదల చేసేందుకు హమాస్ అంగీకరించినట్లు ఆ పత్రిక పేర్కొంది. దీంతో కొన్ని వారాలుగా కొనసాగుతున్న యుద్ధానికి ఇజ్రాయెల్ విరామం ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.



అమెరికా, ఇజ్రాయెల్, హమాస్ గాజాలో బందీలుగా ఉన్న డజన్ల కొద్దీ మహిళలు, పిల్లలను విడిపించేందుకు తాత్కాలిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇజ్రాయెల్-హమాస్‌లు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీరించినట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ తోసిపుచ్చింది. ఇరువైపులా కాల్పుల విరమణకు తాము తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపింది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి ఒప్పందం కుదరలేదని వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి అడ్రియన్ వాట్సన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ భార్య రోసలిన్ మృతి



అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ భార్య రోసలిన్ కార్టర్ (96) ఆదివారం స్వగృహంలో కన్నుమూశారు. ఆమె మృతిపై అమెరికా ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది.

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మాట్లాడుతూ... ' నేను ఇప్పటివరకూ ఏది సాధించినా దానివెనుక రోజ్లిన్ నాకు అండగా నిలిచారు. నేను నిరాశకు గురైనప్పుడల్లా, ఆమె నాకు ప్రోత్సాహాన్ని అందించారు. నాకు నిరంతరం మంచి సలహాలు ఇచ్చేవారు. ఆమె నాకు ఉత్తమ సలహాదారు ' అని పేర్కొన్నారు.

తన సేవా కార్యక్రమాలతో మానవతావాదిగా ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. 77 యేళ్లుగా వైవాహిక బంధంతో ఉన్న జిమ్మీ, రోజలిన్ అమెరికా చరిత్రలో ప్రత్యేక స్థానం పొందారు. కాగా, భార్య మృతిపై కార్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన విజయాలలో ఆమె సమానమైన భాగస్వామి అంటూ కొనియాడారు.

# భారత్‌కు చెందిన నౌక హైజాక్

### ఎర్ర సముద్రంలో యెమెన్ హౌతీ తిరుగుబాటుదారుల దుశ్చర్య

భారతదేశానికి వెళుతున్న కార్గో షిప్‌ను హౌతీ మిలిటెంట్లు హెలికాప్టర్ సాయంతో హైజాక్ చేశారు. యెమెన్ దేశానికి చెందిన హౌతీ మిలీషియా దక్షిణ ఎర్ర సముద్రంలో భారత్‌కు చెందిన అంతర్జాతీయ కార్గో షిప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. భారత్ కార్గో షిప్ హైజాక్ చేయడం ఇరానియన్ ఉగ్రవాద చర్య అని ఇజ్రాయెల్ పేర్కొంది. కానీ, ఇది టర్కీ నుంచి భారత్‌కు బయల్దేరిన నౌక అని, అందులో పలు దేశాలకు చెందిన 50 మంది క్రూ సభ్యులు ఉన్నారని, అందులో ఇజ్రాయెల్ పౌరులు లేరని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.





భారత్ కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారులు ఓడను స్వాధీనం చేసుకున్నారని.. యూఎస్ రక్షణ అధికారులు స్పష్టం చేశారు. ఈ నౌకలో భారతీయులు ఎవరూ లేరని ఇజ్రాయెల్ పేర్కొంది. తుర్కియే నుంచి భారత్ వస్తున్న ఈ నౌకను మిలిటెంట్లు హైజాక్ చేశారని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయం వెల్లడించింది. ఇలాంటి ఘటనలు అంతర్జాతీయ అంతర్జాతీయ సంక్షోభానికి దారితీస్తాయని ఇజ్రాయెల్ పేర్కొంది.

ఈ హైజాక్‌ను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఎక్స్ వేదికగా ధ్రువీకరించింది. యెమెన్ సమీపంలో ఎర్ర సముద్రం దక్షిణం వైపున ఈ కార్గో షిప్‌ను హౌతి తిరుగుబాటుదారులు హైజాక్ చేసినట్టు వివరించింది. ఇది అంతర్జాతీయంగా విపరిణామాలకు దారి తీస్తుందని తెలిపింది. ఈ షిప్‌లో చాలా దేశాల పౌరులు ఉన్నారని, కానీ, ఇజ్రాయెల్ పౌరులు లేరని స్పష్టం చేసింది. ఇది ఇజ్రాయెల్ నౌక కూడా కాదని తెలిపింది.

ఇదే ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం స్పందించింది. అంతర్జాతీయ నౌక పై ఇరానియన్ దాడిని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొంది. ఈ నౌకను బ్రిటీష్ కంపెనీకి చెందినదైతే జపనీస్ కంపెనీ ఆపరేట్ చేస్తున్నదని వివరించింది. ఇరాన్ సూచనలతోనే యెమెనైట్ హౌతీ మిలిషియా హైజాక్ చేసిందని తెలిపింది.

ఇజ్రాయెల్ కార్గో షిప్‌ను యెమెనీ తీరానికి తీసుకెళ్లినట్టు ఓ హౌతీ అధికారి ఏఎఫ్‌పీకి చెప్పారు. సలీఫ్ పోర్టుకు దీన్ని తీసుకెళ్లినట్టు హొదెయిడాకు చెందిన ఓ మేరీటైమ్ సోర్స్ తెలిపింది. ఈ షిప్ పై 25 మంది క్రూ సభ్యులు ఉక్రెయిన్, బల్గేరియా, ఫిలిపినో, మెక్సికన్ సహా పలు దేశాల పౌరులు అని ఇజ్రాయెల్ పీఎం ఆఫీస్ వెల్లడించింది. అయితే, ఇజ్రాయెలీలు మాత్రం లేరని వివరించింది.

ఈ నౌక బ్రిటీష్ కంపెనీ పేరిట రిజిస్టర్ అయిందని, ఈ కంపెనీలో ఇజ్రాయెలీ టైకూన్ అబ్రహం ఉంగార్‌కు కూడా పాక్షిక యాజమాన్య హక్కులు ఉన్నాయని వివరంచింది. ప్రస్తుతం ఈ నౌక జపాన్ కంపెనీ లీజుకు తీసుకుందని పేర్కొంది.


ONE MAN
AGAINST ALL
ODDS
THINK
TANK